మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
NAMASTE TELANGANA

బుధవారం WEDNESDAY 17.7.2024 | హైదరాబాద్ HYDERABAD | పేజీలు: 12+4+8 పేజీల నిపుణ ప్రత్యేక అనుబంధం Pages: 12 + 4 + 8 Pages NIPUNA supplement | సంపుటి (Volume): 14 | సంచిక (Issue): 42 | వెల (Price) రూ.6.50 | తొలి ఏకాదశి

బుధవారం, సూర్యోదయం: 5-51, సూర్యాస్తమయం: 6-54. శ్రీ క్రోధి నామ సంవత్సరం దక్షిణాయనం గ్రీష్మ ఋతువు ఆషాఢ మాసం శుక్ల పక్షం తిథి: ఏకాదశి రాత్రి 9-02 వరకు. నక్షత్రం: అనూరాధ రాత్రి 3-13 వరకు. వర్జ్యం: ఉదయం 6-24 నుంచి ఉదయం 8-04 వరకు. రాహుకాలం: పగలు 12-22 నుంచి పగలు 1-59 వరకు. దుర్ముహూర్తం: పగలు 11-56 నుంచి పగలు 12-48 వరకు. అమృతకాలం: సాయంత్రం 4-23 నుంచి సాయంత్రం 6-02 వరకు. మొహర్రం, దేవ శయన ఏకాదశి, చాతుర్మాస్యం ప్రారంభం.

PUBLISHED FROM HYDERABAD • KARIMNAGAR • WARANGAL • KHAMMAM • NALGONDA • MAHABUBNAGAR • NIZAMABAD
www.ntnews.com /ntdailyonline



అమెరికా ఉపాధ్యక్ష రేసులో తెలుగింటి అల్లుడు
- రిపబ్లికన్ అభ్యర్థిగా జేడీ వాన్స్
- ఆయన భార్య ఉషా చిలుకూరి
- అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్ ఇద్దరి పేర్లు అధికారికంగా ప్రకటన

> 7



నలుగురు జవాన్ల వీరమరణం
- జమ్ముకశ్మీర్‌లోని దోడాలో ఎదురుకాల్పులు
- మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ రాజేశ్

> 7

జస్టిస్ నర్సింహారెడ్డి రాజీనామా!



సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్ చంద్రచూడ్



జస్టిస్ జేబీ పార్దీవాలా



జస్టిస్ మనోజ్‌మిశ్రా

సుప్రీంకోర్టు అభ్యంతరం.. వైదొలగిన జడ్జి
విద్యుత్తు కమిషన్ బాధ్యతలకు గుడ్‌బై
నర్సింహారెడ్డి తీరుపై సీజే చంద్రచూడ్ ఆక్షేపణ

- కమిషన్ సారథిగా ఉండి విలేకరుల సమావేశంలో వ్యాఖ్యలా?
- విచారణ పూర్తి కాకుండానే కేసు మెరిట్స్‌లోకి ఎలా వెళ్తారు?
- ఆయన బదులు కమిషన్‌కు మరో జడ్జిని నియమించండి
- రాష్ట్ర ప్రభుత్వానికి జస్టిస్ చంద్రచూడ్ ధర్మాసనం ఆదేశం
- జస్టిస్ నర్సింహారెడ్డి పరిధి దాటడాన్ని తప్పుబట్టిన న్యాయస్థానం
- సుప్రీం వ్యాఖ్యలతో బాధ్యతల నుంచి వైదొలగిన నర్సింహారెడ్డి
- మరొకరి నియామకానికి 22 దాకా సమయం కోరిన సర్కార్
- కేసీఆర్ న్యాయపోరాటం.. విద్యుత్తు విచారణలో మలుపు
- పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది రోహత్గీ వాదనలు

ఢిల్లీ, జూలై 16 (నమస్తే తెలంగాణ): పాట్నా హైకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తి, తెలంగాణ విద్యుత్తు విచారణ సంఘం సారథి జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డిపై సుప్రీంకోర్టు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. విచారణ సంఘం సారథిగా ఆయన వ్యవహార శైలిని తీవ్రంగా తప్పుబట్టింది. ఆయనను ఆ బాధ్యతల నుంచి తొలగించాల్సిందిగా రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. సుప్రీంకోర్టు తీవ్ర ఆక్షేపణ నేపథ్యంలో జస్టిస్ నర్సింహారెడ్డి.. విచారణ సంఘం బాధ్యతల నుంచి వైదొలిగారు. దేశ అత్యున్నత న్యాయస్థానంలో కేసు విచారణ జరుగుతుండగానే ఆయన రాజీనామాను సమర్పించారు. ఈ మేరకు మంగళవారం అనూహ్య నాటకీయ పరిణామాలు సంభవించాయి. తెలంగాణ ఆవిర్భావం తర్వాత జరిగిన విద్యుత్తు కొనుగోళ్లు- కొత్త విద్యుత్కేంద్రాల నిర్మాణంపై రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జస్టిస్ నర్సింహారెడ్డి > 2వ పేజీలో

చీఫ్ జస్టిస్ చంద్రచూడ్:
న్యాయం జరగడమే కాదు; జరుగుతున్నట్టు కనిపించాలి కూడా. విచారణ సంఘం సారథి ప్రవర్తన కూడా న్యాయబద్ధంగా ఉన్నట్టు కనిపించాలి. ఆయన (జస్టిస్ నర్సింహారెడ్డి) ఒక విచారణ సంఘానికి సారథ్యం వహిస్తున్నారు. విచారిస్తున్న అంశంపై మీడియా సమావేశంలో తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. విచారణాంశం మంచి చెడ్డల గురించే ఆయన మాట్లాడారన్న అభిప్రాయం కలుగుతున్నది. ఇది సరికాదు. ఆయన అట్లా మాట్లాడి ఉండాల్సింది కాదు. ఒక జడ్జి అయి ఉండీ ఆయన ఇట్లా చేయడం తగదు.

చీఫ్ జస్టిస్ చంద్రచూడ్:
ఒకవేళ కేసులోని మెరిట్స్ (పూర్వాపరాలు, మంచిచెడ్డల) గురించి కమిషన్‌కు సారథ్యం వహిస్తున్న జడ్జి ఎటువంటి వ్యాఖ్యలు చేయకపోతే అది ఓకే. కానీ ఆయన కేసు మెరిట్స్‌లోకి వెళ్లారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్ కింద ఏర్పాటయ్యే కమిషన్ చేపట్టే విచారణ న్యాయపరమైనది కాదు. ఆయన ఇచ్చే ఆదేశాలేమీ శిరోధార్యం కావు (నాట్ బైండింగ్). కానీ విచారణ సంఘం ఇచ్చే నివేదిక ఒక వ్యక్తి (పిటిషనర్) ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశం ఉన్నది.

రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ:
ఈ కమిషన్ విచారణ ఆధారంగా ఎవరిపైనా సివిల్ లేదా క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఉండదు. అలా జరపలేం.



పాస్‌బుక్కే ఫైనల్

రేషన్‌కార్డులు లేని 6.36 లక్షల మంది రైతులకు కూడా రుణమాఫీ వర్తింపు
గురువారం సాయంత్రం 4 గంటలకు లక్ష వరకు మాఫీ నిధులు ఖాతాల్లోకి
రేషన్ కార్డుతో సంబంధం లేకుండా ఆరోగ్యశ్రీ వర్తింపు: సీఎం రేవంత్‌రెడ్డి

- జిల్లాలో ఫ్లాగ్‌షిప్ ప్రోగ్రాంను కలెక్టర్లు రూపొందించాలి
- ఆగస్టు 15లోగా ధరణి పెండింగ్ దరఖాస్తుల పరిష్కారం
- ఆర్‌ఎంపీ, పీఎంపీలకు శిక్షణ, సర్టిఫికేషన్‌పై అధ్యయనం
- డ్రగ్స్ కేసుల కోసం చర్లపల్లి జైలులో 'డీ అడిక్షన్ సెంటర్'
- 'పోడు' పట్టా భూముల్లో పండ్ల మొక్కలు నాటాలి
- అడవుల్లో ఖాళీ భూముల గుర్తింపునకు ఏరియల్ సర్వే
- కలెక్టర్ల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- రూ. 2 లక్షలకు పైగా ఉన్న రుణం కట్టాల్సిందే: తుమ్మల



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): భూమి పాసుబుక్‌పై రుణం ఉన్న ప్రతి రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణ మాఫీ వర్తిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. సచివాలయంలో మంగళవారం నిర్వహించిన కలెక్టర్ల, ఎస్పీల సదస్సులో సీఎం మాట్లాడుతూ.. కేవలం కుటుంబ నిర్ధారణకే రేషన్‌కార్డును వాడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో 90 లక్షల రేషన్‌కార్డులు ఉండగా.. రుణాలు ఉన్న రైతు ఖాతాల సంఖ్య 70 లక్షలేనని వెల్లడించారు. రేషన్‌కార్డులు లేని 6.36 లక్షల మందికి రుణాలు ఉన్నాయని, వారికి కూడా రుణమాఫీ వర్తిస్తుందని స్పష్టంచేశారు. రేషన్‌కార్డులు > 6వ పేజీలో

హైదరాబాద్‌లో హత్యలేంది? నగర సీపీ కొత్తకోటకు సీఎం రేవంత్ తలంటు > 11



షరతులు ఎత్తేయాలి

లేదంటే పోరాటం చేస్తం.. అసెంబ్లీని స్తంభింపజేస్తం

రేషన్‌కార్డు, కుటుంబంలో ఒకరికే అనే షరతు అన్యాయమైనది..!

పీఎం కిసాన్ అమలు చేస్తే సగం మంది రైతన్నలకు మొండిచెయ్యే

రైతుల విషయంలో బడే భాయ్.. చోటే భాయ్ ఇద్దరూ ఒక్కటే..!

ఆగస్టు 15లోగా ఆరు గ్యారెంటీలు, 13 హామీలు, రుణమాఫీ అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం: హరీశ్

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రుణమాఫీకి ప్రభుత్వం విధించిన షరతులను ఉపసంహరించుకోవాలని, రుణం తీసుకున్న రైతులు అందరికీ రుణమాఫీ చేయాలని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ నేత టీ హరీశ్‌రావు డిమాండ్ చేశారు. షరతులు విరమించుకోకపోతే పెద్ద ఎత్తున ప్రజాపోరాటం చేస్తామని, అసెంబ్లీని స్తంభింపజేస్తామని హెచ్చరించారు. రుణం తీసుకునేప్పుడు లేని రేషన్‌కార్డు నిబంధన ఇప్పుడు ఎందుకని ప్రశ్నించారు. పట్టాదారు పాస్‌బుక్ ఆధారంగానే రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో చెప్పినట్టుగా రుణమాఫీ చేయాలని, అసలు చేసే దాకా అయ్యే వడ్డీని కూడా ప్రభుత్వమే భరించాలని కోరారు. మంగళవారం ఆయన అసెంబ్లీ మీడియా హాల్‌లో మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ప్రతి రైతుకూ రుణమాఫీ చేస్తామని చెప్పిన రేవంత్‌రెడ్డి > 6వ పేజీలో

రేషన్‌కార్డా? పాస్‌పుస్తకమా?

- రుణమాఫీకి ఏది ప్రామాణికమో తెలియక గందరగోళం
- జీవో ప్రకారం రేషన్‌కార్డు ద్వారా కుటుంబం గుర్తింపు
- నిబంధనలకు భిన్నంగా పాస్‌బుక్ ప్రామాణికమన్న సీఎం
- 'కుటుంబం' నిబంధనతో సమస్యలు, కోతలకు అవకాశం
- రేషన్‌కార్డు ఉంటే కుటుంబం మొత్తానికి రూ.2 లక్షలే మాఫీ
- రేషన్‌కార్డు లేకుంటే ఒక్కొక్కరికి రూ.2 లక్షల వరకు మాఫీ?
- అసలు రేషన్‌కార్డు లేనివారికి రుణమాఫీ వర్తిస్తుందా?
- ఒకవేళ వర్తిస్తే.. కార్డు ఉన్నవారి కన్నా.. లేనివాళ్లకే లాభం
- ఇవేం నిబంధనలంటూ ఆర్థిక నిపుణుల ప్రశ్నలు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): 'రైతు రుణమాఫీ పథకంలో కుటుంబాన్ని గుర్తించేందుకు రేషన్‌కార్డే ప్రాతిపదిక'... ఇది సోమవారం ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాల్లో పేర్కొన్న నిబంధన. 'రేషన్‌కార్డు కాదు.. పాస్‌బుక్ ప్రాతిపదిక'... ఇది ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మంగళవారం కలెక్టర్ల సదస్సులో చెప్పిన మాట. ఈ రెండింటిలో ఏది నిజమో తెలియక రైతులు, వ్యవసాయరంగ నిపుణులు తలలుపట్టుకుంటున్నారు. రుణమాఫీకి ప్రామాణికం రేషన్‌కార్డా? పట్టాదారు పాస్ పుస్తకమా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. సాధారణంగా ఒకసారి మార్గదర్శకాలు విడుదలైన > 6వ పేజీలో



ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాల్సిందే

- సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి 3 నెలల్లో చర్యలు తీసుకోవాలి
- మరో 9 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు బీఆర్‌ఎస్ ఫిర్యాదు
- పార్టీ మారాలని డీఎస్పీలు మా ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు
- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్ర ఆరోపణ > 5



పూరీ జగన్నాథ్.. మళ్లీ అదే పైత్యం

- నాడు తెలంగాణ ఉద్యమంపై అక్కసు
- నేడు రాష్ట్ర సాధకుడినే కించపరిచే యత్నం
- కల్లు కంపౌండ్ పాటలో కేసీఆర్ మాటలు
- తెలంగాణ అంటేనే మందుకొట్టుడు అనే పిచ్చి భావన వచ్చేలా చిత్రీకరణ

హైదరాబాద్ జూలై 16 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ ఏర్పాటుకు ముందు అదే పైత్యం.. రాష్ట్ర ఆవిర్భావం తర్వాతా అదే అక్కసు. ఇప్పటికీ తన చిత్రాల ద్వారా తెలంగాణ యాసను, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే ప్రయత్నం చేసిన డైరెక్టర్ పూరీ జగన్నాథ్.. తాజాగా మళ్లీ తన పైత్యాన్ని ప్రదర్శించాడు. నాడు తెలంగాణ ఉద్యమంపై అక్కసు వెళ్లగక్కిన పూరీ.. ఇప్పుడు తెలంగాణ సాధకుడినే కించపరిచే కుట్రలకు పూనుకున్నాడు. తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిపడ్డ 2012లో పూరీ జగన్నాథ్ తన దర్శకత్వంలో పవన్ కల్యాణ్‌తో 'కెమెరామెన్ గంగతో రాంబాబు' సినిమా తీశాడు. అది ఓ రాజకీయ నాయకుడికి, రిపోర్టర్‌కు మధ్య జరిగే కథ అని విడుదలకు ముందు ఇచ్చిన ఇంటర్వ్యూల్లో పూరీ చెప్పుకొచ్చాడు. తీరా విడుదలయ్యాక అది మీడియా కథ కాదు తెలంగాణ ఉద్యమం మీద తీసిన సినిమా అని తెలంగాణ ప్రజలకు ఇట్టే అర్థమైపోయింది. తెలంగాణ ఉద్యమంపై తనకున్న ఏహ్యభావాన్ని సినిమాలో దుష్ప్రచారంగా > 6వ పేజీలో

డీఎస్సీపై హైకోర్టుకు

- నిరుద్యోగుల న్యాయపోరాటం
- గురువారం విచారణకు పిటిషన్
- పరీక్షల ప్రారంభం రోజే విచారణ
- ఏర్పాట్లు పూర్తిచేసిన విద్యాశాఖ



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని అవిశ్రాంత పోరాటం చేస్తున్న అభ్యర్థులు చివరికి హైకోర్టు మెట్లెక్కారు. పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అభ్యర్థుల తరఫున అడ్వకేట్ కే కరుణాసాగర్ రిట్ పిటిషన్ దాఖలు చేశారు. గురువారం ఈ పిటిషన్‌ను హైకోర్టు విచారించనున్నది. పరీక్షలకు ప్రిపేరయ్యేందుకు అభ్యర్థులకు తగిన సమయమివ్వలేదని, సిలబస్ అధికంగా ఉండటంతో అభ్యర్థులు ఇబ్బందులు పడుతున్నారని, కాబట్టి పరీక్షలు వాయిదా వేసేలా ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరారు. 18 నుంచే డీఎస్సీ పరీక్షలు ప్రారంభం కానుండటం, హైకోర్టు > 6వ పేజీలో

ఢిల్లీని తాకిన ఉద్యమ సెగ

జంతర్‌మంతర్ వద్ద నిరుద్యోగుల ధర్నా

- కొలువుల భర్తీ కోసం మిన్నంటిన నిరసన
- 'రేవంత్ హటావో.. తెలంగాణ బచావో'
- రాహుల్ ఇంటి ముట్టడికి సన్నాహాలు
- డిమాండ్లు నెరవేరేదాకా ఢిల్లీలోనే పోరు

> 5



శ్రీశైలంలో శివలింగానికి 'నాగా'భరణం

శ్రీశైల మహాక్షేత్రంలో మంగళవారం తెల్లవారు జామున అద్భుతం జరిగింది. క్షేత్రం నుంచి పాతాళగంగకు వెళ్లే పాత రోడ్డు మార్గంలోని వజ్రాల గంగమ్మ ఆలయంలో శివలింగానికి ఓ నాగు పాము చుట్టుకొని పడగ విప్పి దాదాపు రెండుగంటలపాటు అలాగే నిశ్చలంగా ఉండిపోయింది. తొలి ఏకాదశికి ముందు రోజు ఇలా జరగడం శివయ్య లీలేనని భక్తులు చెప్పుకున్నారు.

- శ్రీశైలం, నమస్తే తెలంగాణ

జస్టిస్ నర్సింహారెడ్డి రాజీనామా!

> మొదటికేసే తరువాయి...

నేతృత్వంలో గత మార్చి 14న ఏకసభ్య విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. నాటి వ్యవహారాలపై వివరణ ఇచ్చేందుకు తన ముందు హాజరు కావాల్సిందిగా మాజీ సీఎం కేసీఆర్‌కు కమిషన్ నోటీసులు ఇచ్చింది. అయితే, విచారణ ప్రక్రియ పూర్తి కాకుండానే జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం నిర్వహించింది. తప్పు జరిగిపోయినట్టుగా మాట్లాడడం సరికాదని, న్యాయ ప్రాధికార సంస్థ అయిన విద్యుత్తు నియంత్రణ మండలి (ఈఆర్సీ) ఆమోదించిన నిర్ణయాల మీద ప్రభుత్వం మళ్లీ విచారణకు ఆదేశించడం చెల్లదని వాదిస్తూ కేసీఆర్ హైకోర్టులో పిటిషన్ వేశారు. జూలై 1న ఈ పిటిషన్‌ను హైకోర్టు తోసిపుచ్చడంతో కేసీఆర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. సీజే జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాతో కూడిన రాజ్యాంగ ధర్మాసనం ముందు మంగళవారం ఈ పిటిషన్ విచారణకు వచ్చింది. కేసీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదించగా, రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా వాదించారు. ఇరు పక్షాల మధ్య వాడీవేడిగా వాదనలు జరగ్గా, రాజ్యాంగ ధర్మాసనం కీలక ఆదేశాలు వెలువరించింది. కేసీఆర్ న్యాయ పోరాటం ఫలితంగా జస్టిస్ నర్సింహారెడ్డి బాధ్యతల నుంచి తప్పుకోవాల్సి వచ్చింది. జస్టిస్ నర్సింహారెడ్డి తన పరిధిని దాటి వ్యవహరించారని ధర్మాసనం అభిప్రాయపడింది. విచారణను సమగ్రంగా పూర్తి చేయకుండానే, కేసీఆర్ విచారణకు హాజరుకాకుండానే, విద్యుత్తు వ్యవహారాలపై జస్టిస్ నర్సింహారెడ్డి మీడియాతో మాట్లాడిన తీరుపై బెంచ్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. 'న్యాయం జరగడమే కాదు; జరుగుతున్నట్టు కనిపించాలి కూడా. విచారణ సంఘం సారథి ప్రవర్తన కూడా న్యాయబద్ధంగా ఉన్నట్టు కనిపించాలి. ఆయన (జస్టిస్ నర్సింహారెడ్డి) ఒక విచారణ సంఘానికి సారథ్యం వహిస్తున్నారు. విచారిస్తున్న అంశంపై మీడియా సమావేశంలో తన అభిప్రాయాలు వ్యక్తం చేశారు. విచారణాంశం మంచి చెడ్డల గురించి ఆయన మాట్లాడారన్న అభిప్రాయం కలుగుతున్నది. ఇది సరికాదు. ఆయన అలా మాట్లాడి ఉండాల్సింది కాదు. ఒక జడ్జి అయి ఉండీ ఆయన అలా చేయడం తగదు' అని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ తీవ్రంగా వ్యాఖ్యానించారు. 'కమిషన్ విధివిధానాలు పాటించారా? లేదా? లాంటి విస్తృతమైన అంశాల్లోకి మేం వెళ్లదలచుకోలేదు. కానీ ఆయన విచారణాంశం మెరిట్స్‌లోకి వెళ్లారు. అందువల్ల మేం మీకొక అవకాశం ఇస్తున్నాం. విచారణ సంఘానికి మరొకరిని నియమించండి' అని ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. ఏకసభ్య కమిషన్ బాధ్యతల నుంచి మరొకరిని నియమించే ప్రతిపాదనను తెలపాలని తెలిపింది. జస్టిస్ నర్సింహారెడ్డి ఆ పదవిలో కొనసాగేందుకు సుప్రీంకోర్టు మొగ్గు చూపలేదు. జస్టిస్ నర్సింహారెడ్డిని తొలగించి, అదే నోటిఫికేషన్ కింద మరొకరిని నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. దీనిపై ప్రభుత్వ వైఖరిని తెలియజేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. సరిగ్గా అప్పుడు భోజన విరామ సమయం కావడంతో విచారణను వాయిదా వేసింది. భోజన విరామ అనంతరం మధ్యాహ్నం రెండు గంటలకు తిరిగి విచారణ ప్రారంభం కాగానే, కమిషన్ తరఫున, జస్టిస్ నర్సింహారెడ్డి తరఫున న్యాయవాదులు (గోపాల్ శంకరనారాయణన్) కల్పించుకుని, జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ పదవి నుంచి స్వచ్ఛందంగా తప్పుకొంటున్నట్టు చెప్పారు. మరొకరిని నియమించేందుకు ఆయన సహకరించనున్నారని వెల్లడించారు. కమిషన్ పదవి నుంచి వైదొలగుతున్నట్టుగా జస్టిస్ నర్సింహారెడ్డి రాసిన ఒక లేఖను కూడా వారు ధర్మాసనానికి అందజేశారు. ఈ సమయంలో ప్రభుత్వం తరఫు న్యాయవాది కల్పించుకుని, కొత్తగా ఎవరితో ఏకసభ్య కమిషన్ నియమించేదీ తెలిపేందుకు సోమవారం (ఈ నెల 22వ తేదీ) వరకు సమయం కావాలని కోరారు. కమిషన్ ఇప్పటిదాకా పూర్తిచేసిన దశ నుంచే కొత్త కమిషన్ తదుపరి విచారణ జరిపేలా ఉత్తర్వుల్లో పేర్కొనాలని కోరారు. దీనిపై పిటిషనర్ కేసీఆర్ తరఫు న్యాయవాది ముకుల్ రోహత్గీ కల్పించుకుని, కమిషన్ విచారణే ఏకపక్షంగా, పక్షపాతంగా ఉందని చెప్తున్నప్పుడు, అదే విచారణను కొనసాగించాలని ప్రభుత్వం కోరడంలో ఔచిత్యం ఏమిటో అర్థం కావడం లేదని అన్నారు. 'అసలు ఈ మొత్తం విచారణే రాజకీయ కక్ష సాధింపుతో కూడుకున్నది. ప్రభుత్వాలు మారినప్పుడల్లా మాజీ సీఎం మీద కేసులు పెడుతున్నారు. నిజ నిర్ధారణ సంఘం పేరుతో రెస్పాన్సిబిలిటీని ఫిక్స్ చేయలేరు' అని ముకుల్ రోహత్గీ వాదించారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. 'ఒకవేళ కేసులోని మెరిట్స్ (పూర్వాపరాలు, మంచిచెడ్డలు) గురించి కమిషన్ సారథ్యం వహిస్తున్న జడ్జి ఎటువంటి వ్యాఖ్యలు చేయకపోతే అది ఒకే. కానీ ఆయన కేసు మెరిట్స్‌లోకి వెళ్లారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్ కింద ఏర్పాటయ్యే కమిషన్ చేపట్టే విచారణ న్యాయపరమైనది కాదు. ఆయన జడ్జి అవతారమెత్తి శిరోధార్యం కావు (నాట్ బైండింగ్). కానీ విచారణ సంఘం ఇచ్చే నివేదిక ఒక వ్యక్తి (పిటిషనర్) ప్రతిష్ఠను దెబ్బతీసే అవకాశం ఉన్నది' అని సీజే జస్టిస్ చంద్రచూడ్ గుర్తుచేశారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం తరఫు న్యాయవాది అభిషేక్ మనుసింఘ్వీ స్పందిస్తూ, ఈ కమిషన్ విచారణ ఆధారంగా సివిల్ లేదా క్రిమినల్ ప్రాసిక్యూషన్ ఉండదని, అలా జరపలేమని వ్యాఖ్యానించారు. కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్-1952 ప్రకారం ఏర్పాటయ్యే విచారణ సంఘం చేసేది నిజ నిర్ధారణ మాత్రమేనని ధర్మాసనం స్పష్టంచేసింది. జస్టిస్ నర్సింహారెడ్డి కమిషన్ తీరును తీవ్రంగా ఆక్షేపిస్తూ పిటిషనర్ దాఖలు చేసిన ఎస్‌ఎల్‌పీ పరిష్కారమైనట్టు ప్రకటించింది. దీంతో కేసీఆర్ చేసిన న్యాయపోరాటం కీలక మలుపు తిరిగినట్టయింది.



విచారణ పూర్తికాకుండానే మీడియా ముందుకు..

ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందాలు, యాదాద్రి, భద్రాద్రి విద్యుత్తు ప్లాంట్ల నిర్మాణాలపై కేసీఆర్ సీఎంగా ఉండగా తీసుకున్న నిర్ణయాలపై కాంగ్రెస్ ప్రభుత్వం విచారణ నిమిత్తం జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి ఏకసభ్య కమిషన్‌ను నియమించింది. ఈ క్రమంలో కేసీఆర్ తమ ఎదుట హాజరుకావాలని కమిషన్ నోటీసులు జారీ చేసింది. విచారణ కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరయ్యే గడువు ముగియక ముందే జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించారు. విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందంలో దర అధికంగా ఉన్నదని, విద్యుత్తును ఇతర సంస్థల నుంచి కొనుగోలు చేయటం వల్ల నష్టం జరిగిందని, విద్యుత్తు ఉత్పత్తి ప్లాంట్లలో వినియోగించేందుకు ఎంచుకున్న సాంకేతికత వల్ల ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టమని, భద్రాద్రి ప్లాంట్‌కు లైసెన్స్ నిర్మాణం పూర్తి చేసేందుకు చాలా సమయం పట్టడం వల్ల కూడా రూ.కోట్ల నష్టం చేకూరిందని చెప్పారు.. తదితర విషయాలను మీడియాతో చెప్పడాన్ని ఆక్షేపిస్తూ కేసీఆర్ తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. నిజనిర్ధారణ కమిషన్ అప్పటి వరకు జరిగిన విచారణ విషయాలను మాత్రమే జస్టిస్ నర్సింహారెడ్డి వెల్లడించారని చెప్తూ పిటిషన్‌ను హైకోర్టు ఈ నెల 1న కొట్టివేసింది. ఈ తీర్పును సవాల్ చేస్తూ కేసీఆర్ సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేశారు. కేసీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపిస్తూ.. విద్యుత్తు విచారణ కమిషన్ నియామకమే చట్టవ్యతిరేకమని వాదించారు. ఎంక్వైరీ కమిషన్ యాక్ట్-1952 ప్రకారం ప్రభుత్వ జ్యుడీషియల్ కమిషన్‌ను నియమిస్తున్నట్టు పేర్కొంటూ చట్టవ్యతిరేకమని అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య విద్యుత్తు కొనుగోళ్ల ఒప్పందాలు జరిగితే ఒక రాష్ట్రం విచారణ కమిషన్‌ను ఏర్పాటు చేయడం చెల్లదని తెలిపారు. రెండు రాష్ట్రాల మధ్య వివాదం ఏర్పడితే రాజ్యాంగ ధర్మాసనంలో విచారణ చేయాలి గానీ కమిషన్ కాదని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్-తెలంగాణ రాష్ట్రాలు విద్యుత్తు రెగ్యులేటరీ కమిషన్ ద్వారా ఒప్పందం జరిగిందని, ఎప్పైనా అభ్యంతరాలుంటే ఆయా ట్రిబ్యునల్స్ వద్ద తేల్చుకోవాలని, ట్రిబ్యునల్ ఇచ్చే ఉత్తర్వులతో సంతృప్తి చెందకపోతే సుప్రీంకోర్టులో సవాల్ చేసుకోవాలని ఎలక్ట్రిసిటీ నిబంధనలు చెప్తున్నాయని వివరించారు. విద్యుత్తు కొనుగోలు ఒప్పందాలపై ప్రభుత్వం ఏకపక్షంగా న్యాయ కమిషన్‌ను ఎలా వేస్తుందని ప్రశ్నించారు. తెలంగాణ ఆవిర్భావ సమయంలో విద్యుత్తు సంక్షోభం తలెత్తిందని 2014లో నాటి కేసీఆర్ ప్రభుత్వం తీసుకున్న దార్శనిక ఫలితంగా పారిశ్రామిక, ఐటీ, వ్యవసాయ రంగాలు పుంజుకున్నాయని ఇదంతా స్పష్ట అంశాలను కూడా గమనించలేని తీరుతో వాదన వినిపించారు. రాష్ట్రం కొత్తగా ఏర్పడిన సమయంలో విద్యుత్తు సంక్షోభం ఉన్నందున విద్యుత్తు కొనుగోళ్లు చేసినట్టు చెప్పారు. ఇలాంటి ప్రత్యేక విపత్కర పరిస్థితుల్లో టెండర్లు పిలవాల్సిన అవసరం లేదని, నామినేషన్ పద్ధతిని ప్రభుత్వం నిర్ణయాలు తీసుకునే అధికారం చట్టంలో ఉన్నదని వెల్లడించారు. నామినేషన్ విధానం కూడా మరో రాష్ట్ర ప్రభుత్వంతోనే అన్న కీలక విషయాన్ని విస్మరించకూడదని గుర్తుచేశారు. ప్రభుత్వ సంస్థల ద్వారానే భద్రాద్రి థర్మల్ విద్యుత్తు ప్లాంట్‌కు సబ్ క్రిటికల్ టెక్నాలజీ వినియోగించినట్టు వివరించారు.

రాష్ట్రప్రభుత్వం తరఫున మనుసింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా వాదనలు

రాష్ట్ర ప్రభుత్వం తరఫున సీనియర్ న్యాయవాదులు మనుసింఘ్వీ, సిద్ధార్థ లూథ్రా వాదించారు. నిజనిర్ధారణ మాత్రమే చేసే కమిషన్ విచారణను అడ్డుకునేందుకు పిటిషనర్ సర్వశక్తులు ఒడ్డుతున్నారని ఆరోపించారు. తొలిసారి నోటీసు జారీ చేస్తే, పార్లమెంట్ ఎన్నికల కారణంగా వాయిదా కోరారని, ఆ తర్వాత కూడా మళ్లీ గడువు కోరారని, ఇప్పుడు మీడియాకు జస్టిస్ నర్సింహారెడ్డి ఏదేదో చెప్పారంటూ న్యాయపోరాటం ద్వారా కమిషన్ నివేదిక బహిర్గతం కాకుండా అడ్డుకోవాలని కోర్టును కోరారు. కమిషన్ నివేదిక అసెంబ్లీలో చర్చ జరిగిన తర్వాత మాత్రమే పిటిషనర్ న్యాయపోరాటం చేసేందుకు అవకాశం ఉంటుందని, వాస్తవాలు ఏమిటో తేలకుండానే కమిషన్ విచారణ చేయరాదనే వీల్లేదని వాదించారు. విచారణ సమయంలో తెలంగాణ ప్రభుత్వాన్ని, కమిషన్ తీరును ధర్మాసనం పలుసార్లు ప్రశ్నించింది.

ప్రతిష్ఠాత్మక బీహెచ్ఈఎల్ వంటి ప్రభుత్వ రంగ సంస్థ ద్వారానే భద్రాద్రి థర్మల్ కేంద్రం సబ్ క్రిటికల్ టెక్నాలజీ వినియోగించారని, నిర్ణయంలో అక్రమాలకు ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. ఛత్తీస్‌గఢ్‌తో విద్యుత్తు కొనుగోళ్లు చేసిన ధరలను పరిశీలిస్తే, మార్కెట్ రేట్ కంటే తక్కువ మాత్రమే ఉన్నాయని, యూనిట్ రూ.3.90కే కొనుగోలు చేసినట్టు ఆధారాలు ఉన్నాయన్నారు. కేసీఆర్ సీఎంగా ఉండగా, టీడీపీ ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్‌రెడ్డి విద్యుత్తు వ్యవహారాలపై పిల్ దాఖలు చేశారని, ఆ తర్వాత వాటిపై ముందుకు వెళ్లలేదని, ఇప్పుడు కక్షసాధింపుతో కమిషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. తప్పు జరిగిపోయిందనే నిర్ధారణకు వచ్చి ప్రభుత్వం ముందుగానే వచ్చినే జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలో ఏకసభ్య కమిషన్‌ను ఏర్పాటు చేసిందని తప్పుపట్టారు. జస్టిస్ నర్సింహారెడ్డి కూడా విచారణ పూర్తికాకుండా ఆరోపణ చేయరాదని విద్యుత్తు కొనుగోలు విషయంలో నష్టం వచ్చిందని విద్యుత్తు ప్లాంట్ల ఏర్పాటు వల్ల ప్రభుత్వానికి రూ.కోట్లలో నష్టం వచ్చిందంటూ మీడియా ముందు వెల్లడించారని చెప్పారు. ఇప్పటికే కమిషన్ ఎదుట కేసీఆర్ హాజరుకాలేదని, కమిషన్ నిర్దేశించిన తేదీకి మరో నాలుగైదు రోజుల సమయం ఉండగానే జస్టిస్ నర్సింహారెడ్డి ఆ విధంగా మీడియా ద్వారా నిర్ధారణతో వ్యవహరించడం లేదని స్పష్టం చేస్తున్నదని రోహత్గీ వివరించారు. సుప్రీంకోర్టు తీర్పులను విరుద్ధంగా జస్టిస్ నర్సింహారెడ్డి వ్యవహరిస్తున్నారని వాదించారు. హైకోర్టు తీర్పును రద్దు చేయాలని కోరారు. కమిషన్ ఏర్పాటు నోటిఫికేషన్‌లో జ్యుడీషియల్ కమిషన్ అని పేర్కొనడం దగ్గర నుంచి ప్రభుత్వ తీరు, ఈఆర్‌సీ ఉండగా కమిషన్ విచారణ చేయరాదన్న నిబంధనలు, కమిషన్ వైఖరి, జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశం వెల్లడించిన విషయాలన్నింటిని పరిగణనలోకి తీసుకొని కమిషన్ ఏర్పాటును రద్దు చేయాలని విన్నవించారు.

కమిషన్ తన పరిధిని దాటింది

'కమిషన్ తన పరిధిని దాటింది. ముందే ఒక నిర్ణయానికి వచ్చింది. జ్యుడీషియల్ ఎంక్వైరీ చేస్తుందని విద్యుత్తు శాఖ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఉన్నది. జ్యుడీషియల్ ఎంక్వైరీ, ఎంక్వైరీ కమిషన్‌కు చాలా తేడా ఉన్నది. ఒక రాష్ట్ర నియంత్రణ కమిషన్ మరొక రాష్ట్ర నియంత్రణ కమిషన్‌తో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లపై విచారణ ఎలా చేస్తుంది? ఛత్తీస్‌గఢ్‌తో తెలంగాణ ఒప్పందం చేసుకుంటే ఈఆర్‌సీలో తేల్చుకోవాలి. ట్రిబ్యునల్‌తో విభేదిస్తే సుప్రీంకోర్టుకు వెళ్లాలి. కమిషన్ విచారణ చేయడం చెల్లదు. ప్రభుత్వ ఈ కమిషన్ కక్షసాధింపు కోసం పాల్పడుతున్నారు. విద్యుత్తు కమిషన్ ఏర్పాటు చేయడం పూర్తిగా రాజకీయ కక్షసాధింపే. ప్రభుత్వం మారగానే పాత సీఎంపై కక్షసాధింపుతో విద్యుత్తు వ్యవహారంపై విచారణకు కమిషన్‌ను రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఎన్నికలకు ముందే ప్రస్తుత సీఎం ఆర్టీఏ ద్వారా అనేక వివరాలు సేకరించారు. అధికారంలోకి వచ్చాక కక్షసాధింపు చర్యల్లో భాగంగా వాటిని వినియోగించుకుంటున్నారు. ఆ వివరాలు ఆధారంగానే ముందస్తు ఉద్దేశంతో కమిషన్ వేశారు. జస్టిస్ నర్సింహారెడ్డి పిటిషనర్‌కు జూన్ 15న కమిషన్ విచారణకు రావాలని నోటీసు ఇచ్చి, జూన్ 11నే మీడియా సమావేశాన్ని నిర్వహించి పలు కీలక విషయాలు వెల్లడించడం ఎంతవరకు సమర్థనీయం?' అని న్యాయవాది ముకుల్ రోహత్గీ చెప్పారు. ఆ వీడియో క్లిప్పింగ్‌ను, మీడియాతో జస్టిస్ నర్సింహారెడ్డి మాట్లాడిన విషయాలపై తాము తెలుస్తున్నాం అన్నారు. ఎంక్వైరీ కమిషన్ యాక్ట్ సెక్షన్-3 ప్రకారం ప్రజాపరమైన విషయాలపై కమిషన్ విచారణ ప్రభుత్వాలు ఆదేశించవచ్చని రోహత్గీ చెప్పారు. విద్యుత్తు కొనుగోలు వ్యవహారంలో ప్రజాపరమైన ఏమున్నాయని ప్రశ్నించారు. ప్రభుత్వం ఏకపక్షంగా వ్యవహరిస్తున్నదని, అత్యవసర పరిస్థితుల్లో విద్యుత్తును కొనుగోలు చేసిన విషయం మర్చిపోరాదని అన్నారు. ఇది ప్రజాపరమైన విషయం కాదంటారా? అని సీజేఐ ప్రశ్నించగా, కాదని రోహత్గీ జవాబు చెప్పారు. తెలంగాణ ఏర్పాటు సమయంలో విద్యుత్తు కొరత తీర్చుకునేందుకు దృష్టిలో పెట్టుకుని ఛత్తీస్‌గఢ్‌తో ఒప్పందం చేసుకున్నట్టు వివరించారు. ఛత్తీస్‌గఢ్ పవర్ సింగరేణి నుంచి రవాణా చేయడం జరుగుతుంటే కూడుకున్న వ్యవహారమని జస్టిస్ నర్సింహారెడ్డి మీడియాకు చెప్పడం అర్థరహితం. విద్యుత్తు కొనుగోళ్లకు ఈఆర్‌సీ కన్నా తక్కువ ధరకే జరిగినట్టు చార్టు చూస్తే అర్థం అవుతుందని చెప్పారు. ఛత్తీస్‌గఢ్ నుంచి యూనిట్ ధర రూ.3.91కు కొనుగోలు చేస్తే సొంత తెలంగాణ పవర్ కార్పొరేషన్ వద్ద రూ.4.65 ధర ఉంటున్నారు. విద్యుత్తు లోడ్ గురించి కూడా జస్టిస్ నర్సింహారెడ్డి మీడియాకు చెప్పారని వివరించారు. ఈ వ్యవహారంలో ముందే ఒక నిర్ణయానికి వచ్చిన కమిషన్ బీహెచ్ఈఎల్ ఆధ్వర్యంలో భద్రాద్రి పవర్ ప్లాంట్ వ్యవహారంపై చర్యలు ఉండే అవకాశం ఎలా ఉంటుంది?' అని ప్రశ్నించారు. ఛత్తీస్‌గఢ్‌తో తెలంగాణ ఎంవోయూ చేసుకుంటే అధికారుల పాత్ర లేదని జస్టిస్ నర్సింహారెడ్డి మీడియాకు చెప్పడం చెప్పాలి అన్నారు. రెండు రాష్ట్రాల మధ్య ఎంవోయూ చేసుకుంటే సంబంధం లేదని ఎలా చెప్తారని ప్రశ్నించారు. అధికారులతో మాట్లాడకుండా జస్టిస్ నర్సింహారెడ్డి చెప్పారని అన్నారు. భద్రాద్రి ప్లాంట్ సబ్ క్రిటికల్ విధానం ఎందుకు ఎంచుకున్నారో, ఓటు మనుల పూర్తిపై తమకు వ్యక్తిగతంగా అనుమానాలు ఉన్నాయని చెప్పడం పరాకాష్ఠగా అభివర్ణించారు. నిజనిర్ధారణ మాత్రమే చేయాల్సిన కమిషన్ నేతృత్వం వహిస్తున్న జస్టిస్ నర్సింహారెడ్డి వ్యక్తిగత సందేహాలు ఉండేవాటిని మీడియాకు ఎలా చెప్తారని ప్రశ్నించారు. అంతకుముందు రెండు ఉత్పత్తి యూనిట్లు కలిసి ఆదాయం బొగ్గు కావాలని, ప్రభుత్వానికి ఆర్థికంగా నష్టమని, సూపర్ క్రిటికల్ టెక్నాలజీని వినియోగించలేదని తప్పినదని కూడా చెప్పారని వివరించారు. ఈ వాదనల తర్వాత ధర్మాసనం పలు సందేహాలను కమిషన్ ముందుంచింది. కమిషన్ ఆలాంటి విషయాలను ఎలా చెప్తుందని ప్రశ్నించింది. రెండు రాష్ట్రాల విద్యుత్తు సంస్థల మధ్య ఎంవోయూ జరిగిందని, అధికారుల పాత్ర లేదని కమిషన్ ఎలా చెప్తుందని నిలదీసింది. కమిషన్ సేకరించిన వివరాలపై వివరణ మాత్రమే ఇవ్వాలన్న జవాబుతో కోర్టు సంతృప్తి చెందలేదు. పవర్ ప్లాంట్ నిర్మాణం జరుగుతుండగా, ఇంకా నిర్మాణంలో ఉన్నప్పుడు నష్టం వచ్చిందని ముందుగానే ఊహించి ఎలా చెప్తారని ప్రశ్నించింది. ఇది కమిషన్ పని కాదని, విద్యుత్తు కొనుగోలు ధర కూడా జస్టిస్ నర్సింహారెడ్డి ఎలా వెల్లడిస్తారని నిలదీసింది. ఈ సందర్భంలో విచారణ చేసే నిజనిర్ధారణ చేయాల్సిన కమిషన్ ఆ వివరాల్లోకి వెళ్లడం తన మదిలని దాటడం కాదా? తెలంగాణ ప్లాంట్ నిర్మాణం పూర్తిస్థాయిలో నడుస్తుందా? ఎలా వెల్లడిస్తారని, జస్టిస్ నర్సింహారెడ్డి చెప్పడం మరీ విస్మయం కలిగిస్తున్నదని వ్యాఖ్యానించారు. కమిషన్ కేసు దర్యాప్తు వివరాలు వెల్లడించవద్దా? తన పరిధిలోకి రాని విషయాలపై వ్యక్తిగత అభిప్రాయాలపై మాట్లాడటం తీవ్ర విషయం కాదా? అని ప్రశ్నించింది. ఎంక్వైరీ పరిధిలోని నిర్ధారణ ఈ మీడియాకు చెప్పడం మేమెలా అంగీకరిస్తాం అని ప్రశ్నించింది. వివరణ ఇవ్వాలని కోరింది. న్యాయమూర్తులు (ఈఆర్సీ కమిషన్) విచారణ చేపట్టినప్పుడు నిజాయితీగా ఉండటమే కాదని, నిజాయితీగా కనిపించాలని అభిప్రాయపడింది. 'కమిషన్ నేతృత్వం వహిస్తున్న జస్టిస్ నర్సింహారెడ్డిని మార్పు చేయడమే ఉత్తమం. మార్పునకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి' అని కోర్టు స్పష్టం చేసింది. 'జ్యుడీషియల్ విచారణ? ఎంక్వైరీ కమిషన్ విచారణా?' ఈ రెండింటికీ తేడా ఉన్నదని చెప్పినా మేము వివరణ ఇస్తాం. దీనికి ఏదైనా ఒక్కటే కదా? సెక్షన్ 3 ప్రకారం ఒక్కటే కదా? నిజనిర్ధారణ మాత్రమే జరిగేది కదా? కమిషన్ తన పరిశీలనలోని విషయాలను కూడా చూపాలి. అయితే, జరిగిన కమిషన్ తన పరిధిని దాటి మీడియాతో మాట్లాడింది' అని బెంచ్ పేర్కొన్నది. ఈ దశలో పిటిషనర్ న్యాయవాది రోహత్గీ కల్పించుకుని, కొత్త కమిషన్‌కు జస్టిస్ నర్సింహారెడ్డి చెప్పారని కమిషన్ న్యాయవాది సింఘ్వీ జవాబు చెప్పగా, అది కమిషన్ తన పరిధి దాటడం కాదా? అని నిలదీసింది. న్యాయమూర్తులకు (ఈఆర్సీ కమిషన్) విచారణ చేపట్టినప్పుడు నిజాయితీగా ఉండటమే కాదు, నిజాయితీగా కనిపించాలని అభిప్రాయపడింది. అప్పటి కమిషన్ తన ముందున్న విచారణ చేయాల్సిన వ్యవహారంలోని పొందుపరిచిన అంశాలపై మాట్లాడాల్సి ఉంటుందని, కానీ కమిషన్ ఏకపక్షంగా ఉన్నదని అన్నది. కమిషన్ ఏకపక్షంగా ఉన్నదని చెప్పడానికి ఇంతకంటే ఆధారాలు ఏం కావాలని ప్రశ్నించారు.

నియామకంపై గడువు కోరిన ప్రభుత్వం

తిరిగి 2 గంటలకు జరిగిన వాదనల తర్వాత సుప్రీంకోర్టు.. మరొకరిని కమిషన్ చైర్మన్‌గా నియమించాలని ప్రభుత్వానికి ఉత్తర్వులు జారీచేసింది. దీనిపై తెలంగాణ ప్రభుత్వ న్యాయవాది స్పందిస్తూ, జస్టిస్ నర్సింహారెడ్డిని మార్పు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉన్నదని తెలిపారు. కొత్త వ్యక్తిని ఎవరిని నియమించేదీ సోమవారం (22న) తెలియజేస్తామని చెప్పారు. ఇదే సమయంలో కమిషన్ పదవి నుంచి జస్టిస్ నర్సింహారెడ్డి తప్పుకుంటున్నట్టు కమిషన్ తరఫు న్యాయవాది ధర్మాసనానికి తెలిపారు. ఇప్పటి వరకు జరిగిన విచారణ దశ నుంచే కొత్తగా నియమితుయ్యే జడ్జి విచారణ కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలని ప్రభుత్వ తరఫు న్యాయవాది కోరారు. దీంతో 'జస్టిస్ నర్సింహారెడ్డి మీడియా సమావేశాన్ని నిర్వహించి వ్యక్తిగత అభిప్రాయాలను వెల్లడించడం ద్వారా తన పరిధిని దాటారు. మీడియా సమావేశంలో ఆయన చెప్పిన విషయాలు అభ్యంతరకరంగా ఉన్నాయి. న్యాయమూర్తి అయినా, కమిషన్ విచారణ చేస్తున్న రిటైర్డ్ న్యాయమూర్తి అయినా నిజాయితీగా ఉండటమే కాదు. నిజాయితీగా కనిపించాలి. కమిషన్ చైర్మన్ స్థానంలో ఉండి నిజనిర్ధారణ నివేదిక ఇవ్వాల్సిన వ్యక్తి.. ప్రెస్‌మీట్‌లో అభిప్రాయాలు చెప్పడం సబబు కాదు. కమిషన్ అనుసరించిన విధివిధానాలు వెల్లడించడం సరికాదు. విచారణ నివేదిక అనేది ఒక వ్యక్తి ప్రతిష్ఠను ప్రభావితం చేస్తుంది. విషయాన్ని గమనంలోకి తీసుకోవాలి. విచారణలో న్యాయబద్ధత పాటించాల్సిన అవసరం ఉంటుంది. జస్టిస్ నర్సింహారెడ్డి వ్యవహరించిన తీరులో ఆడిటీ కనిపించింది లేదు. ఈ పరిస్థితుల్లో ఏకసభ్య కమిషన్‌ ఉన్న జస్టిస్ నర్సింహారెడ్డిని మార్చాలి. కమిషన్ చైర్మన్ స్థానంలో మరొకరిని నియమించాలి' అని త్రిసభ్య ధర్మాసనం తేల్చిచెప్పింది. ఎంక్వైరీ స్టేజ్ మాత్రమే మీడియాతో చెప్పారని న్యాయవాది సింఘ్వీ చెప్పుతున్నారు, విచారణ చివర దశకు చేరిందని కూడా చెప్తున్నందున.. విచారణ దశ నియామకం కొత్తగా నియమితుయ్యే కమిషన్ అనుసరించిన విధివిధానాలను సంప్రదించి కొనసాగించేందుకు అనుమతి ఇస్తున్నట్టు ప్రకటించింది. కొత్త వ్యక్తి నియామక అధికారాన్ని తెలంగాణ రాష్ట్రానికే ఇస్తున్నట్టు పేర్కొన్నది.



సుప్రీం వ్యాఖ్యలు రేవంత్‌కు చెంపపెట్టు

కేసీఆర్‌పై కాంగ్రెస్ సర్కారు కక్ష సాధింపు • సుప్రీం ఆదేశాలే నిదర్శనం

కేసీఆర్‌తోనే తెలంగాణకు పేరు • దానిని చెరిపివేయడమే రేవంత్ లక్ష్యం

అందుకే సీరియల్ స్కీమ్స్ • కాంగ్రెస్‌కు ఆదిలోనే హంసపాదు

అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద ఎమ్మెల్యే వేములు ప్రశాంత్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): విద్యుత్తు విచారణ కమిషన్ చైర్మన్‌పై సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి చెంపపెట్టు లాంటివని బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి పేర్కొన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై, బీఆర్‌ఎస్‌పై కక్ష సాధింపుతో ప్రభుత్వం బురద జల్లుతున్నదనడానికి సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలే నిదర్శనమని చెప్పారు. సుప్రీంకోర్టు వ్యాఖ్యలు తమ వాదనకు బలం చేకూర్చేలా ఉన్నాయని, చివరకు గెలిచేది న్యాయం, ధర్మమేనని స్పష్టంచేశారు. కేసీఆర్ ప్రభుత్వం మీద బురద జల్లే పద్ధతి మంచిది కాదని వేసిన విషయాన్ని రేవంత్ సర్కార్ గమనించాలని హితవు పలికారు. మంగళవారం ఆయన అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాట్లాడుతూ.. తమకు న్యాయవ్యవస్థపై పూర్తి నమ్మకం ఉన్నదని, విద్యుత్తు కమిషన్‌పై సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నామని చెప్పారు. ప్రభుత్వాల మధ్య కుదిరిన విద్యుత్తు ఒప్పందాలపై న్యాయ విచారణకు ఆదేశించడం అంటేనే దురుద్దేశపూరిత చర్య అని విమర్శించారు. కరెంటు ఇచ్చి తెలంగాణ రైతులను, పరిశ్రమలను కాపాడింది కేసీఆర్‌ అని చెప్పారు. కేసీఆర్ ముందుచూపుతో 2018 నుంచే అన్నిరంగాలకు 24 గంటల కరెంటు ఇచ్చారని, తద్వారా పెద్ద సంఖ్యలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించాయని, ఐటీ రంగం అభివృద్ధి సాధించిందని వివరించారు. దేశంలోనే 24 గంటలూ కరెంటు ఇచ్చిన రాష్ట్రంగా తెలంగాణకు, కేసీఆర్‌కు మంచి పేరు వచ్చిందని గుర్తుచేశారు. ఆ మంచి పేరును తుడిచివేయాలన్న ఉద్దేశంతో రేవంత్‌రెడ్డి విద్యుత్తుపై కమిషన్ వేశారని మండిపడ్డారు. కమిషన్ చైర్మన్ జస్టిస్ నర్సింహారెడ్డి ఎలాంటి విచారణ జరపకుండానే ప్రెస్‌మీట్ పెట్టి ఏకపక్షంగా కేసీఆర్‌పై ఆరోపణలు చేశారని ఆరోపించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ, కాళేశ్వరం లాంటి మంచి పనుల మీద విచారణ జరిపించే జరుగుతున్నాయని మండిపడ్డారు. అందులో భాగంగానే రేవంత్ సర్కార్ సీరియల్ స్కీమ్స్ చేసిందని, దీనికి ఆదిలోనే సుప్రీంకోర్టు రూపంలో దెబ్బపడిందని చెప్పారు.

రేవంత్‌వి డైవర్షన్ పాలిటిక్స్

ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చకుండా వాటి నుంచి దృష్టి మళ్లించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు రేవంత్‌రెడ్డి పాల్పడుతున్నారని ప్రశాంత్‌రెడ్డి మండిపడ్డారు. ఇప్పటికైనా దుర్బుద్ధి ఆలోచనలు మానుకోని, ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని సూచించారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలు గమనిస్తున్నారని, తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఎలాంటి కండిషన్స్ లేకుండా రూ.2 లక్షల రుణమాఫీని అమలుచేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ ఉన్న మంచిపేరును తుడిపివేయాలన్నదే రేవంత్ యావగా కనిపిస్తున్నదని పేర్కొన్నారు. కేసీఆర్ మంచి పనులపై బురద జల్లితే జలాంటి ఎదురుదెబ్బలే తగులుతాయని చెప్పారు.

మీడియాకు చెప్పడం తప్పు కాదు

ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టని కమిషన్ ఉన్నదా? • మీడియాతో నా అభిప్రాయాలు వెల్లడించలేదు • టీవీ9తో జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): తాను విచారణ చేసిన అంశాలనే మీడియాకు వెల్లడించానని, తన వ్యక్తిగత అభిప్రాయాలను వ్యక్తపరచలేదని జస్టిస్ ఎల్ నర్సింహారెడ్డి చెప్పారు. సుప్రీంకోర్టులో విచారణ నేపథ్యంలో ఆయన మంగళవారం టీవీ9తో మాట్లాడారు. మీడియా సమావేశాలు పెట్టని కమిషన్ ఉన్నదా? అని ప్రశ్నించారు. టీవీ9 ప్రతినిధి అడిగిన ప్రశ్నలకు జస్టిస్ నర్సింహారెడ్డి ఇచ్చిన సమాధానాలలో కొన్ని ఇలా ఉన్నాయి..

కేసీఆర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టులో వాదనలు విని ఉంటారు. మీరు పక్షపాతంగా వ్యవహరించారనేది అనుమానం కలిగేలా ధర్మాసనం వ్యాఖ్యానించింది. మీరేమంటారు?

ధర్మాసనం వ్యాఖ్యానించడంలో సరికాదు. అక్కడ మూడు నాలుగు పాయింట్లు వాళ్లు లేవనెత్తారు. అసలు ఎంక్వైరీనే వేయడం తప్పని మొదటిది. తర్వాత టీఓఆర్ ఇష్యూస్‌పై జ్యుడీషియల్ ఎంక్వైరీ అని ఒకటి. ఆ తర్వాత ఈ ప్రెస్‌కాన్ఫరెన్స్ పెట్టడం ఒకటి. ప్రెస్ కాన్ఫరెన్స్ పెట్టి దాని గురించి కోర్టు ముందు ఉంచారు. దానిని హైకోర్టు పరిగణనలోకి తీసుకోలేదు. అభిప్రాయాలు వ్యక్తపరిచినట్టు కూడా ఏమీ లేదని హైకోర్టు పేర్కొన్నది.. అభిప్రాయం వ్యక్తపరచినట్లు ఉన్నట్టు అనుకుంటున్నామని సుప్రీంకోర్టు చెప్పింది. ఆ లెక్కనే ఈ డెవలప్‌మెంట్స్ జరిగాయి.

మీరు కూడా చైర్మన్‌గా కొనసాగకూడదనే ఉద్దేశాన్ని వ్యక్తపరిచారు కదా?

ఈ సందర్భంలో రెండు విషయాలు ప్రస్తావించాలి. ఒక పార్టీకి ఇబ్బంది అయినప్పుడు ఆ జడ్జిగాని.. కోర్టుగాని ఎట్లా అవాయిడ్ చేయాలనే ఆలోచన మామూలుగా ఉంటది. సమంజసమైన కారణం ఉండాలే తప్ప అది జరగదు. వచ్చిన కారణం చెప్పాలి. తెలంగాణ ఉద్యమం జోరుగా నడుస్తున్నప్పుడు జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ రిపోర్టు.. మీకు తెలుసు. అప్పుడు అటార్నీ జనరల్ వచ్చారు. సీజేఐ రిపోర్టు బట్టి కేసు ఇచ్చారు. ఒక జడ్జిగా నేను కొన్ని కామెంట్లు చేశాను. అది నచ్చలేదని.. కొంతమంది ఇప్పుడు కేసీఆర్ గారిపై మర్యాదకొద్ది భాష కొంచెం తీవ్రంగా అని వాదారు. నన్ను తప్పుకోమన్నారు. వాళ్లు ఒక స్టెప్ ముందుకేసి తీయన్నాడు. ఎవరి తరఫున అది అభిప్రాయమని, పోల్చలేమని.. తీసుకున్నది నేను వాదనలు విన్నాను.. అప్పుడు నేను తప్పుకున్నట్టయితే ప్రస్తుత వేదానుకూలంగా ఎందుకు అంటారో. నేను ఆత్మసాక్షిగా ఉన్నాను. సగటు విభేదలకు తెలుస్తే.. పక్షపాతం అనే దెప్పి వచ్చి నడుచును. నన్ను బలపడాల్సిన తప్పులేదు. నన్ను ప్రశ్నించి చేయవచ్చు. వేరే తెలియదని.. కాని బెదిరించారు.. మళ్లీ చెప్పారు.. ఎన్నిక్తి జరిగాయి. మాటి లొంగారు మరువం ఒక వ్యక్తి వ్యవస్థలో ఉన్నాం కాబట్టి నాపైన పద్ధతిలో ముందుకెళ్లాం.

ఈ కేసు విషయానికి వస్తే మీరు ప్రెస్‌మీట్ ఎందుకు పెట్టాల్సి వచ్చింది?

కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ యాక్ట్ పుట్టినప్పటి నుంచి ప్రెస్‌మీట్ పెట్టకుండా ఉన్న ఒక్క కమిషన్‌ను చూపించండి. షా కమిషన్, ముంబై కమిషన్ ఇన్ని ప్రెస్‌మీట్లు పెట్టాయి. కమిషన్ పేరుకుంటే ముఖ్యంగానేమే బహిరంగ విచారణ. దాని ప్రజాభిప్రాయం సేకరించడం నోటిఫికేషన్ కూడా మనం ఇంటిని. మీకు ఎవరైనా, ఏదైనా విషయాలు తెలిస్తే చెప్పండి అని పిలిచాం. ఇటు ప్రజాభిప్రాయం చెప్పినది కూడా. ఇదు. చిత్ర చెప్పింది కాదు. ఇన్ని చెప్పింది కాదు. నేను కేసీఆర్‌గారిని వచ్చేందుకు వీలుండదని చెప్పాను.

కేసులోని మెరిట్స్‌ను మీరు ప్రస్తావించారు. మీకు ఒక ఒపీనియన్‌కు వచ్చినట్టు సుప్రీంకోర్టు వ్యాఖ్యానించింది కదా?

సుప్రీంకోర్టు అలా అనలేదు. ప్రాథమిక వాదోపవాదాల్లో జరుగుతున్నాయి. ఇంకా లోపలికి పోలేదు. 'జస్టిస్ షుడ్ నాట్ ఓన్లీ బీ డన్.. బట్ ఆల్సో షుడ్ సీమ్స్ టు బీ డన్' అన్నదానిపై వచ్చిది. ఇంకా కొంచెం లోపలికి పోతారు వివరిస్తే అభిప్రాయం వెలిబుచ్చారు లేదా అన్నది తెలిసేది.

మరి సుప్రీం ధర్మాసనం అట్లా ఎట్లా అభిప్రాయపడింది?

నేను మీడియా నేను కామెంట్ చేయదలుచుకోలేదు. ఒక కమిషన్ ఆఫ్ ఎంక్వైరీస్ కింద ఉన్న కమిషన్ ఏదైనా ప్రెస్‌కాన్ఫరెన్స్ పెట్టకూడదని ఉందని ఒక్కటి చూపించండి. నా మీద ప్రెస్ మీట్లలు సాక్ష్యం వచ్చిన. రహీమ్ ఎపిడెవిట్ ప్రకారం ఇంత అంటున్నారు.. సబ్ క్రిటికల్‌కు సూపర్ క్రిటికల్‌కు తేడా ఏమిటి చెప్పడం అంటున్నది అని చెప్పిన. వాళ్ల ఏం చెప్పారో నేను అదే చెప్పి వివరిస్తే పూర్వాపరాలు తెలుస్తాయా ఆని, ఇందులో ఆభిప్రాయమెక్కడుంది? దాని పాఠాలు ఇవి.

కేసీఆర్‌ను విచారణకు పిలిచారు. ఆయనను విచారించిన తర్వాత ప్రెస్‌మీట్ పెడితే బాగుండేదేమో?

మేం కెసీఆర్‌ను ఎప్పుడో పిలిచాం, రాలేదు కదా.. వాళ్ల అభిప్రాయం వెలిబుచ్చిన తర్వాత ప్రెస్‌మీట్ పెట్టవచ్చు. రాకుండా ఆ పేపర్ల ఎటువంటి విచారణ వచ్చాం. ఇన్ని ఇచ్చారు. ఒక ఇచ్చిన ఇచ్చారు. వాదోపవాదాలు జరుగుతున్నాయి. వాదనలు వచ్చిన చేరిన ఒక అవకాశం తర్వాత రామని ఇవ్వలేదు. ఇందులో దాటి.. అయి దొరికే అనిపించింది ప్రభుత్వాన్ని అడిగినట్టు అవకాశం వచ్చాం.

ఇంకా మీరు బెదిరింపులు గురయ్యామన్నారు.. అది ఎప్పటి సందర్భం?

ఇదిగో ఇందుకే జస్టిస్ శ్రీకృష్ణ కమిషన్ రిపోర్టు పెట్టారు కదా. అప్పుడు నన్ను ఆ జిల్లా నుంచి ట్రాన్స్‌ఫర్ చేస్తాం అని బెదిరించారు కూడా.

పొలిటికల్ సైడ్ నుంచా.. పొలిటీషియన్స్ నుంచా?

అది ఇప్పుడు ఎందుకు? కానీ.. అయితే నన్ను ఇంకా ఏమీ చేయలేదు. కానీ చేస్తామని.. ట్రాన్స్‌ఫర్ చేస్తామని బెదిరించారు. నేను జడ్జిగా వాళ్లకి లొంగకుండా పని చేసిన. జడ్జిగా ప్రమాణం చేసినప్పుడు ఎలాంటి భయం గానీ, పక్షపాతం గానీ లేకుండా ఉండాలని ఉంది. వ్యవసాయం చేసుకొని బతుకుతా అని చెప్పిన. కానీ లొంగను. సమ జస్టిస్ దేవేంద్రగుప్తా గారు అని చెప్పిన. ఈ కేసు సుప్రీంకోర్టులో ఉంది.

మీకంటూ ప్రత్యేకమైన ఇమేజ్ విలువలతో ఉంటారని, ఒత్తిళ్లకు తలొగ్గరని పేరుంది. ఇప్పుడు ఇలాంటి జస్టిస్‌తో మీ మీద మచ్చపడిందని భావిస్తున్నారా?

ఆ ఇక్కనైతే లేదు. మధ్యాహ్నం, ఈరోజు నేను రాసిన మెమో చూసిండా? 'లాస్ట్ వర్డ్ నెవర్ బై ఏ జడ్జ్ ఇంకా లేదు.. ఈ కమిషన్ ఉంటే ఉంటది.. లేకపోతే లేదు.

సుప్రీం తీర్పుపై మీ ఫైనల్ కామెంట్ ఏమిటి?

ఐయామ్ ఫీలింగ్ రిలీవ్డ్. కొంతమంది కొన్ని కామెంట్లు చేసినట్టు నాకు తెలిసింది. అయితే.. నేను తెలంగాణ మాత్రమే కాకుండా అందరి సుఖం కోరుకునే వాడిని. పొలిటికల్ ఎస్టాబ్లిష్‌మెంట్, జ్యుడీషియల్ ఎస్టాబ్లిష్‌మెంట్ రెండూ విలువలతో ఉండాలి. ఎన్విరాన్మెంట్ ఎట్లుండాలంటే.. కొంతమంది ఉండాలి. ఇప్పుడు ఆ వ్యవస్థలోని ఆ నిజాయితీకు బరువుల ఉండాలి. ప్రజాజీవితంలో ట్రాన్స్‌పరెన్సీ ఉండాలి. దట్ ఈజ్ ది బిగెస్ట్ సోర్స్. ఈ మీడియా సహాయం నిలబడ్డది. నేను ఆగిన. ఇంకా ఏమైనా జవాబులుంటే చెప్పాలి. నేను కేసు వేసినట్టు కాదు. ఈ సుప్రీంకోర్టులో నా కేసు పరిధిదని తెలిసింది. ఆనే జడ్జ్ ఐ స్టాండ్ బై.. ఐ ఫీల్ కాన్ఫిడెంట్ ఎబౌట్ ఇట్.. అండ్ ఐ వాంట్ టు బీ ఫ్రాంక్ విత్.. ఐ ఆల్రెడీ సెడ్ ఇట్ విత్ కండిషన్స్ ఆల్సో.

కేసీఆర్‌ను విచారణకు రాకముందే ఫ్యాక్ట్స్ ఎలా రివీల్ చేశారు?

నేను అన్నలు చేయలేదు. ఇది పారపాటు. అన్నీ రాదానిపై ఆలోచన. జస్టిస్ పినాకీ ఘోష్ కమిషన్ మా పై పొరలో వచ్చినవి. నేను ప్రతిరోజూ ప్రెస్ కాన్ఫరెన్స్ పెడుతుంటారు. ఈ రిపోర్టర్స్ వచ్చి నేను మీ కమిషన్‌లో ఏమైంది అని ఆడిగారు. వారికి కుడా అదే పాత సెప్టెంబర్, సీఎంలు వాంగ్మూలాలు తీసుకున్నాం. మేం ప్రెస్‌కాన్ఫరెన్స్ పెట్టకపోతే సరికాదని కొన్ని వార్తాపత్రికలు ఊహాజనితంగా రాసుకుంటూ పోయాయి. దీనికి అడ్డుకట్టవేసేందుకు.. ఇప్పటిదాకా జరిగిన డెవలప్‌మెంట్ ఇదీ. పలానా వాళ్లు ఇచ్చిన జవాబులివీ. మేం పలానా వద్దకు పోయి చూసినం.. అని చెప్పాను. తప్పా ఎలాంటి అభిప్రాయాలను రాలేదు. కేసీఆర్‌ను రాకముందే ఎట్లా చెప్తారు.

వేదిక

'వేదిక' పేజీ కోసం సమకాలీన అంశాలపై వ్యాసాలను
ఈ చిరునామాకు పంపించండి. మీ వ్యాసం 700 పదాలకు మించకుండా ఉండాలి.
చిరునామా: 8-2-603, 1/7,8,9 కృష్ణాపురం, రోడ్ నం.10, బంజారాహిల్స్, హైదరాబాద్-500034.
e-mail: editpage@ntnews.com

నమస్తే తెలంగాణ

ఎగవేతల రుణమాఫీ

అరచేతిలో వైకుంఠం చూపి ప్రజలను ఆగమాగం చేసి గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఓడమల్లయ్య సామెతను పదే పదే గుర్తు చేస్తున్నది. గ్యారంటీల పేరుతో అన్నివర్గాలకు అరచేతిలో [illegible] చూపిస్తున్నది. ఈ ధోరణి అన్ని వర్గాల కన్నా ఎక్కువగా రైతాంగాన్ని దెబ్బతీస్తున్నది. 'అందరికీ అన్ని' అని ఊదరించి ఇప్పుడు నింపాదిగా 'కొందరికే కొన్ని' అంటూ కొర్రీల మీద కొర్రీలు పెడుతున్నది. తాజాగా రుణమాఫీపై జారీచేసిన మార్గదర్శకాలే ఇందుకు ఒక ఉదాహరణ. ఈ మార్గదర్శకాలు దారి చూపేందుకు కాదు, అర్హులను దారిని మూసేందుకు ఉద్దేశించినవి. వీటి వెనుక ఎంతమందికి ఎగ్గొట్టాలా? అనే ఆలోచన తప్ప మరేమీ లేదని స్పష్టమవుతుంది. రేషన్‌కార్డు (ఆహార భద్రత కార్డు) ఆధారంగా 'కుటుంబం' గుర్తింపు అంటే ఎంతమంది ఎగిరిపోతారో ఊహించవచ్చు. కుటుంబంలో ఎందరు రైతులున్నా అందరికీ కలిపి మాఫీ పరిమితి రెండు లక్షలే. కొన్నేండ్లుగా కొత్త రేషన్‌కార్డులే లేవన్న సంగతి ప్రభుత్వానికి తెలియదా? రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన వివరణ విచిత్రంగా ఉంది. కుటుంబాన్ని గుర్తించేందుకు మాత్రమే రేషన్‌కార్డు, మాఫీ మాత్రం పాస్‌బుక్ ఆధారంగానే జరుగుతుందని అంటున్నారు. అంటే కార్డు పేరిట వడపోతలుండవని ఆయన అనడం లేదనేది గమనించాలి.

ఇక పీఎం కిసాన్ నిబంధనల వర్తింపు మరో వడపోత. అంటే ప్రస్తుత, మాజీ ప్రభుత్వ ఉద్యోగులకు రుణమాఫీ వాటెక్కే. ఆదాయ పన్ను చెల్లింపుదారులు, వైద్యులు, న్యాయవాదులు, ఇంజినీర్లకూ వర్తించదు. బ్యాంకుల నుంచి 29 అంశాలపై వివరాలు సేకరిస్తున్నారంటేనే తెలుస్తుంది.. ఎన్నిరకాలుగా కోతలు పెడుతున్నారో! ఇట్టి చట్టాంటి నిబంధనలను ఒకదానివెంట మరొకటి పెడుతుంటూ పోతే చివరకు ఏమీ మిగలదని అర్థమవుతూనే ఉంది. సగం మందికైనా రుణమాఫీ దక్కుతుందా అనేది సందేహమే. అర్హుదిరలకు లబ్ధి చేకూరకుండా చేసేందుకే మార్గదర్శకాలను విడుదల చేశారని తెలుసుకునేందుకు పెద్దగా ఆలోచించాల్సిన అవసరం లేదు. రేపుమాపని వాయిదాల మీద వాయిదాలు పెట్టే బాపతుకుల వల్లగా చెప్పినట్టు ఇప్పుడు అడ్డగోలు నిబంధనలతో అమలు చేస్తున్నారు.

స్వరాష్ట్ర సాధన తర్వాత తొమ్మిదున్నరేండ్ల పాటు పచ్చగా కళకళలాడిన సాగు నేడు విషమ పరిస్థితిలో కూరుకుపోతున్నది. రైతుల పట్ల కాంగ్రెస్ కక్ష సాధింపు ధోరణికి పాల్పడుతున్నది. వ్యవసాయాన్ని అష్టదిగ్బంధనంలో పెడుతున్నది. ఎన్నో కడగండ్లను ఓర్చి సాగుచేసే అన్నదాతకు ప్రతిఫలంగా సమర్పించుకోవాల్సిన రుణమాఫీతో కాంగ్రెస్ చెలగాటమాడుతున్నది. మరోవైపు కరెంటుకు, సాగునీటికి యాతన తప్పడం లేదు. విత్తనాలు, ఎరువుల కోసం బారులుతీరి నిలబడాల్సిన పరిస్థితి మళ్లీ వచ్చి పడింది. పండించిన పంట చివరి గింజదాకా కొంటారన్న భరోసా లేదు. అన్ని పంటలకూ బోనస్ అన్నవారు ఇప్పుడు ఆ ఊసెత్తడం లేదు. అందుకే మోసపోయి గోసపడుతున్నాం అని రైతులు వాపోతున్నారు. పంటకు ముందు ఠంచనుగా ఖాతాల్లో పడాల్సిన రైతుబంధు కోతలైన తర్వాత కూడా అందడం లేదు. రైతుబంధు మొత్తాన్ని పెంచుతామని ఇచ్చిన హామీకి ఇంతవరకు అతీగతీ లేదు. పైగా అడ్డగోలు కొర్రీలు వేయాలని సన్నాహాలు చేస్తున్నది. ప్రతిస్థితిలా పంటసాయం. అంటే రైతుల రోసా అందించాల్సిందేనని, లేదంటే వేల ఎకరాలు పడావు పడతాయని వరంగల్ మహిళా రైతు రమాదేవి చేసిన హెచ్చరికను ప్రభుత్వం చెవికెక్కించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. లేదంటే ఆహార ఉత్పత్తిలో అగ్రగామిగా నిలిచిన తెలంగాణ అధఃపాతాళానికి పడిపోవడం ఖాయం. ఇందుకు బాధ్యత వహించాల్సింది కాంగ్రెస్ ప్రభుత్వమే!

సైనికులు మరణిస్తున్నా పట్టించుకోరా?



దేశ సరిహద్దుల్లో నిత్యం మన సైనికులు మరణిస్తున్నారు. గత ఆరేండ్లుగా జమ్ముకశ్మీర్‌ను పాలిస్తున్న కేంద్రప్రభుత్వం ఏం చేస్తున్నది. కనీసం దర్యాప్తు కూడా చేయడం లేదు. పైగా అందుకు ఇక్కడి రాజకీయ పార్టీలే కారణమని ఆరోపణలు చేస్తూ.. అమాయక ప్రజలు, జర్నలిస్టులను జైలులో వేస్తున్నది.

- మెహబూబా ముఫ్తీ,
జమ్ముకశ్మీర్ మాజీ ముఖ్యమంత్రి

జీవాత్మలు-ప్రేతాత్మలు



డాక్టర్ చెన్నమనేని హన్మంతరావు
98490 18120



మహా మనిషి వహించిన ఒక జీవాత్ముడు మొన్న హైదరాబాద్ వచ్చి వెళ్లాడు. ఎందుకు వచ్చి వెళ్లాడో, అంతరార్థం ఏమిటో తెలియదు. ఊరికే రాడు కదా మహాత్ముడు. ఆ ఆత్మకు తెలంగాణ, ఆంధ్రలు రెండు కండ్లట. నిజమే ఒకటి కీలకన్ను, వేరొకటి వేడి నీటి కన్ను. ఆ ఆత్మ తెలంగాణపై శీతకన్నేసి ఉంటుంది. వేరొక కన్నుతో ఉద్యమ అనుయాయులతో వేడి నీడిం చిమ్ముతూనే ఉంటుంది. ఆ కళ్ల ఎంత పవర్‌ఫుల్ అంటే పిల్లలిచ్చినా చాలు, కూడా అధఃపాతాళ లోకాలకు తొక్కేశారు చూపు కలది.

[illegible]

కానీ, బిడ్డల్లారా! బల్లలుండగానే పండుగ కాదు. తెలంగాణ ఎప్పటికీ ఉద్యమాలు చేసే గడ్డనే! ఒక్కసారి గాలి వీస్తే ఊటలు లేదపోవు నివ్వు కణం బయటికి వచ్చి ముప్పుతిప్పలు పెడతాయి, తీయనుకు మాత్రి మనిషే చాలు.

వాదులు చేసే అభివృద్ధి చూశారు, చూస్తున్నారు, అనుభవిస్తున్నారు. ఏమరుపాటున ఉంటే మరో సారి నీళ్లు, నిధులు, నియామకాలు ఉఫ్‌కాక! అన్న మాయమవుతాయి.

అప్పటికి మాలాంటి వృద్ధులు ఉండకపోవచ్చు. కానీ, ఏమైనా జరిగితే మా ఆత్మలు ఘోషిస్తాయి. అలా జరగకుండా జాగ్రత్తపడండి. అప్రమత్తంగా ఉండండి. అన్యాయం జరిగితే వెంటనే సమరం కోసం వేచి చూస్తూ ఉండండి.

రుణమాఫీకి రేషన్‌కార్డు పీటముడి

2 లక్షల రూపాయల దాకా ఉన్న రైతుల పంట రుణాలను ఆగస్టు 15లోగా మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పార్లమెంట్ ఎన్నికల వేళ పదే పదే ప్రకటించారు. కానీ, ఆచరణకు వచ్చేసరికి ఆయన మాటలకు, చేతలకు పొంతనే లేదు. ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన మార్గదర్శకాల జీవో నెం.567 ద్వారా ఈ విషయం స్పష్టమవుతున్నది. రైతులందరికీ, వారి పేరిట బ్యాంకు ఖాతాల్లో ఉన్న రుణం ప్రకారం మాఫీ వర్తిస్తుందని చెప్పిన హామీకి ఇప్పుడు 'కుటుంబం' అనే మాట అడ్డు తగులుతున్నది. వ్యవసాయ భూమి ఉన్నవారికి పట్టా పాస్‌బుక్ ఆధారంగా బ్యాంకు పంట రుణాలను మంజూరు చేస్తుంది. ఒక్క కుటుంబంలో ముగ్గురి పేరిట భూమి ఉంటే బ్యాంకు ఆ ముగ్గురికి విడివిడిగా రుణం ఇస్తుంది. పంట రుణానికి, కుటుంబానికి, కుటుంబంలో ఉన్న సభ్యుల సంఖ్యకు అసలు ఎలాంటి సంబంధం లేదు.




బి.నర్సన్
94401 28169



రుణమాఫీ కోసం రైతు కుటుంబాన్ని గుర్తించేందుకు రేషన్ కార్డు ప్రామాణికమని ప్రభుత్వ ఉత్తర్వుల్లో ఉంది. [illegible]

[illegible]



కలిసిరాని కాలం

కడుపు మండుతుంది
తెలంగాణ అభిమానం నిలబడనిస్తలేదు
నక్కసిగ్గుపడే 'నాగా' కుక్షుల సిగ్గుగాలు
అరాచకాన్ని అడ్డుకుంటే అరదండాలు
మేధావుల తలలు తాకేలు దివ్వెలతో
జయశంకర్ సార్ అన్నది నిజమైంది
ప్రాంత తోలు లేని వారంతా
కొమ్ము విరుచుకుని తిరుగుతున్నరు
తెలంగాణ వీరులు అమరత్వంతో
అలుముకొస్తూ మూగగా రోదిస్తున్నరు
పదేళ్ల స్వరాష్ట్రంలో చూసిన స్వర్గం
కలలాగా టక్కున మాయమైంది
పాలకుల ఎండిన గుండెలు మండుతున్నై
పదవులు పొందిన మాటలు పదవులకై
పడుపు పొయ్యేట్లు పడుగు తీస్తుంటే
నమ్మి ఓట్లేసిన జనం చేష్టలుడిగి చూస్తుంటే
పెరుగుట విరుగుట కొరకే
ఎప్పుడైన ఏదైనా ముగిసిపోక తప్పదు
కాలం ఒకటున్నది లెక్క చూడక ఉండదు



భోజన్నగారి అనసూయ

చార్‌ధామ్ నుంచి చార్ దామ్ దాకా!



ప్రియదర్శిని పటేల్

చార్‌ధామ్ యాత్ర ఒకప్పుడు తీర్థయాత్ర. కానీ, ఇప్పుడు అది 'ఆధ్యాత్మిక' పర్యాటకం. ఈ ఏడాది మే లో మొదటి 20 రోజుల్లోనే చార్‌ధామ్‌ను 14 లక్షల మంది పర్యాటకులు సందర్శించారు. ఉత్తరాఖండ్ ప్రభుత్వం కేదార్‌నాథ్‌కు రోజుకు 18,000 మంది, గంగోత్రికి 11,000, బద్రీనాథ్‌కి 20,000, యమునోత్రికి 9,000 మంది పర్యాటకులను పరిమితం చేసింది. 2022లో పోలిస్తే ఇది సుమారు 50 శాతం ఎక్కువ. దీనర్థం ఏమిటంటే.. ప్రతి భక్తుడికి అసలైన దర్శనం ఐదు సెకన్ల కంటే ఎక్కువ ఉండదని. ఆది కూడా పోలీసులు గెంటివేసేవరకే.

ఈ సందడికి తగినట్లుగానే మన దేవతలు కూడా ఓవర్ టైం పనిచేయాల్సి వస్తున్నది. ఇంతేకాదు, వారి మధ్యాహ్న భోజనం, విశ్రాంతి సమయాలు తగ్గిపోయాయి. ఆన్‌లైన్ పూజలు రాత్రంతా కొనసాగుతూనే ఉంటాయి. ఎక్కడా ఎవరైనా ఆనేది లేకుండా తెల్లవారుజాము దర్శనంతో మరో రోజు ప్రారంభమవుతుంది. మన ఆధ్యాత్మికత ఎంత లోతుల్లోకి వెళ్లిపోయిందో చెప్పేందుకు ఈ భద్రాగాహిత్యమే నిదర్శనం.

మన దేవతలు సజీవ రూపాలా లేక రాళ్లా? ప్రాణ ప్రతిష్ఠ మంత్రాలు ప్రవక్తాన్ని వాటిలోకి ఆవాహన చేస్తాయా, లేదా? కేదార్‌నాథ్ ఆలయ గోడలపై బంగారు రేకులకు బదులు లేత్తడి? ఇత్తడి పొయి కూడా ఉన్నదా?



అయోధ్యలో బాలరాముడి ప్రతిష్ఠాపన సమయంలో దాని ప్రభావం గురించి ఉదహరించాలు పుట్టాయి. చార్‌ధామ్‌లోని దేవతా విగ్రహాలు కొనసాగుతుండగా.. జ్యోతిర్లింగాలు, శక్తిపీఠాలు లాంటి వాటి ప్రాముఖ్యతా ఈ సాగదీతలో తగ్గిపోతున్నది. [illegible]

డీపీ)లో భాగంగా చేపట్టిన రోడ్డు విస్తరణకు దాన్ని బలి చేయాల్సి వచ్చింది.

[illegible]

దిక్కుకుపోయిన సిల్క్యారా సొరంగాన్ని నిర్మించిన ఇంజనీర్లు [illegible]

[illegible]

('ది వైర్' సౌజన్యంతో)



అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద విలేకరులతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి. చిత్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు కేటీఆర్, ప్రశాంత్‌రెడ్డి తదితరులు

ఓడిపోయినోళ్లను అసెంబ్లీలోకి రానిస్తరా?

- మరి ప్రభుత్వ కార్యక్రమాల్లో ఎలా అనుమతిస్తారు?
- ఎమ్మెల్యేల హక్కులను కాపాడాలి
- ప్రొటోకాల్ లేదు.. పైగా కేసులు
- స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న చోట అధికారులు ప్రొటోకాల్ పాటించడం లేదని, శాసనసభ్యుల హక్కులను పరిరక్షించాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రభుత్వ కార్యక్రమాలకు ఏ హోదాలో ఆహ్వానిస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు మంగళవారం అసెంబ్లీలో స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. తమ నియోజకవర్గాల్లో అధికారులు యథేచ్ఛగా ప్రొటోకాల్ ఉల్లంఘనలకు పాల్పడుతున్నారని, కల్యాణలక్ష్మి, బోనాల చెక్కులను ఎలాంటి హోదా లేనివాళ్లతో పంపిణీ చేస్తున్నారని, తమకు సమాచారం ఇవ్వకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని వెల్లడించారు. ఇలా అయితే ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులను అసెంబ్లీ సమావేశాలకు అనుమతించాలని స్పీకర్‌కు సూచించారు. లేకుంటే నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలకు ప్రొటోకాల్ పాటించేలా స్పష్టమైన ఆదేశాలు ఇవ్వాలని కోరారు. ఈ సందర్భంగా పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, మాణిక్‌రావు తదితరులు విడివిడిగా స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని అడిగితే ఎమ్మెల్యేలు కోవ లక్ష్మి, పాడి కౌశిక్‌రెడ్డిపై కేసులు పెట్టారని తెలిపారు. స్పీకర్‌ను కలిసిన అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద మాజీ మంత్రి పద్మారావు మాట్లాడుతూ.. ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థులు అధికారిక ఆహ్వానాలు, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారని తెలిపారు. ఇలాగే ప్రొటోకాల్ ఉల్లంఘనలు జరిగితే కోర్టులను ఆశ్రయిస్తామని ప్రకటించారు. సబితాఇంద్రారెడ్డి మాట్లాడుతూ ప్రతి నియోజకవర్గంలో ఓడిపోయిన కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థులకే ప్రభుత్వ అధికారులు ప్రాధాన్యం ఇస్తున్నారని మండిపడ్డారు. గెలిచిన ఎమ్మెల్యేల హక్కులను కాపాడాలని తాము స్పీకర్‌ను కోరామని చెప్పారు. సర్దుకుపోవాలని ఎమ్మెల్యేనే బెదిరిస్తారు అధికారులు, పోలీసులు చెప్పే పరిస్థితి తన నియోజకవర్గంలో వచ్చిందని.. ఇదేనా ప్రజాపాలన అంటే? అని ప్రశ్నించారు. ఇలా అయితే, సీఎం రేవంత్‌రెడ్డిపై ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థిని తమసభ్యున కూర్చోబెట్టుకోవాలని అన్నారు. అవసరమైతే చట్టాన్ని సవరించాలని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సునీతాలక్ష్మారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్ నాయకులు వచ్చి ఇష్టానుసారంగా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారని అన్నారు. స్పీకర్‌ను కలిసినవారిలో ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్‌కుమార్, చింత ప్రభాకర్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

ఫిరాయింపులపై చర్యలు తీసుకోవాల్సిందే

- సుప్రీంకోర్టు తీర్పునకు లోబడి 3 నెలల్లో చర్యలు తీసుకోవాలి
- మరో 9 మంది ఎమ్మెల్యేలపై స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు
- పార్టీ మారాలని డీఎస్పీలు మా ఎమ్మెల్యేలను బెదిరిస్తున్నారు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసింది. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కలిసి ఆయనింగ్‌లపై చర్యలు తీసుకోవాలని కోరింది. ఇప్పటికే ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌పై ఫిర్యాదు చేసిన బీఆర్ఎస్.. తాజాగా మరో 9 మందిపై ఫిర్యాదు చేసింది. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు తెల్లం వెంకట్రావు, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి, ప్రకాశ్‌గౌడ్, అరికెపూడి గాంధీ, గూడెం మహిపాల్‌రెడ్డికి టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పారు. వీరిపై అనర్హత వేటు వేయాలని బీఆర్ఎస్ ఇప్పటికే స్పీడ్ పోస్టు, ఈ మెయిల్, వాట్సాప్ ద్వారా స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అయినా మరోసారి స్వయంగా స్పీకర్‌ను కలిసి ఫిర్యాదు చేసింది. పార్టీ ఫిరాయించిన వారిపై 3 నెలల్లో చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు రాజ్యాంగ ధర్మాసనం తీర్పు చెప్పిందని స్పీకర్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు గుర్తుచేశారు. దానం నాగేందర్‌పై మార్చిలోనే ఫిర్యాదు చేసినా ఇంత వరకు చర్య తీసుకోలేదని గుర్తు చేశారు. ప్రజాస్వామ్యాన్ని, రాజ్యాంగాన్ని కాపాడాలని కోరారు. స్పీకర్‌గా తనకున్న అధికారాలను ఉపయోగించుకొని వారిపై అనర్హత వేటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం అసెంబ్లీ మీడియా పాయింట్‌లో కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ చేస్తున్న అన్యాయమైన, అక్రమ చేరికల అంశాన్ని స్పీకర్ దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం పార్టీ ఫిరాయింపుల అంశంలో 3 నెలల్లో స్పీకర్ నిర్ణయం తీసుకోవాలని ఉన్నదని.. ఇదే విషయాన్ని స్పీకర్‌కు గుర్తు చేశామని వెల్లడించారు. మణిపూర్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే పార్టీ మారిన సంఘటనలో సుప్రీంకోర్టు తీర్పు ఆధారంగా ఆయనపై అనర్హత వేటు వేశారని, స్పీకర్ కూడా సుప్రీంకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్ పరిధిలోనే ఉన్నారని తెలిపారు. లేదంటే పదవికి అగౌరవంగా ఉంటుందన్న విషయాన్ని తెలియజేశామని చెప్పారు. మణిపూర్ ఎమ్మెల్యే విషయంలో స్పీకర్ 3 నెలల్లో గా నిర్ణయం తీసుకోకపోతే సుప్రీం కోర్టు జోక్యం చేసుకొని వారంలోగా నిర్ణయం తీసుకోవాలని స్పీకర్‌ను కోరిందని గుర్తుచేశామని వివరించారు.

రాజ్యాంగాన్ని కాపాడాలని రాహుల్ పోజులు

ఓ పక్క రాజ్యాంగాన్ని కాపాడుతామని ఢిల్లీలో రాహుల్‌గాంధీ పోజులు కొడుతున్నారని, రాష్ట్రంలో అదే కాంగ్రెస్‌పార్టీ అదే రాజ్యాంగాన్ని తుంగలో తొక్కేలా వ్యవహరిస్తున్నదని కేటీఆర్ మండిపడ్డారు. దేశంలోని ఇతర ప్రాంతాల్లో పార్టీ ఫిరాయింపులపై గగ్గోలుపెట్టే రాహుల్‌గాంధీ.. తెలంగాణలో మాత్రం ఫిరాయింపులను ఎమ్మెల్యేలతో మరీ ప్రోత్సహిస్తున్నారని ధ్వజమెత్తారు. కర్ణాటకలో రూ.50 కోట్లు ఒక్కో కాంగ్రెస్ ఎమ్మెల్యేకు బీజేపీ కొనేందుకు ప్రయత్నిస్తున్నదని ఆ రాష్ట్ర సీఎం సిద్ధరామయ్య ఆరోపించారని, మరి తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలుకు ఎన్ని కోట్లు చేతులు మారుతున్నాయో పరిశీలించాలని స్పీకర్‌ను కోరినట్టు తెలిపారు. కాంగ్రెస్ అభ్యర్థులు పార్టీ మారబోమని గోవాలో రాహుల్‌గాంధీ శపథం చేయించిన సందర్భాన్ని కూడా గుర్తుచేశామని వివరించారు. స్పీకర్ స్వయంగా ఓ టీవీ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఒక పార్టీపై గెలిచిన అభ్యర్థులు ఇంకో పార్టీలోకి వెళ్లొద్దనే అంశాన్ని స్పష్టం చేశారని, ఆయన గొప్ప ఆలోచన విధానాన్ని అభినందిస్తున్నట్టు తెలిపామని వెల్లడించారు. ఇంటర్వ్యూలోనే కాకుండా తాము ఇచ్చిన ఫిర్యాదుపైనా చర్యలు తీసుకోవాలని కోరినట్టు చెప్పారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోతే సుప్రీంకోర్టు వెళ్తామని స్పష్టం చేశారు.

మా ఎమ్మెల్యేలకు ప్రాణభయం

రేవంత్‌రెడ్డి పాలనలో దుర్మార్గమైన పరిస్థితులు రాష్ట్రంలో నెలకొన్నాయని, పార్టీ మారని తమ పార్టీ ఇద్దరు ఎమ్మెల్యేలకు స్థానికంగా ఉండే ఇద్దరు డీఎస్పీలు ఫోన్ చేసి మీకు ప్రాణభయం ఉన్నదనే విషయాన్ని పరోక్షంగా హెచ్చరించారని కేటీఆర్ అన్నారు. ప్రాణగండం ఉందని పార్టీ మారేలా ఒత్తిడి తెస్తూ బెదిరిస్తున్నారని, మరి కొంతమంది ఎమ్మెల్యేల వ్యాపారాలపై దాడులు చేస్తామని హెచ్చరిస్తున్నారని ఆరోపించారు. తమ పార్టీ ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్‌రెడ్డి, మల్లారెడ్డి ఆస్తులు, భవనాలపై దాడులు చేస్తున్నారని మండిపడ్డారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా రియల్ ఎస్టేట్ వ్యాపారాలున్న ఎమ్మెల్యేలకు ఫోన్ చేసి బెదిరిస్తున్నారని వెల్లడించారు. స్పీకర్‌ను కలిసిన వారిలో మాజీమంత్రులు పద్మారావు, సునీతాలక్ష్మారెడ్డి, సబితాఇంద్రారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యేలు కేపీ వివేకానంద, కల్వకుంట్ల సంజయ్, చింత ప్రభాకర్, కాలేరు వెంకటేశ్, ముఠా గోపాల్, మాధవరం కృష్ణారావు, మర్రి రాజశేఖర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.





కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలపై చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు గడ్డం ప్రసాద్‌కు ఫిర్యాదు చేస్తున్న ఎమ్మెల్యేలు మర్రి రాజశేఖర్ రెడ్డి, మాధవరం కృష్ణారావు, ముఠా గోపాల్

ఫిరాయింపు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయండి

స్పీకర్‌ను కోరిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి

మల్కాజిగిరి, జూలై 16: బీఆర్ఎస్ టికెట్‌పై గెలిచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం అసెంబ్లీలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, హరీశ్‌రావు, ఇతర బీఆర్ఎస్ ఎమ్మెల్యేలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఉన్న అసెంబ్లీ పరిధిలో అభివృద్ధి ఆగిపోయిందని, దీనిపై ప్రశ్నిస్తే అది కారణంతో కేసులు పెడుతున్నారని ఆరోపించారు. అల్వాల్ సర్కిల్ కార్యాలయం ఎదుట నిరసన తెలిపితే కమిషనర్ కేసు పెట్టారని గుర్తు చేశారు. మాలాంటి కాంగ్రెస్‌నోళ్లు దాడికి యత్నించారని స్పీకర్‌కు ఫిర్యాదు చేశామని, దీనిపై చర్యలు తీసుకోవాలని స్పీకర్ మల్కాజిగిరి డీసీపీని ఆదేశించారని తెలిపారు.

ఎమ్మెల్సీ కవితకు అస్వస్థత

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఢిల్లీ మద్యం విధానం కేసుకు సంబంధించి జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అస్వస్థతకు గురైనట్టు సమాచారం. ఆమెను తీహార్ జైలు అధికారులు మంగళవారం ఢిల్లీలోని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ దవాఖానకు తరలించి ఆరోగ్యపరీక్షలు నిర్వహించినట్టు తెలిసింది. జ్వరంతోపాటు పలు సమస్యలను ఎదుర్కొంటున్నట్టు గుర్తించిన జైలు అధికారులు ఆమెను పరీక్షల నిమిత్తం దవాఖానకు తరలించారు. కవిత అస్వస్థత గురించి జైలు అధికారులు అధికారికంగా ఏమీ వెల్లడించలేదు. అయితే, ఈ విషయమై బుధవారం న్యాయస్థానానికి వివరాలు అందించే అవకాశం ఉన్నది.

సచివాలయంలో ఇంటర్నెట్ బంద్!

బిల్లులు చెల్లించక ఆగిన సరఫరా

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): సచివాలయంలో మంగళవారం రెండు గంటలపాటు ఇంటర్నెట్ సేవల్లో అంతరాయం ఏర్పడింది. సీఎం రేవంత్‌రెడ్డి కలెక్టర్లు, ఎస్పీలతో సమీక్ష నిర్వహిస్తున్న సమయంలోనే ఇలా జరుగడం గమనార్హం. నిపుణ అనే సంస్థ రాష్ట్ర ప్రభుత్వానికి ఇంటర్నెట్ ప్రొవైడర్‌గా ఉన్నది. సంస్థకు రూ.360 కోట్ల మేర పెండింగ్ బిల్లులు ఉన్నట్టు చెప్పుకుంటున్నారు. ప్రభుత్వానికి ఎన్నిసార్లు విజ్ఞప్తి చేసినా పట్టించుకోవడం లేదని, అందుకే రుణక్ ఇచ్చేందుకు కీలకమైన కలెక్టర్లు, ఎస్పీల కాన్ఫరెన్స్‌లో ఇలా రెండు గంటలపాటు సేవలు నిలిపివేసిందని గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఇల్లు కట్టాలంటే సగం భూమి ఇవ్వాల్సిందే

- కాంగ్రెస్ నాయకుల బెదిరింపు

ములుగు, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఆ జాగాలో ఇల్లు కట్టుకోవాలంటే సగం భూమి ఇవ్వాలని కాంగ్రెస్ నాయకులు ఓ కుటుంబాన్ని బెదిరిస్తున్న ఘటన ములుగు మండలం బండారుపల్లిలో జరిగింది. బాధిత దంపతులు లక్ష్మి పోశాలు-స్వరూప మంగళవారం 'నమస్తే తెలంగాణ'తో తమ గోడు వెళ్లబోసుకున్నారు. పోశాలు మాట్లాడుతూ, 1993లో అప్పటి ప్రభుత్వం తన తండ్రికి బండారుపల్లి శివారులో రెండు గుంటల భూమిని ఇంటి కోసం ఇచ్చిందని తెలిపారు. ఆ స్థలంలో ఇంటి నిర్మాణం చేస్తుండగా మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ నాయకులు లక్ష్మ అడ్డగారని ఆరోపించారు. ఇవ్వకపోవడంతో ఈ భూమి ప్రభుత్వానిదని బెదిరిస్తూ గుంట భూమి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారని వాపోయారు. సోమవారం రాత్రి ఇంటికి వచ్చి దాడికి యత్నించారని, తాను రాత్రి పనులకు వెళ్లడంతో ప్రాణం దక్కిందని తెలిపారు. పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్టు చెప్పారు. మాజీ ఉపసర్పంచ్‌ను వివరణ కోరగా.. పోశాలు ప్రభుత్వ భూమిలో ఇల్లు కడుతుండగా.. అది తనదని మరో వ్యక్తి వచ్చారని చెప్పారు. వారిద్దరూ గొడవపడి ఒకరిపైఒకరు ఫిర్యాదు చేసుకుంటూ తమపై ఆరోపణలు చేస్తున్నారని పేర్కొన్నారు.

ఢిల్లీకి తాకిన ఉద్యమ సెగ

- జంతర్‌మంతర్ వద్ద నిరుద్యోగుల ధర్నా
- ఉద్యోగాల భర్తీ కోసం మిన్నంటిన నిరసన
- 'రేవంత్ హటావో.. తెలంగాణ బచావో' నినాదాలు
- రాహుల్‌గాంధీ ఇంటి ముట్టడికి సన్నాహాలు
- డిమాండ్లు నెరవేరేదాకా ఢిల్లీలోనే పోరాటం



ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేస్తున్న నిరుద్యోగ జేఏసీ నేతలు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో ఎగిసిన నిరుద్యోగ ఉద్యమ సెగ ఢిల్లీని తాకింది. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీల మేరకు ఉద్యోగాలు భర్తీ చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ నిరుద్యోగ జేఏసీ నేత మోతీలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద మంగళవారం జరిగిన ధర్నా హోరెత్తింది. గ్రూప్-1లో 1:100 నిష్పత్తి, మెగా డీఎస్సీ విడుదల, గ్రూప్ 2, 3లో పోస్టుల పెంపుపై కాంగ్రెస్ మాటతప్పిందని నిరుద్యోగులు ఆగ్రహం వ్యక్తంచేశారు. ఈ నెల 18 నుంచి ప్రారంభమయ్యే డీఎస్సీ పరీక్షలు రద్దు చేయాలని ప్లకార్డులు పట్టుకొని గొంతెత్తారు. రాష్ట్రంలో నమ్మి కాంగ్రెస్‌ను గెలిపిస్తే తమను నిండా ముంచిందని నిప్పులుచెరిగారు. 'రేవంత్‌రెడ్డి హటావో.. తెలంగాణ బచావో' అని పెద్దపెట్టున నినదించారు. ధర్నాలో నిరుద్యోగులు రమేశ్, బాలరాజు, ప్రకాశ్, అనిత, మోహన్, గోపి, అనిల్, శోభన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తాం..

తమ డిమాండ్లపై కాంగ్రెస్ ప్రభుత్వం దిగిరాకుంటే రాహుల్‌గాంధీ ఇంటిని ముట్టడిస్తామని నిరుద్యోగ జేఏసీ చైర్మన్ మోతీలాల్ నాయక్ తెలిపారు. సమస్యలు పరిష్కారమయ్యేదాకా ఢిల్లీలోనే ఉండి పోరాటం చేద్దామని నిరుద్యోగులకు పిలుపునిచ్చారు. ఎన్నికల సందర్భంగా రాహుల్‌గాంధీ అశోక్‌నగర్‌కు వచ్చి ఏటా 2 లక్షల ఉద్యోగాలు, జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. డిమాండ్లు నెరవేరేదాకా ఢిల్లీని వీడేది లేదని, ఆందోళన విరమించే ప్రసక్తే లేదని స్పష్టంచేశారు.

ఇవీ డిమాండ్లు

- 18 నుంచి ప్రారంభమయ్యే డీఎస్సీ-2024 పరీక్షలు వెంటనే రద్దు చేయాలి
- గ్రూప్-2లో 2000 పోస్టులు పెంచాలి. ఆగస్టులో నిర్వహించే పరీక్షలు వాయిదా వేయాలి
- గ్రూప్-1 మెయిన్స్‌కు 1:100 నిష్పత్తి ప్రకారం అభ్యర్థులను ఎంపిక చేయాలి
- గ్రూప్-1 ప్రిలిమినరీ ఫలితాల జీవో 29ను రద్దు చేయాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మహిళా అభ్యర్థులను రిజర్వేషన్ల ప్రకారం మెయిన్స్‌కు ఎంపిక చేయాలి
- గురుకుల పోస్టుల భర్తీలో రిలింక్విష్‌మెంట్ అమలు చేయాలి
- పోలీసు ఉద్యోగాల జీవో 46ను వెంటనే రద్దు చేయాలి

పూరీ జగన్నాథ్.. మళ్లీ అదే పైత్యం

> మొదటిపేజీ తరువాయి...


అన్యాయంగా ప్రదర్శించారు పూరీ జగన్నాథ్. తెలంగాణ వ్యాప్తంగా ఈ సినిమాపై నిరసనలు వెల్లువెత్తడంతో చాలా కేంద్రాల్లో ప్రదర్శన నిలిచిపోయింది. ప్రేక్షకులు నిర్ద్వంద్వంగా తిరస్కరించడంతో సినిమా డిజాస్టర్‌గా మిగిలిపోయింది. ఇప్పుడు తెలంగాణ ఆవిర్భవించి ప్రగతికి చిరునామాగా మారినా పూరీ వైఖరిలో మార్పు రానట్టే కనిపిస్తున్నది. పలు సందర్భంలో తెలంగాణతనాన్ని కించపరిచేలా, హేళన చేసేలా తన చిత్రాల్లో చూపిన పూరీ, తాజాగా 'డబుల్ ఇస్మార్ట్'తో మరోసారి తన పైత్యాన్ని చాటుకున్నారు. ఈ సినిమాలోని 'మార్ ముంత చోడ్ చింత..' అనే పాటను మంగళవారం విడుదల చేయగా అది విన్న తెలంగాణ ప్రజలు, కేసీఆర్ అభిమానులు భగ్గుమంటున్నారు. పార్టీ సాంగ్ పేరిట విడుదల చేసిన ఈ 'కల్లు కంపౌండ్' పాటలో హీరో, హీరోయిన్ రామ్, కావ్యా థాపర్ కల్లు బాటిళ్లు పట్టుకొని చిందేస్తుంటారు. ఓ దర్శకుడిగా తన అభిమాలిదరితో ఏ చెత్తను తెరకెక్కించినా అభ్యంతరం లేదు. కానీ, కొన్ని కోట్ల మంది అభిమాన నాయకుడు, తెలంగాణ సాధకుడు, పదేండ్లు ఓ రాష్ట్రాన్ని పాలించిన నేత, ఎంతోమంది రాజకీయనేతలకు స్ఫూర్తిగా నిలిచే కేసీఆర్ మాటలను ఈ పాటలో వాడి ఆయన స్థాయిని తగ్గించే ప్రయత్నం చేశాడు పూరీ జగన్నాథ్. తెలంగాణ అనగానే మందుకొట్టుడే అనే పిచ్చి భావన కలిగించేలా చిత్రీకరించిన ఈ పాటలో మీడియా సమావేశంలో కేసీఆర్ మాట్లాడిన 'ఏం జేద్దామంటవ్ మరి..' అనే మాటను వాడి తన వక్రబుద్ధిని చాటుకున్నారు. పాట విడుదలైన కొన్ని గంటల్లోనే సోషల్ మీడియా వేదికగా తెలంగాణవాదులు తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేస్తూ పూరీపై మండిపడుతున్నారు.

పాట బాధ్యత పూరీదే

ఈ పాటలో కేసీఆర్ 'హుక్‌లైన్'ను దురుద్దేశపూర్వకంగానే పెట్టారనే వాదనలు వినిపిస్తున్నాయి. ఈ పాటను స్వరపరిచింది మణిశర్మ కాగా, రాసింది కాసర్ల శ్యామ్. సినిమా పాటల విషయంలో దర్శకుడిదే అంతిమ నిర్ణయం ఉంటుంది. డైరెక్టర్ ఓకే చేసిన తర్వాతే పాటను విడుదల చేస్తారు. సాధారణంగా మ్యూజిక్ సిట్టింగ్స్‌లో దర్శకుడు, సంగీత దర్శకుడు, గీతరచయిత పాలుపంచుకుంటారు. దర్శకుడి సూచనల మేరకే మ్యూజిక్ డైరెక్టర్, లిరిక్ రైటర్ పాటలో మార్పులు చేస్తారు. అంటే ఈ పాటలోని హుక్‌లైన్‌ను పూరీ నిర్ణయం మేరకే పెట్టారని భావిస్తున్నారు. మరోవైపు గీత రచయిత కాసర్ల శ్యామ్‌పైనా సోషల్‌మీడియాలో విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ ప్రాంతం వాడై ఉండి అలాంటి హుక్‌లైన్‌ను ఎందుకు రాయాల్సి వచ్చిందని ప్రశ్నిస్తున్నారు. కాసర్ల శ్యామ్‌తోపాటు గాయకుడు రాహుల్ సిప్లిగంజ్ కూడా తెలంగాణవాడే కావడాన్ని తెలంగాణవాదులు, ఇక్కడి సంగీత ప్రియులు జీర్ణించుకోలేకపోతున్నారు. సోషల్‌మీడియాలో మ్యూజింగ్స్ పేరుతో పలు సామాజిక అంశాలపై నీతులు వల్లించే దర్శకుడు పూరీ జగన్నాథ్ ఇలాంటి చవకబారు పాటలో ఒక మాజీ ముఖ్యమంత్రి మాటలు ఎలా పెట్టారని ప్రశ్నిస్తున్నారు. పాటలో కేసీఆర్ మాటలను వెంటనే తొలగించి దర్శకుడు పూరీ జగన్నాథ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఏర్పాటు తర్వాత ఇక్కడి సినిమా స్వరూపమే మారిపోయింది. తెలంగాణ మట్టి కథలు వెండితెర దృశ్యమానమవుతున్నాయి. తెలంగాణ భాష, యాసలతో రూపొందించే చిత్రాలకు ప్రేక్షకులు బ్రహ్మరథం పడుతున్నారు. పదేండ్లలో ఎందరో ప్రతిభావంతులైన సాంకేతిక నిపుణులు తెలంగాణ నుంచి వెలుగులోకి వచ్చారు. ఈ తరుణంలో తెలంగాణ అస్తిత్వాన్ని కించపరిచే దర్శకులు మళ్లీ సినీరంగంలో విభజనకు దారితీసే పరిస్థితులను సృష్టిస్తారని పలువురు అభిప్రాయపడుతున్నారు.

నిన్న ఎలుక.. నేడు పిల్లి

- పెరుగు తాగిన మార్జాలం
- జేఎన్టీయూహెచ్ మెస్‌లో ఘటన
- హాస్టల్ దుస్థితిపై 'ఎక్స్'లో విద్యార్థుల పోస్ట్
- 'ఎలుక కోసం పిల్లి' అంటూ కేటీఆర్ ట్వీట్
- స్పందించిన ఫుడ్‌సేఫ్టీ అధికారులు
- హుటాహుటిన హాస్టల్ తనిఖీ



జేఎన్టీయూహెచ్ వర్సిటీ మంజీరా హాస్టల్‌లో... ఆహారం గిన్నెలపై పిల్లి

కేపీహెచ్‌బీ కాలనీ, జూలై 16 : జేఎన్టీయూహెచ్ వర్సిటీలోని మంజీరా హాస్టల్ వంటశాలలో పాత్రలపై ఓ పిల్లి కూర్చొని పెరుగు తాగిన వీడియో సోషల్ మీడియాలో మంగళవారం చక్కర్లు కొట్టింది. ఈ ఘటనను 'ఎక్స్'లో గమనించిన మాజీ మంత్రి కేటీఆర్ స్పందించి 'వర్సిటీ హాస్టల్స్‌లో ఎలుక కోసం పిల్లి వెదుకుతున్నది' అని ట్వీట్ చేశారు. దీంతో ఇన్నాళ్లు వర్సిటీ హాస్టల్స్ విద్యార్థుల ఫిర్యాదులను పట్టించుకోని జీహెచ్ఎంసీ ఫుడ్‌సేఫ్టీ అధికారులు, హాస్టల్ అధికారులు హడావుడి చేశారు. మంగళవారం సాయంత్రం ఫుడ్‌సేఫ్టీ అధికారులు హాస్టల్స్‌లో పర్యటించి ఆహార నాణ్యత, వంటశాల పరిసరాలను పరిశీలించారు. విద్యార్థులకు శుచికరమైన ఆహారాన్ని అందించేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు.

చట్నీలో ఎలుకతో చర్చనీయాంశం

ఇటీవల జేఎన్టీయూహెచ్ సుల్తాన్‌పూర్ బ్రాంచ్ హాస్టల్‌లో చట్నీలో ఎలుక పడింది. అందులోంచి తప్పించుకునేందుకు ప్రయత్నిస్తుండగా విద్యార్థులు గమనించి వీడియో తీసి వర్సిటీ హాస్టళ్ల దుస్థితిని బయటి ప్రపంచానికి చూపించారు. ఈ ఘటనతో వర్సిటీ హాస్టళ్లలోని శుచిశుభ్రత చర్చనీయాంశమైంది. జేఎన్టీయూహెచ్ హాస్టళ్లలో నాసిరకం ఆహారాన్ని అందిస్తున్నారని, వంటశాలలు పరిశుభ్రంగా లేవని, వంటవారు పరిశుభ్రతను పాటించడం లేదని, ఆహారంలో పురుగులు వస్తున్నాయని విద్యార్థులు పలుమార్లు ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేశారు. స్పందన లేకపోవడంతో హాస్టల్ బయట బైఠాయించి నిరసన కూడా తెలిపారు. విద్యార్థుల ఆందోళనలు తీవ్రతరం కావడంతో వర్సిటీ రిజిస్ట్రార్, కళాశాల ప్రిన్సిపాల్, హాస్టల్ అధికారులంతా కలిసి హాస్టళ్లలో పర్యటించి విద్యార్థులను కలిసి సమస్యలు తెలుసుకున్నారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉండుకోవాలని, వంటలు చేస్తున్నప్పుడు గ్లౌజులు ఉపయోగించాలని, పురుగులు పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. కొన్ని రోజులకే వంటశాలలో పాత్రలపై పిల్లి దర్జాగా కూర్చొని పెరుగు తాగిన ఘటనతో కిందిస్థాయి సిబ్బంది అధికారుల ఆదేశాలను ఏమాత్రం పాటించడం లేదని మరోసారి తేటతెల్లమైంది. తమ సమస్యపై వెంటనే స్పందించిన కేటీఆర్‌కు వర్సిటీ విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థులు తిన్న తరువాతనే జరిగింది..

ఈ విషయంపై వర్సిటీ మంజీరా హాస్టల్ వార్డెన్ దుర్గాకుమార్‌ను వివరణ కోరగా విద్యార్థులకు భోజనం అందించిన తర్వాతనే వంటశాలలో నిల్వ ఉంచిన ఆహార పదార్థాల గిన్నెపై పిల్లి కూర్చున్నదని చెప్పారు. పెరుగు మాత్రమే తాగడాన్ని గుర్తించి దాన్ని పారబోశామని చెప్పారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

19న చలో టీజీపీఎస్సీ

- గ్రూప్-2, 3 పోస్టుల పెంపు డిమాండ్
- సానుకూల నిర్ణయం రాకుంటే 'సత్యాగ్రహ దీక్ష'

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్రంలో ఉద్యోగాల కోసం నిరుద్యోగుల పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగా సోమవారం సచివాలయాన్ని ముట్టడించగా, మంగళవారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరుద్యోగులు ధర్నా చేశారు. కొనసాగింపుగా ఈ నెల 19న 'చలో టీజీపీఎస్సీ శాంతియుత సత్యాగ్రహ దీక్ష'కు అభ్యర్థులు పిలుపునిచ్చారు. గ్రూప్-2లో 2000, గ్రూప్-3లో 3000 పోస్టులు పెంచి, ఆగస్టులో నిర్వహించే గ్రూప్-2 పరీక్షలు డిసెంబర్‌కు వాయిదా వేయాలనే డిమాండ్‌తో దీక్షకు దిగుతున్నట్టు తెలిపారు. టీజీపీఎస్సీ నుంచి తమకు సానుకూలత రాకుంటే దీక్ష తప్పదని హెచ్చరించారు. ఈ క్రమంలో పోలీసులు తమను అడ్డు చేసినా ఎక్కడికక్కడే దీక్షలు చేస్తూ ఉండాలని నిర్ణయం తీసుకున్నట్టు చెప్పారు. దీక్షకు రాష్ట్రంలోని 33 జిల్లాల నుంచి నిరుద్యోగులు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని పిలుపునిచ్చారు.

డీఎస్సీపై హైకోర్టుకు

> మొదటిపేజీ తరువాయి...

ఆరోజు కేసును విచారించనుండటంతో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. పరీక్షలు వాయిదా వేయాలని పోరాటం చేస్తున్న, డీఎస్సీని వాయిదా వేయాలంటూ ఢిల్లీ జంతర్‌మంతర్‌లో మంగళవారం దీక్ష చేశారు.

రేపటి నుంచే పరీక్షలు

డీఎస్సీ పరీక్షలు గురువారం నుంచి ప్రారంభం కానున్నాయి. 18న ప్రారంభమై ఆగస్టు 5 వరకు జరుగుతాయి. ఉదయం, మధ్యాహ్నం రెండు సెషన్లలో పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి పాఠశాల విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు చేసింది. తొలిసారిగా ఈ పరీక్షలను ఆన్‌లైన్‌లో నిర్వహిస్తున్నారు. ప్రతిరోజు 26వేల మంది చొప్పున అభ్యర్థులకు పరీక్షలు నిర్వహిస్తారు. మొత్తంగా 2,79,956 మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. మొత్తం 11 జిల్లాల్లో 56 పరీక్షా కేంద్రాల్లో పరీక్షలు జరుగుతాయి. ఇప్పటి వరకు 2.2 లక్షల మంది హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకున్నారు.

దరఖాస్తుల వివరాలు

పోస్టు	దరఖాస్తులు
స్కూల్ అసిస్టెంట్	1,61,746
సెకండరీ గ్రేడ్ టీచర్	88,007
భాషా పండితులు	18,211
పీఈటీ	11,992
మొత్తం	2,79,956

పోస్టులు తక్కువ.. పోటీ ఎక్కువ

డీఎస్సీలో 11,062 పోస్టులను భర్తీ చేయనుండగా 2,629 స్కూల్ అసిస్టెంట్ పోస్టులున్నాయి. ఈ పోస్టులకు 1.61 లక్షల మంది దరఖాస్తు చేశారు. ఎస్జీటీ పోస్టులు 6,508 ఉండగా, 88వేల మంది పోటీపడుతున్నారు. 25వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తామని హామీనిచ్చిన కాంగ్రెస్ 11 వేలకే పరిమితం చేసింది. సిలబస్ అధికంగా ఉండటం, ప్రిపరేషన్‌కు సమయం సరిపోకపోవడంతో డీఎస్సీ వాయిదా వేయాలని కొంతకాలంగా అభ్యర్థులు పోరాడుతున్నారు.

సీఎం నిర్ణయంపై జూడాల ఆగ్రహం

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఆర్ఎంపీలు, పీఎంపీలకు శిక్షణ ఇచ్చి, సర్టిఫికెట్ ఇచ్చే అంశాన్ని అధ్యయనం చేయాలన్న సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయాన్ని జూనియర్ డాక్టర్స్ అసోసియేషన్ ఖండించింది. ఈ మేరకు మంగళవారం ప్రకటన విడుదల చేసింది. నేషనల్ మెడికల్ కమిషన్ ప్రకారం వారికి వైద్యం చేసే అర్హత లేదని పేర్కొన్నది. వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం ద్వారా ప్రజలకు సరైన వైద్యసేవలు అందవని ఆందోళన వ్యక్తం చేసింది. మెడికల్ కాలేజీల సంఖ్య పెరగడంతో ఎంబీబీఎస్‌ల సంఖ్య పెరిగిందని, వారిని సద్వినియోగం చేసుకొని గ్రామీణ వైద్యరంగాన్ని బలోపేతం చేయాలని సూచించింది.

ప్రాణం తీసిన మాంసం ముక్క

గొంతులో ఇరుక్కొని వ్యక్తి మృతి

నాగర్‌కర్నూల్, జూలై 16 : గొంతులో మాంసం ముక్క ఇరుక్కొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన నాగర్‌కర్నూల్ జిల్లాలో చోటుచేసుకున్నది. స్థానికుల కథనం మేరకు.. తెలకపల్లి మండల కేంద్రానికి చెందిన రాజు (38) దినసరి కూలీ. మంగళవారం మధ్యాహ్నం ఇంట్లో మాంసంతో భోజనం చేస్తుండగా ప్రమాదవశాత్తు గొంతులో ముక్క ఇరుక్కున్నది. దీంతో ఊపిరి ఆడకపోవడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు. కుటుంబ సభ్యులు నాగర్‌కర్నూల్ జనరల్ దవాఖానకు తరలించగా.. పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్టు నిర్ధారించారు. అతడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.



రాజు (ఫైల్)

లోకం పోకడ



నేను బతికేవున్నట్టు ఇకనైనా నమ్ముతారా? లేదా?

షరతులు ఎత్తేయాలి

> మొదటిపేజీ తరువాయి...

మాట తప్పారని విమర్శించారు. రాష్ట్రంలో రేవంత్ పాలన పోయి షరతుల పాలన వచ్చిందని ఎద్దేవా చేశారు. పీఎం కిసాన్ నిబంధనలు అమలు చేస్తే సగం మంది రైతులు రుణమాఫీకి దూరం అవుతారని ఆందోళన వ్యక్తంచేశారు. రుణమాఫీపై ప్రభుత్వ నిబంధనలు చూస్తే, రైతుల సంక్షేమం కంటే వడపోతపైనే ఎక్కువ దృష్టి పెట్టినట్టుగా ఉన్నదని మండిపడ్డారు. ఎన్నికల ముందు కుటుంబానికి ఒక్కరికే, రేషన్‌కార్డు ఉన్నవారికే రుణమాఫీ అని చెప్పి ఉంటే రైతులే తీర్పు చెప్పేవారని పేర్కొన్నారు. రుణమాఫీ చేయడానికి రైతా? కాదా? భూమి ఉన్నదా? లేదా? అనేది మాత్రమే చూడాలని డిమాండ్ చేశారు. రుణమాఫీ మార్గదర్శకాలు బంగారంపై అప్పులు ఇచ్చే వాటి కంటే దారుణంగా ఉన్నాయని మండిపడ్డారు. ఆధార్‌కార్డు, రేషన్‌కార్డు ప్రాతిపదికన రుణమాఫీ సరికాదని అభ్యంతరం వ్యక్తంచేశారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఎలాంటి షరతులు పెట్టలేదని, రూ.లక్ష రుణమాఫీ చేసిందని గుర్తుచేశారు.

రేషన్‌కార్డుతో కొట్లాట పెట్టిండ్రే

రేషన్‌కార్డుతో లింక్ పెట్టడం అంటే కుటుంబంలో కొట్లాట పెట్టడమేనని హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తంచేశారు. సంసారం వేరుపడ్డా రేషన్‌కార్డు ఒకటే ఉంటుందని, రేషన్‌కార్డులో విడిపోనంత మాత్రాన అప్పులు కాకుండా పోతాయా? అని ప్రశ్నించారు. తండ్రికి రుణమాఫీ చేస్తాం, కొడుకుకు చేయం అంటే వారి మధ్య కొట్లాట పెట్టినట్టేనని స్పష్టంచేశారు. ప్రజాపాలనలో రేషన్‌కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్నవారికి ఏడు నెలలైనా కార్డులు ఇవ్వలేదని గుర్తుచేశారు. కార్డు లేదని రుణమాఫీ చేయకపోవడం దగా చేయడం కాదా? అని నిలదీశారు.

పీఎం కిసాన్‌తో సగం మందికి కట్

పీఎం కిసాన్ డాటాను పరిగణనలోకి తీసుకోవడం అంటే సగానికి సగం రైతులకు రుణమాఫీ ఎగ్గొట్టినట్టేనని స్పష్టం చేశారు. రైతుబంధు కింద 68,99,079 మంది రైతులు లబ్ధి పొందితే, పీఎం కిసాన్ ద్వారా 30.36 లక్షల మందికే లబ్ధి కలుగుతున్నదని చెప్పారు. ఈ లెక్కన 39 లక్షల మందిని రుణమాఫీకి దూరం చేయడమేనని మండిపడ్డారు. రైతుబంధు కింద ఏడాదికి ఇచ్చింది రూ.15,248 కోట్లు అయితే, పీఎం కిసాన్ కింద ఇచ్చేది రూ.1,821 కోట్లు మాత్రమేనని తెలిపారు. ఇటు పీఎం ఇయ్యడు.. ఇటు సీఎం ఇయ్యడు, బడేభాయ్ బాటలో ఛోటే భాయ్ నడుస్తున్నాడని ఎద్దేవా చేశారు. ఐటీ కట్టే వారితోపాటు ఆర్టీసీ, సింగరేణి, నాలుగో తరగతి ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు కూడా పీఎం కిసాన్‌కు అనర్హులు అని, వీరందరూ రుణమాఫీకి అనర్హులా? అని నిలదీశారు. రూ.2 లక్షలకు పైగా రుణం తెచ్చుకున్న రైతులు, రూ.2 లక్షలకు పైబడిన మొత్తాన్ని చెల్లిస్తేనే రుణమాఫీ చేస్తామంటే, అది తీర్చడానికి మళ్లీ బయట రూ.3 వడ్డీకి అప్పు తెచ్చుకోవాల్సిన పరిస్థితి వస్తుందని ఆందోళన వ్యక్తంచేశారు. 'అప్పు కట్టేందుకు అప్పు తెచ్చుకో' అన్నట్టుగా ప్రభుత్వం తీరు ఉన్నదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే నీళ్లు లేక పంటలు పండలేదని, రైతుభరోసా ఇవ్వలేదని ఇలాంటి సమయంలో అప్పు కట్టు అనడం తీవ్రమైన అన్యాయమని ఆగ్రహం వ్యక్తంచేశారు. రుణమాఫీ పథకం స్వల్పకాలిక పంట రుణాలకు మాత్రమే వర్తిస్తుందనడం దారుణమని మండిపడ్డారు. దీర్ఘకాలిక పంటలకు లేదంటే బత్తాయి, మామిడి, ఆయిల్‌పాం లాంటి పంటలకు రుణమాఫీ వర్తించదని చెప్పారు. దీంతో రాష్ట్రంలో దాదాపు పది లక్షల ఎకరాలకు రుణమాఫీ లేనట్టేనని స్పష్టం చేశారు.

రీ షెడ్యూల్‌తో రైతులకు నష్టం

రీ షెడ్యూల్ చేసుకున్న వారికి రుణమాఫీ వర్తించదని చెప్పడం దారుణమని హరీశ్‌రావు మండిపడ్డారు. తీవ్రంగా రైతులు నష్టపోయినప్పుడు, కరువు పరిస్థితులు ఉన్నప్పుడు, వరదలు వచ్చి పంటలు కొట్టుకుపోయినప్పుడు రీ షెడ్యూల్ చేయాలని రైతులు అడుగకపోయినా ప్రభుత్వం, బ్యాంకులే రీ షెడ్యూల్ చేస్తాయని చెప్పారు. ప్రభుత్వం చేసిన పనికి రైతులకు ఎందుకు శిక్ష? అని ప్రశ్నించారు. అప్పులు కట్టిన వారికి మొండిచేయి చూపడం సరికాదని పేర్కొన్నారు. జేఎల్జీ, ఎస్‌హెచ్‌జీ, ఎఫ్‌పీవో వారికి రుణమాఫీ చేయం అన్నారని, ఈ గ్రూపుల్లో చిన్న రైతులు ఉంటారని, గ్రూపుగా ఏర్పడి పంటలు పండిస్తారని వివరించారు. రుణమాఫీకి స్టార్టింగ్ డేట్ ఉండదని, ఎండింగ్ డేట్ మాత్రమే ఉంటుందని, బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా అలాగే చేసిందని చెప్పారు. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం 2018 డిసెంబర్ 12 కంటే ముందు తీసుకున్న రుణాలకు వర్తించదు అని చెప్పడం అన్యాయమని పేర్కొన్నారు.

ఆ వడ్డీని ప్రభుత్వమే కట్టాలి

అసలు, వడ్డీ కలిపి రెండు లక్షలు మాఫీ చేస్తమన్నారని, కానీ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక డిసెంబర్ 9 నాడే మాఫీ చేస్తాం అన్నారని, డిసెంబర్ నుంచి మాఫీ అయ్యే వరకు పడిన వడ్డీ ఎవరు భరించాలని హరీశ్‌రావు ప్రశ్నించారు. రైతులు ఇచ్చే సమాచారానికి, తప్పులకు వారే బాధ్యులంటూ రైతులను బెదిరించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు. గతంలో సీఎం మాట్లాడుతూ.. రేషన్‌కార్డు ప్రామాణికం కాదు అన్నారని, నాలుగు రోజుల తర్వాత రేషన్‌కార్డే ప్రామాణికం అంటున్నారని మండిపడ్డారు. రుణమాఫీకి షరతులు పెట్టి, వ్యాపారంలో చేసినట్టుగా రైతుల పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు.

అవి అమలు చేస్తే రాజీనామాకు సిద్ధం

బాండ్ పేపర్ మీద రాసిచ్చిన ఆరు గ్యారెంటీలు, 13 హామీలు సహా ఆగస్టు 15లోగా రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని హరీశ్‌రావు మరోసారి స్పష్టం చేశారు. దానికి కట్టుబడి ఉన్నానని పేర్కొన్నారు. తనకు ఎమ్మెల్యే పదవి ముఖ్యం కాదని స్పష్టంచేశారు. కొండనాలుకకు మందేస్తే ఉన్న నాలుక పోయినట్టుగా పరిస్థితి తయారైందని, ఎకరాకు రూ.7,500 రైతుభరోసా, నాలుగు వేల పింఛన్ అమలు చేయకపోగా, రెండు వేల పింఛన్ కూడా ఇవ్వడం లేదని విమర్శించారు. మహిళలకు నెలకు రూ.2,500, పేదలకు డబుల్ బెడ్‌రూం ఇల్లు, విద్యార్థి భరోసా కార్డు ఇస్తే అప్పుడు తన పదవికి రాజీనామా చేస్తానని ప్రకటించారు. పదవిలో ఉన్నానని గొంతు చించుకొని మాట్లాడితే లాభం లేదని పరిహసించారు. ఎంతమందికి ఉచిత కరెంట్, గ్యాస్ ఇచ్చారని ప్రశ్నించారు. రాష్ట్రంలో రైతు ఆత్మహత్య లేని రోజు లేదని, 400 పైచిలుకు రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. ఆ వివరాలు పంపితే రైతులకు పరిహారం ఇస్తామని సీఎం అన్నారని, కానీ ఆ వివరాలు పంపితే ఎలాంటి స్పందన లేదని మండిపడ్డారు. ప్రభుత్వం రైతులకు భరోసా ఇవ్వడంలో విఫలమవుతున్నదని దుయ్యబట్టారు. సమావేశంలో మాజీ స్పీకర్ మధుసూదనాచారి, మాజీ మంత్రులు సునీతా లక్ష్మారెడ్డి, వేముల ప్రశాంత్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రకాశ్, సంజయ్‌కుమార్, వివేకానంద్ పాల్గొన్నారు.



పంట రుణాల మార్గదర్శకాలపై అసెంబ్లీ మీడియా హాల్లో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్‌రావు. చిత్రంలో ఎమ్మెల్యేలు సంజయ్, వేముల ప్రశాంత్‌రెడ్డి, సునీతాలక్ష్మారెడ్డి, వివేకానంద, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

పాస్‌బుక్‌నే ప్రామాణికంగా తీసుకోవాలి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రైతు రుణమాఫీకి పాస్‌బుక్‌నే ప్రామాణికంగా తీసుకోవాలని మాజీ మంత్రి హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఆరోగ్యశ్రీకి ఏ సూత్రాన్ని అయితే పాటిస్తున్నారో అదే సూత్రాన్ని రైతు రుణమాఫీకి వర్తింపచేయాలన్నారు. రేషన్‌కార్డుకు ఆరోగ్యశ్రీకి లింకు పెట్టొద్దని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులకు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో హరీశ్‌రావు ఎక్స్‌లో స్పందించారు. అదే విధానాన్ని రైతు రుణమాఫీకి పాటిస్తే బాగుంటుందని తెలిపారు.

58 లక్షల మందికి రుణమాఫీ చేశాం

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మొదటి విడతలో 35.31 లక్షల మంది రైతులకు రూ.16,144 కోట్లు, రెండో విడతలో 22.98 లక్షల మంది రైతులకు రూ.13 వేల కోట్లు చొప్పున మొత్తం రూ.29,144 కోట్లు రుణమాఫీ చేశామని హరీశ్‌రావు వివరించారు. ఇప్పుడు ఇన్ని నిబంధనలు పెట్టి రుణమాఫీ ఎగ్గొట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.

తప్పు రుద్దబోయి.. తానే తప్పుకుని

లేఖ ద్వారా సుప్రీంకోర్టుకు తెలిపిన జస్టిస్ నర్సింహారెడ్డి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): మాజీ సీఎం కేసీఆర్ హయాంలో జరిగిన విద్యుత్తు కొనుగోళ్లు, నూతన విద్యుదుత్పత్తి ప్లాంట్ల ఏర్పాటుపై దర్యాప్తునకు రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఏకసభ్య కమిషన్ చైర్మన్ పదవి నుంచి జస్టిస్ (రిటైర్డ్) ఎల్ నరసింహారెడ్డి తప్పుకున్నారు. తాను దర్యాప్తు చేసిన అంశాలలోని న్యాయాన్యాయాలను జస్టిస్ నరసింహారెడ్డి మీడియాకు వెల్లడించడాన్ని సుప్రీంకోర్టు మంగళవారం తప్పుబట్టింది. కమిషన్ చైర్మన్‌ను మార్చాలని, ఆయన స్థానంలో కొత్త చైర్మన్‌ను నియమించాలని ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. సోమవారంలోపు కొత్త చైర్మన్‌ను నియమిస్తామని ప్రభుత్వం తెలిపింది. ఈఆర్సీ ఆమోదించిన అంశాలపై ప్రభుత్వం విచారణ సంఘాన్ని నియమించడం చట్టవిరుద్ధమని, విచారణ సమయంలోనే జస్టిస్ నర్సింహారెడ్డి ప్రెస్‌మీట్ నిర్వహించారని, పక్షపాతంగా వ్యవహరించారని, విచారణ పూర్తికాక ముందే అనేక అంశాలను బహిర్గతం చేశారని ఆరోపిస్తూ మాజీ సీఎం కేసీఆర్ సుప్రీంకోర్టులో స్పెషల్ లీవ్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై ప్రధాన న్యాయమూర్తి డీవై చంద్రచూడ్, న్యాయమూర్తులు జస్టిస్ పార్దీవాలా, మనోజ్ మిశ్రాతో కూడిన ధర్మాసనం మంగళవారం విచారణ జరిపింది. ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ, సిద్ధార్థ్ లూథ్రా, కేసీఆర్ తరఫున సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ వాదనలు వినిపించారు. భోజన విరామానికి ముందు జరిగిన వాదనల అనంతరం ధర్మాసనం.. 'న్యాయం జరగడమే కాదు.. న్యాయం జరిగినట్టు కనిపించాలి కూడా. విచారణ కమిషన్‌గా చైర్మన్‌గా ఉన్న ఆయన (జస్టిస్ నరసింహారెడ్డి) తాను కొనుగోళ్ల అంశాలలోని న్యాయాన్యాయాలను ప్రెస్ కాన్ఫరెన్స్‌లో వెల్లడించారు. అందువల్ల దర్యాప్తు కమిషన్ చైర్మన్‌గా జస్టిస్ నరసింహారెడ్డి స్థానంలో మరొకరిని నియమించే అవకాశం మీకు (తెలంగాణ ప్రభుత్వానికి) కల్పిస్తున్నాం. ఆయన స్థానంలో మరొక జడ్జిని నియమించండి' అని ఆదేశించింది. అనంతరం భోజన విరామం తర్వాత విచారణ కొనసాగిస్తామని తెలిపింది. ఈ సమయంలోనే అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. విద్యుత్తు విచారణ సంఘం బాధ్యతల నుంచి తప్పుకుంటున్నట్టు ఓ న్యాయవాది ద్వారా జస్టిస్ నర్సింహారెడ్డి సుప్రీంకోర్టుకు లేఖను పంపించారు. దీంతో ఆయన స్థానంలో మరొకరి నియామకానికి అత్యున్నత న్యాయస్థానం సమయమివ్వగా, సోమవారం లోపు నూతన చైర్మన్‌ను నియమిస్తామని రాష్ట్ర ప్రభుత్వం తెలిపింది.

హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో సుప్రీంకు..

ఛత్తీస్‌గఢ్ నుంచి విద్యుత్తు కొనుగోళ్లు, యాదాద్రి, భద్రాద్రి థర్మల్ విద్యుత్తు కేంద్రాల నిర్మాణంపై రాష్ట్ర ప్రభుత్వం హైకోర్టు మాజీ చీఫ్ జస్టిస్ నర్సింహారెడ్డి నేతృత్వంలో విచారణ సంఘాన్ని ఏర్పాటు చేసింది. తమ ముందు హాజరు కావాలని ఆదేశిస్తూ జస్టిస్ నర్సింహారెడ్డి.. కేసీఆర్ సహా 28 మందికి లేఖలు రాశారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో జూలై 30 వరకు గడువు కావాలని కేసీఆర్ కోరారు. అయితే జూన్ 11న మీడియా సమావేశం నిర్వహించిన జస్టిస్ నర్సింహారెడ్డి వివరాలను వెల్లడించారు. జూన్ 15న కేసీఆర్ 12 పేజీల లేఖను విచారణ సంఘానికి పంపించారు. విద్యుత్తు కమిషన్ చట్టబద్ధం కాదని, నర్సింహారెడ్డి ఆ బాధ్యతల నుంచి స్వచ్ఛందంగా తప్పుకోవాలని డిమాండ్ చేశారు. ఆ తదనంతరం విచారణకు హాజరవ్వాలని కేసీఆర్‌కు విచారణ సంఘం మరో లేఖను పంపించింది. దీంతో కేసీఆర్ జూన్ 24న హైకోర్టును ఆశ్రయించారు. ఆ పిటిషన్‌ను ఈ నెల ఒకటిన హైకోర్టు కొట్టివేసింది. ఆ నిర్ణయాన్ని సవాలుచేస్తూ 10న సుప్రీంకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేయగా, మంగళవారం సుప్రీంకోర్టు విచారించింది. నర్సింహారెడ్డిని బాధ్యతల నుంచి తప్పుకోవాలని ఆదేశించింది.

తానే తప్పుకుని..

దర్యాప్తు చేపట్టిన జస్టిస్ నర్సింహారెడ్డి.. కేసీఆర్‌పై తప్పులు ఆపాదించబోయి.. చివరికి తానే తప్పుకునే స్థితిని తెచ్చుకున్నారు. విచారణ పూర్తి కాకుండానే బీఆర్ఎస్ సర్కారు అనేక తప్పులు చేసిందని ముందే ప్రకటించి ఉండాల్సింది కాదని సుప్రీంకోర్టు పేర్కొన్నది. ఈ తరుణంలో ఆయన పదవికి ఎసరు తెచ్చే పరిణామమే. రిటైర్డ్ కమిషన్ మీద ఏదైనా ఆదేశించిందని ఆరోపణలు వస్తే దానికి వివరణ ఇవ్వాల్సి ఉంటుందని పేర్కొన్నారు. దీనికి ముగింపు పలకడానికి విచారణ పూర్తిగా నిర్వహించాలని లేఖలో పేర్కొన్నారు. 'జడ్జి అయినా.. రిటైర్డ్ జడ్జి అయినా పక్షపాతం లేకుండా వ్యవహరించాలి. ఇలా జరిగినప్పుడు విచారణ సంఘం పై ప్రజలకు నమ్మకం కోల్పోయినట్లే. న్యాయ వ్యవస్థ గౌరవాన్ని కాపాడే దిశలో తాను విచారణ సంఘం కమిషన్‌గా కొనసాగాలని భావించడంలేదు' అని ఆ లేఖలో పేర్కొన్నారు.

రేవంత్ సూచనల మేరకు గడువు

సుప్రీంకోర్టులో విచారణ జరుగుతున్న తీరును ఏజీ ఎప్పటికప్పుడు సీఎంకు సమాచారమిచ్చారు. కమిషన్ చైర్మన్‌ను మార్చాలన్న సుప్రీంకోర్టు సూచనను కూడా వివరించారు. దీంతో రేవంత్ సూచన మేరకే ఏజీ సుప్రీంకోర్టుకు సోమవారం వరకు గడువు కోరినట్టు తెలిసింది.

ఐటీ రిటర్న్ పొందినవారికీ రుణమాఫీ

- 2 లక్షలకుపైగా ఉన్న రుణం కట్టాల్సిందే
- కుటుంబం కోసమే రేషన్‌కార్డు.. పాస్‌బుక్ ఆధారం
- 39 లక్షల కుటుంబాల్లో 60 లక్షల మందికి రుణం
- లక్ష వరకు మాఫీ.. రైతు వేదికల్లో సంబురాలు
- మీడియా చిట్‌చాట్‌లో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

హైదరాబాద్, జూలై 16(నమస్తే తెలంగాణ): ఆదాయం పన్ను చెల్లించి, వాటిని తిరిగి పొందినవారు కూడా రైతు రుణమాఫీకి అర్హులేనని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్పష్టంచేశారు. రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారికి, సివిల్ సర్వెంట్స్, పెద్దవాళ్లకు మాత్రం రుణమాఫీ లేదని చెప్పారు. కుటుంబాన్ని గుర్తించేందుకు మాత్రమే రేషన్‌కార్డు వినియోగిస్తామని, పాస్ పుస్తకం ఆధారంగానే రుణమాఫీ చేస్తామని తెలిపారు. కానీ, కొంత మంది రేషన్‌కార్డు ఆధారంగానే రుణమాఫీ చేస్తున్నారంటూ అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వం చేసిన విధంగానే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. మంగళవారం ఆయన సచివాలయంలో మీడియాతో చిట్‌చాట్ చేశారు. ఇచ్చినమాట ప్రకారం ఆగస్టు 15లోపు రైతు కుటుంబానికి రూ.2 లక్షల రుణమాఫీ చేస్తామని చెప్పారు. గురువారం రూ.లక్ష వరకు గల రుణాలను మాఫీ చేస్తామని తెలిపారు. ఆ రోజు సాయంత్రం 4 గంటలకు 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడించారు. ఈ సందర్భంగా రైతువేదికల్లో సంబురాలు నిర్వహిస్తామని, ఈ వేడుకల్లో రైతులందరూ పాల్గొనాలని ఆహ్వానించారు. మిగిలిన మొత్తాన్ని అతి త్వరలోనే పూర్తి చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని తెలిపారు. ప్రతి కుటుంబానికి రూ.2 లక్షలు మాత్రమే రుణమాఫీ చేస్తామని స్పష్టంచేశారు. కుటుంబానికి రూ.2 లక్షలకు మించి రుణం ఉంటే.. ఆ మొత్తాన్ని ముందుగానే రైతులు బ్యాంకులకు చెల్లించాలని, ఆ తర్వాతే రైతుల ఖాతాల్లో రూ.2 లక్షల రుణమాఫీ డబ్బులను ప్రభుత్వం జమ చేస్తుందని తేల్చిచెప్పారు.

పాస్‌బుక్కే ఫైనల్

> మొదటిపేజీ తరువాయి...

రేషన్ మాత్రాన ఆ రైతులకు అన్యాయం జరగనివ్వబోమని చెప్పారు. గురువారం ఉదయం 11 గంటలకు కలెక్టర్లు జిల్లా బ్యాంకర్లతో సమావేశం నిర్వహించాలని ఆదేశించారు. రుణమాఫీకి ప్రభుత్వం విడుదల చేసే నిధులను రైతు రుణమాఫీకే వాడాలని, వ్యక్తిగత, ఇతర రుణాల మాఫీకి వినియోగించవద్దని బ్యాంకర్లకు స్పష్టంచేయాలని సూచించారు. గతంలో కొందరు బ్యాంకర్లు అలా చేస్తే కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకున్నదని, ఇప్పుడు కూడా చర్యలు తప్పవని హెచ్చరించారు. గురువారం సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు. రుణమాఫీ జరిగే రైతులను రైతు వేదికల వద్దకు తీసుకొనిరావాలని, ఆయా జిల్లాల మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు రైతులతో ఆ సంతోషాన్ని పంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. రైతు రుణమాఫీకి సంబంధించి సచివాలయంలో రెండు జిల్లాలకు ఒక ఉన్నతాధికారిని అందుబాటులో ఉంచుతామని, కలెక్టర్లకు ఏవైనా సందేహాలు వస్తే వారితో సంప్రదించి నివృత్తి చేసుకోవాలని సూచించారు.

రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలి

తెలంగాణ రైతు సంఘం డిమాండ్

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రుణమాఫీ అమలు కోసం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన మార్గదర్శకాలను సవరించి, రైతులందరికీ రుణమాఫీ వర్తింపజేయాలని తెలంగాణ రైతు సంఘం అధ్యక్షుడు భాగం హేమంతరావు, ప్రధాన కార్యదర్శి పశ్య పద్మ డిమాండ్ చేశారు. మంగళవారం హైదరాబాద్‌లో వారు మాట్లాడుతూ.. రైతులందరికీ రుణమాఫీ చేస్తామని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు కోతలు విధించడం సమంజసం కాదన్నారు.

మార్గదర్శకాలను సవరించాలి: పటోళ్ల

రుణమాఫీ మార్గదర్శకాలను సవరించాలని మాజీ ఎమ్మెల్యే పటోళ్ల కార్తిక్‌రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రైతులందరికీ రుణమాఫీ అమలు చేయాలని మంగళవారం ప్రకటన విడుదల చేశారు.

రుణమాఫీ జీవోను సవరించండి: తమ్మినేని

రైతులకు రుణమాఫీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో-567లోని నిబంధనలతో పేద రైతులకు రుణమాఫీ వర్తించదని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆందోళన వ్యక్తంచేశారు. అత్యధిక మందికి రుణమాఫీ జరిగేలా జీవోను సవరించాలని డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఉమ్మడి కుటుంబం నుంచి విడిపడిన దాదాపు 10 లక్షల కుటుంబాలు రుణమాఫీకి అర్హులు కాకుండా పోయే ప్రమాదం ఉన్నదని ఆవేదన వ్యక్తంచేశారు.

నిబంధనలతో రైతులకు ఉరితాళ్లు: ఈటల

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రుణమాఫీకి ప్రభుత్వం జారీ నిబంధనలే రైతులకు ఉరితాళ్లుగా మారాయని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ ఆవేదన వ్యక్తంచేశారు. రేవంత్ సర్కారుకు చిత్తశుద్ధి ఉంటే నిబంధనలు లేకుండా రూ. 2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే సర్కారుకు ప్రజాక్షేత్రంలో శిక్షతప్పదని హెచ్చరించారు. మంగళవారం నాంపల్లిలోని బీజేపీ కార్యాలయంలో ఈటల మీడియాతో మాట్లాడారు.

• రుణమాఫీ షరతులపై రైతుల నిరసన



రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన రైతు రుణమాఫీ జీవోను తక్షణమే సవరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో రైతులు మంగళవారం నిరసన తెలిపారు. ఖమ్మం జిల్లా వైరా బస్టాండ్ సెంటర్‌లో రైతు రుణమాఫీ జీవో ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ.. నిబంధనల్లో తెల్ల రేషన్‌కార్డు, పాస్ పుస్తకాలు, రెన్యూవల్, రీషెడ్యూల్, గడువును సవరించి రైతులందరికీ రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఆధార్‌కార్డు, పాస్‌బుక్, రేషన్‌కార్డు లేని కుటుంబాలు లక్షల్లో ఉంటాయని వారందరికీ అన్యాయం జరుగుతుందని ఆవేదన వ్యక్తంచేశారు. ప్రభుత్వం కోతలు పెట్టకుండా ప్రతి ఒక్క రైతుకు రుణమాఫీ వర్తింపజేయాలని కోరారు. - వైరాటౌన్

రేషన్‌కార్డా? పాస్‌పుస్తకమా?

> మొదటిపేజీ తరువాయి...

తర్వాత అందులో ఏదుంటే అదే ఫైనల్ అవుతుంది. మార్గదర్శకాల్లో రేషన్‌కార్డు అని పేర్కొని, ముఖ్యమంత్రి మాత్రం పాస్‌బుక్ అని చెప్పడంతో ఈ గందరగోళం ఏర్పడింది. ఒకవేళ సీఎం రేవంత్‌రెడ్డి చెప్పినట్టుగా రుణమాఫీకి పాస్‌బుక్ ప్రామాణికమైతే కుటుంబం, రేషన్‌కార్డు ప్రస్తావన ఎందుకు వస్తుందనేది మిలియన్ డాలర్ల ప్రశ్న. సాధారణంగా రైతుకుండే భూమికి పాస్‌పుస్తకమే ప్రాతిపదిక. అలాంటప్పుడు భూమితో ఏ సంబంధమూ లేని రేషన్‌కార్డు ప్రస్తావన ఎందుకు వస్తున్నదో అర్థంకాని పరిస్థితి.

పాస్‌బుక్ ప్రామాణికమైతే మళ్లీ రేషన్‌కార్డు ఎందుకు?

రుణమాఫీకి పట్టాదారు పాస్ పుస్తకమే ప్రాతిపదిక అని సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టంచేశారు. దీని ప్రకారం పాస్‌బుక్ ఉన్న ప్రతి రైతుకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ చేయాలి. కానీ, ప్రభుత్వం అలా చేయడం లేదు. కుటుంబం పేరుతో రేషన్‌కార్డు నిబంధన పెట్టింది. తద్వారా అర్హుల సంఖ్యను తగ్గించేందుకు ప్రయత్నిస్తున్నది. పట్టాదారు పాస్‌బుక్‌ను పరిగణనలోకి తీసుకుంటే రాష్ట్రంలో సుమారు 70 లక్షల మంది రైతులు ఉంటారు. రేషన్‌కార్డును లింకు చేసి కుటుంబాన్ని యూనిట్‌గా తీసుకుంటే రైతుల సంఖ్య 60 లక్షలు మాత్రమే. అంటే 10 లక్షల మంది రైతులు రుణమాఫీలో కోత పెట్టే అవకాశం ఉన్నది. కుటుంబం యూనిట్‌గా రుణమాఫీ చేస్తే ఆ కుటుంబంలోని రైతులకు నష్టం జరుగుతుంది. రైతులను వేర్వేరుగా పాస్‌బుక్ ద్వారా గుర్తించి రుణమాఫీ చేస్తే వారంతా రుణవిముక్తులవుతారు. రేషన్‌కార్డు నిబంధన ద్వారా కుటుంబం మొత్తానికి రూ.2 లక్షలు మాత్రమే రుణమాఫీ అయితే, పట్టాదారు పాస్‌బుక్ ద్వారా ఒక్కొక్కరికి రూ.2 లక్షల రుణమాఫీ అవుతుంది. ఈ నేపథ్యంలో పాస్‌బుక్ ప్రామాణికమైతే మళ్లీ రేషన్‌కార్డును లింకు చేసి కుటుంబం యూనిట్‌గా గుర్తించాల్సిన అవసరం ఏమిటనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ఈ నిబంధన అమలుతో అనేకమంది రైతులకు అనేక ఇబ్బందులు, నష్టాలు జరగనున్నాయి.



- ఉదాహరణకు ఒక కుటుంబ యజమాని పేరు మీద రేషన్‌కార్డు ఉన్నది. ఆయనకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఇద్దరు కుమారులకు పెండ్లిండ్లు అయి వేర్వేరు కాపురాలుంటున్నారు. కానీ, పదేండ్లుగా కొత్త రేషన్‌కార్డులు జారీ కానందువల్ల వారికి రేషన్‌కార్డులు లేవు. తండ్రి రేషన్‌కార్డు మీదే వారి పేర్లు కూడా ఉన్నాయి. కుటుంబ యజమానితోపాటు భార్యకు, ఇద్దరు కుమారులకు రెండేసి ఎకరాల చొప్పున భూమి ఉన్నది. పాస్‌బుక్‌లు ఉన్నాయి. ఒక్కో పాస్‌బుక్ మీద రూ.లక్ష నుంచి రూ.లక్షన్నర వరకు పంట రుణం తీసుకోవడం సహజం. అంటే ఆ కుటుంబం మొత్తానికి కలిపి 4-6 లక్షల పంట రుణం ఉంటుంది. వీరికి ఆ మొత్తం రుణమాఫీ అవుతుందా? కాదా? అన్నది ఇప్పుడు ప్రశ్న. రేషన్‌కార్డునే ప్రాతిపదికగా తీసుకుంటే తొలుత యజమాని భార్యకు, తర్వాత యజమానికి కలిపి గరిష్ఠంగా రెండు లక్షల వరకు మాఫీ అవుతుంది. కుమారులకు రుణం మాఫీ జరిగే అవకాశం ఉండదు. ఒకవేళ పాస్‌బుక్‌నే ప్రాతిపదికగా తీసుకుంటే కుమారులకు కూడా మాఫీ చేయడం తప్పనిసరి. మరి ప్రభుత్వం ఏం చేయబోతున్నది?
- కుమారులు మేజర్ అయినప్పుడు, ప్రభుత్వ నిబంధనల ప్రకారం, వారిని వేరే కుటుంబంగా పరిగణించాల్సి ఉంటుంది. కేవలం రేషన్‌కార్డు మీద పేర్లు ఉన్న కారణంగా వారిని తండ్రి కుటుంబంలో భాగంగా పరిగణిస్తారా? లేక వేరే కుటుంబంగానా? అన్నదానిపై ప్రభుత్వం నుంచి స్పష్టత రావాల్సి ఉన్నది.
- కొడుకులతో సహా ఒక కుటుంబంగానే పరిగణిస్తున్నప్పుడు, వారికి రూ.4-6 లక్షల బాకీ ఉండనుంది. వీరు రెండు లక్షలకు పైబడి ఉన్న అప్పును మొదట చెల్లిస్తేనే మిగతా రూ.2 లక్షల రుణమాఫీ అవుతుందా? లేక కుటుంబ యజమాని, ఆయన భార్య మాత్రమే తమ భూముల మీద తీసుకున్న దాంట్లో పైబడిన దాన్ని కడితే సరిపోతుందా? అనేది తెలియడం లేదు.
- పైన పేర్కొన్న అందరినీ కలిపి ఒక కుటుంబంగానే పరిగణించి రుణమాఫీ చేస్తే, మాఫీ చేసిన రూ.2 లక్షల మొత్తంలో తమ వాటా కూడా ఉన్నదని మిగతా కుటుంబ సభ్యులు గొడవకు దిగరా? దీనికి పరిష్కారం ఏమిటన్నది సామాజిక నిపుణుల ప్రశ్న.
- రేషన్‌కార్డు ఉన్న కుటుంబాలనైతే, ఆ కార్డు సాయంతో కుటుంబంగా గుర్తిస్తారు. రేషన్‌కార్డు లేని కుటుంబాలకు పాస్‌బుక్ ప్రాతిపదికగా తీసుకుంటామని ప్రభుత్వం చెప్తున్నది. ఇలాంటి వాళ్లను ఒక కుటుంబంగా గుర్తించే అవకాశం లేదు. ఈ లెక్కన రేషన్‌కార్డు లేని కుటుంబాల సభ్యులందరికీ విడివిడిగా ఒక్కొక్కరికీ రూ.2 లక్షల చొప్పున రుణమాఫీ వర్తిస్తుంది. రేషన్‌కార్డు ఉన్న కారణం వల్ల ఉమ్మడి కుటుంబంలోనేమో అందరికీ కలిపి రూ.2 లక్షలు వరకే వర్తిస్తుంది. రేషన్‌కార్డే లేని కుటుంబం ఎక్కువ లాభం పొందుతుంటే, రేషన్‌కార్డున్న కుటుంబం రెండు లక్షలతో సరిపెట్టుకోవాల్సి వస్తున్నది. ఇదెలా న్యాయమనే ప్రశ్న తలెత్తుతున్నది.
- వ్యవసాయ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు ఇచ్చిన లెక్క ప్రకారం.. రేషన్‌కార్డుల ఆధారంగా 39 లక్షల రైతు కుటుంబాలను గుర్తించారు. అందులో 60 లక్షల మంది రుణం తీసుకున్నారు. రేషన్‌కార్డు ప్రకారం కుటుంబానికి రెండు లక్షలే ప్రాతిపదిక అయితే 39 లక్షల రైతులకే రుణమాఫీ అమలవుతుంది. అంటే 21 లక్షల కుటుంబాలు లేదా రైతులు.. పాస్‌బుక్కు ఉండి, రుణం తీసుకుని కూడా, కేవలం రేషన్‌కార్డు లేనందున అనర్హులవుతారన్నమాట. దీనిపై ప్రభుత్వం వివరణ ఇవ్వాలని రైతు సంఘాలు కోరుతున్నాయి.

కోతలు పెట్టేందుకే కండీషన్లా?

సాధారణంగా రైతులకు పంట రుణాలు ఇచ్చేప్పుడు బ్యాంకులు అన్నీ ఆలోచించి, అన్నీ పరిశీలించాకే రుణాలు ఇస్తాయి. ఇలా ఒకసారి రైతుకు బ్యాంకు రుణం ఇచ్చిందంటే ఆ రైతు రుణమాఫీకి పూర్తిస్థాయిలో అర్హుడవుతారు. కానీ, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం రుణాలు ఇచ్చేటప్పుడు బ్యాంకులు పెట్టని కండిషన్లను రుణమాఫీ చేసేటప్పుడు అమలు చేస్తున్నది. తద్వారా అర్హత ఉన్నప్పటికీ కొంతమంది రైతులకు రుణమాఫీ కాకుండా ప్రయత్నిస్తున్నదనే విమర్శలొస్తున్నాయి. రేషన్‌కార్డు ద్వారా కుటుంబాన్ని గుర్తిస్తామని, కుటుంబానికి రూ.2 లక్షలు మాత్రమే మాఫీ చేస్తామంటూ షరతులు పెడుతున్నది. అయితే రుణమాఫీ భారాన్ని తగ్గించుకోవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఇలాంటి షరతులు పెడుతున్నదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

రోజుకు 24 గంటలు కాదు!



- గ్లోబల్ వార్మింగ్‌తో తగ్గిపోతున్న భూభ్రమణ వేగం
- ఫలితంగా 24 గంటల బదులు పెరగనున్న వ్యవధి

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రోజుకు 24 గంటలు అని చిన్నప్పుడు స్కూల్‌లో చదువుకొన్నాం. అయితే, రానున్న రోజుల్లో రోజు అంటే 24 కంటే ఎక్కువ గంటలు ఉండే అవకాశం ముప్పదని శాస్త్రవేత్తల తాజా అధ్యయనం ఒకటి వెల్లడించింది. భూతాపం, వాతావరణ మార్పుల కారణంగా గ్రీన్‌లాండ్, అర్కిటిక్, అంటార్కిటిక్ తదితర ధ్రువప్రాంతాల్లో పెద్దమొత్తున మంచు కరిగిపోతున్నది. ఇది ఇలాగే కొనసాగితే, సముద్రాల్లో నీటి మట్టాలు పెరిగిపోతాయి. భూభాగం క్రమంగా తగ్గిపోతుంది. ఇది సముద్రాలపై పడే చంద్రుడి గురుత్వాకర్షణపై, భూ గురుత్వాకర్షణ శక్తిపై ప్రభావాన్ని చూపించి భూభ్రమణ వేగాన్ని నెమ్మదించేలా చేయవచ్చని శాస్త్రవేత్తలు అభిప్రాయపడుతున్నారు. ఇదే జరిగితే ప్రస్తుతం 24 గంటలు ఉన్న రోజు వ్యవధి మిల్లీసెకండ్ల మేర పెరుగుతుందని, ఆ తర్వాత ఈ వ్యవధి మరింత పెరుగొచ్చని హెచ్చరిస్తున్నారు. గ్లోబల్ వార్మింగ్‌ను తగ్గించడమే దీనికి పరిష్కారంగా సూచిస్తున్నారు. స్విట్జర్లాండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ జ్యూరిక్ పరిశోధకులు ఈ అధ్యయనాన్ని చేపట్టారు.

ప్రభావం వేటిమీద ఉండొచ్చు?

రోజు వ్యవధి పెరుగడంతో మిల్లీసెకండ్ల కచ్చితత్వంతో పనిచేసే ఇంటర్నెట్ ట్రాఫిక్, ఆర్థిక లావాదేవీలు, నావిగేషన్, రాకెట్ ప్రయోగాలు, శాటిలైట్ ప్రసారాలు ఇలా సాంకేతికంగా అన్ని ప్రధాన రంగాలపై పెను ప్రభావం పడుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

రోబో డ్రైవర్!



టోక్యో, జూలై 16: డ్రైవర్‌లెస్ వాహనాలపై ఇప్పటికే చాలా కంపెనీలు పరిశోధనలు తీవ్రం చేసిన నేపథ్యంలో జపాన్‌కు చెందిన పరిశోధకులు మరో అడుగు ముందుకు వేశారు. సాధారణ మనిషిలాగే కారు డ్రైవ్ చేసే రోబోను అభివృద్ధి చేశారు. ముసాషి అని నామకరణం చేసిన ఈ రోబో డ్రైవర్, ప్రస్తుత మార్కెట్లో ఉన్న కార్లను డ్రైవ్ చేస్తుందని యూనివర్సిటీ ఆఫ్ టోక్యో పరిశోధకులు తెలిపారు. హ్యాండ్ బ్రేక్ వాడటం, ఇగ్నిషన్ కీ ఆన్ చేయటం, పెడల్స్ తొక్కడం, స్టీరింగ్ తిప్పడం, ఇండికేటర్లు వాడటం వంటి పనులు కూడా చేస్తుందని వెల్లడించారు. రోబో కళ్లలో హై రిజల్యూషన్ కెమెరాలు ఉంటాయని, వీటి ఏజ్ సిస్టమ్స్‌కు అనుసంధానం చేసినట్టు వివరించారు. ప్రస్తుతానికి ఈ రోబో గంటలకు 5 మైళ్ల వేగంతో ముందుకు, కుడి వైపు మాత్రమే చూసి నడపగలదని, త్వరలోనే సాధారణ మనిషిలా డ్రైవ్ చేసేలా శిక్షణ ఇస్తామని పరిశోధకులు పేర్కొన్నారు.

అమెరికా ఉపాధ్యక్ష రేసులో తెలుగింటి అల్లుడు

- రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా జేడీ వాన్స్
- ఆయన భార్య ఉషా చిలుకూరి
- జేడీ వాన్స్‌తో ఉషా ప్రేమ వివాహం
- ఆమెది అమెరికాలోని తెలుగు కుటుంబం
- అధ్యక్ష అభ్యర్థిగా డొనాల్డ్ ట్రంప్
- ఇద్దరి పేర్లు అధికారికంగా ప్రకటన

మిల్వాకీ, జూలై 16: అగ్రరాజ్యం అమెరికా ఉపాధ్యక్ష పదవికి తెలుగింటి అల్లుడు పోటీ పడనున్నారు. రిపబ్లికన్ పార్టీ తరఫున ఉపాధ్యక్ష అభ్యర్థిగా జేమ్స్ డేవిడ్ వాన్స్(39) పేరు ఖరారయ్యింది. ఎన్నికల బరిలో తనతో పాటు పోరాడే సహచరుడిగా వాన్స్‌ను డొనాల్డ్ ట్రంప్ ఎంపిక చేసుకున్నారు. ప్రస్తుతం ఒహియో సెనేటర్‌గా జేడీ వాన్స్ ఉన్నారు. వాన్స్ సతీమణి ఉషా చిలుకూరికి భారతీయ మూలాలు ఉండటం విశేషం. అమెరికాలో స్థిరపడిన ఏరోస్పేస్ ఇంజినీర్ రాధాకృష్ణ చిలుకూరి, ప్రొఫెసర్ లక్ష్మి చిలుకూరి కూతురు ఉషా. కాలిఫోర్నియాలోని శాన్ డియాగోలో పుట్టి పెరిగిన ఉషా చిలుకూరి.. వృత్తిరీత్యా న్యాయవాది. ఆమె గతంలో అమెరికా సుప్రీం కోర్టు చీఫ్ జస్టిస్‌కు క్లర్క్‌గా కూడా పని చేశారు. యేల్ లా స్కూల్‌లో ఉషా, వాన్స్ కలిసి న్యాయవిద్యను అభ్యసించారు. ఈ సమయంలోనే వీరిద్దరి మధ్య ప్రేమ ఏర్పడి వివాహానికి దారి తీసింది. 2014లో కెంటకీలో వీరి వివాహం హిందూ, క్రైస్తవ సంప్రదాయాల్లో జరిగింది. వీరికి ఎవాన్(6), వివేక్(4), మీరాబెల్(2) పిల్లలు ఉన్నారు.

విమర్శకుడే సహచరుడు

ఉపాధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున అభ్యర్థిగా వాన్స్ అనూహ్యంగా తెరపైకి వచ్చారు. వ్యాపారవేత్త అయిన వాన్స్ 2022లో ఒహియో నుంచి యూఎస్ సెనేటర్‌గా ఎంపికయ్యారు. ఆయన రాసిన 'హిల్‌బిల్లీ ఎలిజీ' అనే పుస్తకం విశేషాదరణ పొందింది. ఈ పుస్తకం ఆధారంగా ఒక సినిమా కూడా తెరకెక్కింది. అనేక ఆలోచనలు, సంప్రదింపుల తర్వాత అమెరికా ఉపాధ్యక్ష పదవిని చేపట్టేందుకు వాన్స్ సరైన వ్యక్తి అని తాను భావించినట్టు ట్రంప్ ప్రకటించారు. అయితే, గతంలో ట్రంప్‌ను వాన్స్ తీవ్రంగా విమర్శించిన సందర్భాలు ఉన్నాయి. ఒకసారి ట్రంప్‌ను 'అమెరికా హిట్లర్' అని సైతం వాన్స్ విమర్శించారు. తర్వాతి కాలంలో ట్రంప్‌కు వాన్స్ నమ్మకస్తుడిగా మారారు. కాగా, తాను ఈ స్థాయిలో ఉండటానికి తన భార్య ఉషా మద్దతు కూడా ప్రధాన కారణమని ఓ ఇంటర్వ్యూలో వాన్స్ పేర్కొన్నారు. తనకు మార్గదర్శిగా నిలిచిన శక్తిమంతమైన మహిళా గళం ఆమెదని చెప్పారు.



రిపబ్లికన్ పార్టీ జాతీయ సదస్సులో భార్యతో కలిసి నవ్వులు చిందిస్తున్న వాన్స్, చెవికి బ్యాండేజీతో ట్రంప్ (ఇన్‌సెట్‌లో)

మూడోసారి బరిలో ట్రంప్

అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థిగా మాజీ అధ్యక్షుడు ట్రంప్ పేరు అధికారికంగా ఖరారైంది. మిల్వాకీలో జరుగుతున్న రిపబ్లికన్ పార్టీ జాతీయ సమావేశంలో పార్టీ ప్రతినిధులు ట్రంప్ అభ్యర్థిత్వానికి మద్దతు తెలిపారు. దీంతో నవంబర్‌లో జరుగనున్న అగ్రరాజ్య అధ్యక్ష ఎన్నికల్లో ట్రంప్ మరోసారి బరిలో నిలవడం ఖాయమైంది. రిపబ్లికన్ పార్టీ తరఫున ట్రంప్ మూడోసారి అధ్యక్ష బరిలో నిలుస్తున్నారు. ఆయన 2016లో మొదటిసారి అధ్యక్ష బరిలో నిలిచి విజయం సాధించారు. 2020లో ఆయన మరోసారి పోటీ చేసి డెమొక్రటిక్ పార్టీ అభ్యర్థి జో బైడెన్ చేతిలో ఓటమి చవిచూశారు. ఇప్పుడు మరోసారి ట్రంప్ అధ్యక్ష రేసులో నిలిచారు. 'మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్(అమెరికాను మరోసారి గొప్పగా మార్చండి)' అనే నినాదంతో ఆయన ప్రజల్లోకి వెళ్తున్నారు. తాజాగా ట్రంప్‌పై హత్యాయత్నం ఘటన నేపథ్యంలో అమెరికా ప్రజల్లో ఆయన మీద సానుభూతి నెలకొన్నది.

ట్రంప్ కోసం మస్క్ భారీ విరాళం.. ప్రతి నెల రూ.376 కోట్లు

న్యూయార్క్, జూలై 16: అమెరికా అధ్యక్ష పదవికి రిపబ్లికన్ పార్టీ తరఫున పోటీ చేస్తున్న డొనాల్డ్ ట్రంప్‌కు టెస్లా సీఈవో ఎలాన్ మస్క్ బలమైన మద్దతుదారుగా నిలుస్తున్నారు. ఈ విషయాన్ని ఇప్పటికే వెల్లడించిన మస్క్.. ఇప్పుడు ట్రంప్ కోసం భారీ విరాళం ఇవ్వాలని నిర్ణయించినట్టు వాల్ స్ట్రీట్ జర్నల్ ఒక కథనం ప్రచురించింది. ట్రంప్ కోసం పని చేస్తున్న 'అమెరికా పీఏసీ' అనే సంస్థకు మస్క్ నెలకు 45 మిలియన్ డాలర్ల(రూ.376 కోట్లు) విరాళం ఇవ్వనున్నట్టు ఈ కథనం పేర్కొన్నది.

![PM CARES]

సగం మంది అనాథలకు 'పీఎం కేర్స్' తిరస్కరణ

న్యూఢిల్లీ: పీఎం కేర్స్ పథకం సాయం కోసం అనాథ పిల్లలు చేసుకున్న దరఖాస్తుల్లో 51 శాతం తిరస్కరణకు గురైనట్టు అధికారులు తెలిపారు. కొవిడ్ ఉధృతి ఎక్కువగా ఉన్న సమయంలో తల్లిదండ్రులను కోల్పోయిన పిల్లల కోసం ఈ పథకాన్ని ప్రవేశపెట్టారు. కరోనా కారణంగా మార్చి 11, 2020 - మే 5, 2023 మధ్య కాలంలో తల్లిదండ్రులు, చట్టబద్ధ సంరక్షకులు, దత్తత తల్లిదండ్రులు, తల్లిదండ్రుల్లో ఎవరో ఒకరిని కోల్పోయిన చిన్నారుల జీవనానికి తోడ్పాటు అందించాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని తెచ్చారు. అధికారిక లెక్కల ప్రకారం దేశవ్యాప్తంగా సాయం కోసం 9,331 దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 4,532 దరఖాస్తులను ఆమోదించారు. 18 అప్లికేషన్లను పెండింగ్‌లో ఉంచారు. తిరస్కరించిన దరఖాస్తులకు అందుకు గల నిర్దిష్ట కారణాలేమిటో తెలపలేదు.



సుప్రీంకోర్టుకు ఇద్దరు కొత్త జడ్జీలు

తొలిసారిగా మణిపూర్ వాసికి స్థానం

న్యూఢిల్లీ: సుప్రీంకోర్టులో తాజాగా ఇద్దరు జడ్జీలు నియమితులయ్యారు. దీంతో సుప్రీం కోర్టులో చీఫ్ జస్టిస్‌తో కలిపి న్యాయమూర్తుల సంఖ్య 34కు చేరి పూర్తి సామర్థ్యంతో కొలువుదీరింది. ఈ నెల 11న సీజేఐ నేతృత్వంలోని కొలీజియం సుప్రీంకోర్టు జడ్జీలుగా మణిపూర్‌కు చెందిన ఎన్ కోటీశ్వర్ సింగ్, తమిళనాడుకు చెందిన మహదేవన్ పేర్లను సిఫారసు చేయగా, కేంద్రం తాజాగా ఆమోదం తెలిపింది. దీంతో తొలిసారిగా ఈశాన్య రాష్ట్రం మణిపూర్‌కు చెందిన వ్యక్తి సుప్రీంకోర్టు జడ్జి అయ్యారు. ప్రస్తుతం సింగ్ జమ్ము కశ్మీర్, లడఖ్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా ఉన్నారు. అలాగే మహదేవన్ మద్రాస్ హైకోర్టు చీఫ్ జస్టిస్‌గా వ్యవహరిస్తున్నారు.

ట్రంక్ పెట్టె నుంచి నీట్ పేపర్ కాజేశాడు

సీబీఐ కేసులో కీలక నిందితుడి అరెస్ట్

న్యూఢిల్లీ, జూలై 16: జార్ఖండ్‌లోని హజారీబాగ్‌లో నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ(ఎన్టీఏ) ట్రంక్ పెట్టె నుంచి నీట్-యూజీ పేపర్ కాజేసిన కీలక నిందితుడిని సీబీఐ అరెస్ట్ చేసింది. అతడితో పాటు అతడికి సహకరించిన రాజు సింగ్‌ను హజారీబాగ్‌లో అదుపులోకి తీసుకున్నట్టు దర్యాప్తు సంస్థ మంగళవారం వెల్లడించింది. నిందితుడి అరెస్ట్‌తో నీట్ లీకేజీ, అక్రమాల కేసులో అరెస్టయిన నిందితుల సంఖ్య 14కి పెరిగింది. నీట్ పేపర్ కాజేసిన పంకజ్ కుమార్ అలియాస్ ఆదిత్య జంషెడ్‌పూర్ ఎన్ఐటీలో 2017లో సివిల్ ఇంజినీరింగ్ చదివారని సీబీఐ అధికారులు తెలిపారు. బొకారోలో నివసించే అతడిని పాట్నాలో అరెస్ట్ చేశామని వెల్లడించారు.

భారతీయ భాషల్లో 22వేల పుస్తకాలు

యూజీసీ ప్రాజెక్ట్ 'అస్మిత' ప్రారంభం

న్యూఢిల్లీ, జూలై 16: రానున్న ఐదేండ్లలో భారతీయ భాషల్లో 22 వేల పుస్తకాల్ని తీసుకొచ్చేందుకు యూజీసీ, కేంద్ర విద్యాశాఖ సంయుక్తంగా ఓ ప్రాజెక్ట్‌ను ప్రారంభించాయి. అనువాదం, అకడమిక్ రైటింగ్ ద్వారా భారతీయ భాషల్లో ఉన్నత విద్యకు సంబంధించిన స్టడీ మెటీరియల్స్‌ను తీసుకురావడమే ఈ ప్రాజెక్ట్ ముఖ్య ఉద్దేశమని యూజీసీ చైర్మన్ జగదీశ్ కుమార్ చెప్పారు. ప్రతి భాషలో 1000 పుస్తకాల్ని రూపొందిస్తూ, ఐదేండ్లలో మొత్తం 22 భాషల్లో 22 వేల పుస్తకాలు తీసుకొస్తామని అన్నారు. కేంద్ర కార్యదర్శి సంజయ్ మూర్తి చేతులమీదుగా ప్రాజెక్ట్ 'అస్మిత' (ఆగ్మెంటింగ్ స్టడీ మెటీరియల్స్ ఇన్ ఇండియన్ లాంగ్వేజెస్ త్రూ ట్రాన్స్‌లేషన్, అకడమిక్ రైటింగ్)ను ప్రారంభించినట్టు ఆయన చెప్పారు.

కర్ణాటక ఉద్యోగులకు 27.5% ఫిట్‌మెంట్

బెంగళూరు, జూలై 16: కర్ణాటక ప్రభుత్వ ఉద్యోగులకు వేతనాలు పెంచుతున్నట్టు ముఖ్యమంత్రి సిద్దరామయ్య మంగళవారం ప్రకటించారు. వేతన పెంపు ఆగస్టు 1 నుంచి అమలులోకి వస్తుందని తెలిపారు. వేతనాల పెంపుకోసం ఆగస్టులో నిరవధిక సమ్మెకు దిగుతామని కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సంఘం ప్రకటించిన నేపథ్యంలో సిద్దరామయ్య ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగింది. దీంతో 7వ వేతన సవరణ కమిషన్ సిఫారసు మేరకు 2022 జూలై 1 నాటికి ఉద్యోగులు అందుకున్న బేసిక్‌పై 27.5 శాతం ఫిట్‌మెంట్‌ను ప్రభుత్వం ప్రకటించింది. డీఏను 31 శాతం, హెచ్ఆర్ఏను 32 శాతం పెంచింది.

నలుగురు జవాన్ల వీరమరణం

- జమ్ముకశ్మీర్‌లోని దోడాలో ఎదురుకాల్పులు
- మృతుల్లో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన జవాన్ రాజేశ్
- దాడి తమ పనేనన్న 'ది కశ్మీర్ టైగర్స్' ఉగ్ర సంస్థ
- జమ్ములో 32 నెలల్లో 48 మంది సైనికుల మృతి



బ్రిజేశ్ థాపా | డీ రాజేశ్ | బిజేంద్ర | అజయ్ కుమార్

జమ్ము/కోల్‌కతా/న్యూఢిల్లీ, జూలై 16: జమ్ముకశ్మీర్‌లో ఉగ్రవాదులు పెట్రేగిపోతున్నారు. తాజాగా దోడా జిల్లాలో భద్రతా బలగాలు సోమవారం చేపట్టిన ఎన్‌కౌంటర్‌ సందర్భంగా ఉగ్రవాదులు జరిపిన కాల్పుల్లో ఒక ఆఫీసర్‌తో సహా నలుగురు సైనికులు వీరమరణం పొందారు. మరణించిన వారిలో డార్జిలింగ్‌కు చెందిన కెప్టెన్ బ్రిజేశ్ థాపా, ఏపీకి చెందిన నాయక్ డీ రాజేశ్, రాజస్థాన్‌కు చెందిన సిపాయిలు బిజేంద్ర, అజయ్ కుమార్ సింగ్ ఉన్నారని ఆర్మీ అధికారులు మంగళవారం వెల్లడించారు. దాడి తామే చేశామని పాక్ కేంద్రంగా పనిచేసే జైషే మహ్మద్ సంస్థకు షాడో గ్రూపు 'ది కశ్మీర్ టైగర్స్' ప్రకటించింది. ఉగ్రవాదులు దోడా జిల్లాలోని దేసా ఏరియా అడవుల్లో దాగి ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు సోమవారం సెర్చ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ క్రమంలో రాత్రి 9 గంటల సమయంలో తారసపడిన టెర్రరిస్టులు ఎదురు కాల్పులకు పాల్పడ్డారని ఆర్మీ 16 కార్ప్స్ ఎక్స్ పోస్టులో వెల్లడించింది. ఐదుగురు సైనికులు తీవ్రంగా గాయపడగా, వీరిలో నలుగురు మరణించారని అధికారులు తెలిపారు. జమ్ము రీజియన్‌లో గత 32 నెలల వ్యవధిలో ఉగ్రదాడుల్లో 48 మంది ఆర్మీ జవాన్లు మరణించారు.

మరో దాడిలో ఏపీ జవాన్ మృతి

జమ్ముకశ్మీర్‌లోని కుప్వారా జిల్లాలో సోమవారం ఉగ్రవాదులు జరిపిన దాడిలో ఏపీలోని శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం వల్లభరాయుడు పేట గ్రామానికి చెందిన హవల్దార్ ఎస్ జగదీశ్వర్ రావు మరణించారు. జగదీశ్వర్ రావు 11 రాష్ట్రీయ రైఫిల్స్‌లో భాగంగా 2003లో ఆర్మీలో చేరారు.

కొత్త రూటులు పెరిగిన ఉగ్రదాడులు

గత కొన్నేండ్లుగా ప్రశాంతంగా ఉన్న జమ్ము రీజియన్‌లో గత రెండేండ్లుగా ఉగ్రదాడులు పెరుగుతున్నాయి. జమ్ము రీజియన్‌లో 2021 నుంచి 52 దాడి ఘటనలు నమోదవ్వగా వీటిలో 70 మంది మరణించారు. కాగా, వరుస ఉగ్రదాడులను అంతమొందించేందుకు జమ్ముకశ్మీర్ పోలీసులతో కలిసి సంయుక్త ఆపరేషన్లు చేపడుతున్నట్టు ఆర్మీ తెలిపింది.

బీజేపీ తప్పుడు విధానాల కారణంగా...

కేంద్రంలోని అధికార బీజేపీ తప్పుడు విధానాల కారణంగా ఆర్మీ జవాన్లు, వారి కుటుంబాలు బలవుతున్నాయని విపక్షాలు విమర్శించాయి. దీనికి కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ పేర్కొన్నారు. బీజేపీని తొలగించాలని బీఎస్పీ చీఫ్ మాయావతి కోరగా, ఉగ్రవాదాన్ని నియంత్రించడంలో మోదీ విఫలమయ్యారని ఎంఐఎం నేత అసదుద్దీన్ ఒవైసీ విమర్శించారు.

నా కుమారుడి పట్ల గర్వంగా ఉంది

దేశం కోసం తన కుమారుడు ప్రాణాలు అర్పించడం గర్వంగా ఉన్నదని దోడా ఉగ్రదాడిలో మరణించిన ఆర్మీ కెప్టెన్ బ్రిజేశ్ థాపా తండ్రి భువనేశ్ కే థాపా అన్నారు. తన కుమారుడు దేశంలో ఆర్మీ డే జరుపుకొనే జనవరి 15న జన్మించాడని తెలిపారు. భువనేశ్ కూడా ఆర్మీలో కల్నల్‌గా పనిచేసి రిటైర్ అయ్యారు. తన కుమారుడు తనను చూసి స్ఫూర్తి పొందాడని, సైన్యంలో చేరాలని చిన్నప్పటి నుంచే కలలు కన్నాడని పేర్కొన్నారు. 'నా కుమారుడిని చూసి నాకు గర్వంగా ఉన్నది' అని ఆ రిటైర్డ్ ఆర్మీ అధికారి ఉద్వేగంగా అన్నారు. ఆర్మీ ఆపరేషన్లలో చాలా రిస్క్ ఉంటుందని, రిస్క్ ఎదురైనప్పటికీ జవాన్ నిబద్ధతతో పనిచేయాల్సి ఉంటుందని భువనేశ్ పేర్కొన్నారు.



కేదార్‌నాథుడు ఒక్కడే!

ఢిల్లీలో మరో గుడి నిర్మాణం వద్దు దేశంలోని పీఠాధిపతుల డిమాండ్

(స్పెషల్ టాస్క్ బ్యూరో) హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): జ్యోతిర్లింగ క్షేత్రం కేదార్‌నాథ్‌ను పోలిన మరో ఆలయాన్ని ఢిల్లీలో నిర్మించాలనుకోవడం ఉత్తరాఖండ్ బీజేపీ సర్కారు నిర్ణయాన్ని దేశంలోని పీఠాధిపతులు, ప్రధాన ఆలయ పూజారులు, ఆధ్యాత్మికవేత్తలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. హిమాలయాల్లోని కేదార్‌నాథ్ ఆలయమే నిజమైనదని, ఇప్పుడు మరో ఆలయాన్ని ఢిల్లీలో నిర్మించడమేంటని జ్యోతిర్మఠ్ శంకరాచార్య స్వామి అవిముక్తేశ్వరానంద ప్రశ్నించారు. కేదార్‌నాథ్ పేరిట మరో ఆలయాన్ని నిర్మించడం సరైనది కాదని అయోధ్య రామాలయం ప్రధాన పూజారి ఆచార్య సత్యేంద్ర దాస్ అభిప్రాయపడ్డారు. కేదార్‌నాథుడు ఒక్కడేనని, ఢిల్లీలో నిర్మించే ఆలయం.. 12 జ్యోతిర్లింగాల్లో ఎన్నటికీ కలువబోదని తేల్చిచెప్పారు. ఆలయ నిర్మాణాన్ని పునరాలోచన చేయాలని, లేదా గుడి పేరు మార్చాలని ప్రభుత్వానికి సూచించారు.

ఎస్సీ కులాల జాబితాను మార్చే అధికారం రాష్ట్రానికి లేదు

- పార్లమెంటులో చట్టం ద్వారానే మార్పు
- సర్వోన్నత న్యాయస్థానం కీలక తీర్పు



న్యూఢిల్లీ, జూలై 16: షెడ్యూల్డ్ కులాల జాబితాలో మార్పులు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండదని సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. బీహార్‌లో ఈబీసీ జాబితా నుంచి 'తంతి-తంత్వ' సామాజికవర్గాన్ని తొలగించి, షెడ్యూల్డ్ కులాల జాబితాలో ఉన్న 'పాన్/సవాసి'లో కలుపుతూ ఆ రాష్ట్ర ప్రభుత్వం 2015లో ఇచ్చిన నోటిఫికేషన్‌ను సుప్రీంకోర్టు కొట్టేసింది. రాజ్యాంగంలోని ఆర్టికల్ 341లో ప్రచురించిన షెడ్యూల్డ్ కులాల జాబితాలో మార్పులు చేసే అధికారం రాష్ట్ర ప్రభుత్వానికి ఉండదని జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రాతో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. క్లాజ్-1లో పొందుపరిచిన ఎస్సీ కులాల జాబితాను పార్లమెంటులో చట్టం ద్వారానే మార్చే అవకాశం ఉంటుందని పేర్కొన్నది. ఆర్టికల్ 341 ప్రకారం.. పార్లమెంటులో చట్టం చేయకుండా ఈ జాబితాలో మార్పులు చేసే అధికారం కేంద్ర ప్రభుత్వానికి, రాష్ట్రపతికి కూడా ఉండదని ధర్మాసనం తెలిపింది.

తాళాల మిస్సింగ్ వెనుక ఏదో జరిగింది!

- జగన్నాథుడి ప్రధాన అర్చకుడు మహాపాత్ర అనుమానం
- నిజం బయటకు రావాలంటే దర్యాప్తు జరగాలని డిమాండ్


భాండాగారంలో మరో రహస్య గది?

రత్న భాండాగారం కింద రహస్య గది ఉన్నదని, సొరంగ మార్గం ద్వారా వెళ్లవచ్చని ఆ గదిలో విలువైన సంపద దాచారని కొందరు చరిత్రకారులు చెప్తారు. 1902లో అంగ్లేయుల పాలనలో ఈ సొరంగ మార్గం అన్వేషణకు విఫల ప్రయత్నాలు జరిగాయన్నారు. ప్రముఖ చరిత్రకారుడు నరేంద్ర కుమార్ మిశ్రా భాండాగారం కింద సొరంగ మార్గం కోసం సెన్సార్ల ద్వారా స్కాన్ చేయాలని సూచించారు. ఇందులో 34 కిరీటాలు, రత్నఖచిత స్వర్ణ సింహాసనాలు, దేవతల బంగారు విగ్రహాలు ఉన్నాయని వివరించారు.

భువనేశ్వర్: ఒడిశాలోని పూరీ జగన్నాథుడి ఆలయ రత్న భాండాగారం తాళం చెవిల మిస్సింగ్ వ్యవహారం ఇప్పుడు పెద్ద దుమారం రేపుతున్నది. తాళాల అదృశ్యం వెనుక ఏదో జరిగిందంటూ ఆలయ ప్రధాన పూజారి జగన్నాథ్ మహాపాత్ర అనుమానాలు వ్యక్తం చేశారు. తాళాల మిస్సింగ్, తర్వాత డూప్లికేట్ తాళాలు గుర్తించినట్టు చెప్పడంపై ఇప్పటికీ గందరగోళం నెలకొన్న నేపథ్యంలో తాజా పరిణామం ప్రాధాన్యం సంతరించుకొన్నది. రత్న భాండాగారం తాళాలు కనిపించకుండా పోవడం, డూప్లికేట్ తాళాలు తెరవలేకపోవడం వంటి సంఘటనలను మహాపాత్ర అన్నారు. ఈ డూప్లికేట్ తాళాలు దొరకడం కూడా ఒక మిస్టరీయే అని మహాపాత్ర అన్నారు. రత్న భాండాగారం ఇన్నర్ చాంబర్‌లోని తాళాలను సరిపోలేదని పేర్కొన్నారు. 'దీన్నిబట్టి చూస్తే ఏదో జరిగినట్టు అనిపిస్తున్నది. నిజం బయటకు రావాలంటే దర్యాప్తు జరగాలి' అని ఆయన అభిప్రాయపడ్డారు. విలువైన వస్తువులు ఉన్నాయా లేదా? అనే విషయాన్ని భాండాగారం పెట్టెలు తెరిచిన తర్వాతే తెలుస్తుందన్నారు. డూప్లికేట్ తాళం చెవులు ఇన్నర్ చాంబర్ తాళాలను తెరువలేకపోవడంపై దర్యాప్తు చేస్తామని ఒడిశా ప్రభుత్వం వెల్లడించింది.

మళ్లీ టైటానిక్ సాహస యాత్ర

- సముద్రగర్భంలో అన్వేషణకు అమెరికా బృందం
- 'ఓషియన్‌గేట్' ప్రమాదం తర్వాత మొదటిసారి
- టైటానిక్‌పై శాస్త్రీయ అధ్యయనం చేపట్టే ఆలోచన
- హైరిజల్యూషన్ ఫొటోలు తీయాలని ప్రణాళిక





న్యూయార్క్, జూలై 16: టైటానిక్! ఆధునిక మానవజాతి చరిత్ర మరువలేని విషాదం. నీలిసాగరాన వందేండ్లు గడిచినా ఇప్పటికీ ప్రపంచం నోళ్లలో నానుతున్న పేరు. ఈ ప్రమాదంపై నేటికీ అంతుచిక్కని ప్రశ్నలెన్నో. వీటికి సమాధానాలు కనుగొనేందుకు ఇప్పటికే ప్రయత్నాలు జరుగుతూనే ఉన్నాయి. తాజాగా ఆర్ఎంఎస్ టైటానిక్ ఇంక్ సంస్థ ఈ ప్రయత్నాన్ని తిరిగి ప్రారంభించాలని నిర్ణయించింది. సముద్రగర్భంలో మున్ముందు టైటానిక్ వద్దకు సాహసయాత్ర చేపట్టనున్నది. టైటానిక్‌కు సంబంధించిన మరింత సమాచారాన్ని రాబట్టి తరాలకు అందించాలనే లక్ష్యంతో ఈ యాత్ర చేపడుతున్నట్టు సంస్థ తెలిపింది. నిర్ ఏజీ వద్దకు ఓ బృందం బయలుదేరనున్నది. గత ఏడాది జూన్ 18న టైటానిక్‌ను చూసేందుకు బయలుదేరిన సబ్‌మెరైన్ ప్రమాదం తర్వాత టైటానిక్ వద్దకు జరుపుతున్న తొలి సాహసయాత్ర ఇదే కావడం విశేషం. ఓషియన్‌గేట్ టైటాన్ సబ్‌మెరైన్ ప్రమాదంలో ఐదుగురు మృతి చెందారు. జాడ గుర్తించడానికి 73 ఏండ్లు పట్టింది.

టైటానిక్ వద్దకు వెళ్లడమే ఓ సాహసం

ఇంగ్లండ్‌లోని సౌతాంప్టన్ నుంచి అమెరికాలోని న్యూయార్క్‌కు 2,224 మందితో బయలుదేరిన టైటానిక్ నౌక 1912 ఏప్రిల్ 14న ప్రమాదానికి గురయ్యింది. ఓ మంచుకొండను ఢీకొట్టి ఈ భారీ నౌక సముద్రగర్భంలో మునిగిపోయింది. దీని ఉత్తర అట్లాంటిక్ సముద్రంలో, కెనడాలోని న్యూఫౌండ్‌లాండ్ తీరంలో 3,800 మీటర్ల లోతులో టైటానిక్ శిథిలాలు ఉన్నట్టు 1985 సెప్టెంబరు 1న గుర్తించారు. అప్పటినుంచి టైటానిక్‌ను ఒకసారి చూడాలనే ఆసక్తి ప్రపంచవ్యాప్తంగా నెలకొన్నది. ఇప్పటివరకు దాదాపు 250 మంది మాత్రమే టైటానిక్‌ను చూడగలిగారు.

గత ఏడాది విషాదంగా ముగిసిన యాత్ర

టైటానిక్ శిథిలాలను చూసేందుకు గత ఏడాది జూన్‌లో ఓ పర్యాటక బృందం ఓషియన్‌గేట్ అనే కంపెనీకి చెందిన టైటాన్ అనే సబ్‌మెరైన్‌లో బయలుదేరింది. టైటానిక్ వద్దకు వెళ్తుండగానే ఈ సబ్‌మెరైన్ పేలిపోయింది. ఇందులో ఓషియన్‌గేట్ కంపెనీ యజమాని స్టాక్‌టన్ రష్ కూడా ఉన్నారు. అయితే, ఈ యాత్ర విషాదాంతం అయ్యింది. దాదాపు 5 రోజుల పాటు సెర్చ్ ఆపరేషన్ చేసిన తర్వాత 'టైటాన్' పేలిపోయిందని, ఇందులో ఉన్న ఐదుగురూ మరణించారని తేలింది. ఈ ప్రమాదం తర్వాత మొదటిసారి ఆర్ఎంఎస్ టైటానిక్ సంస్థ.. టైటానిక్‌పై అధ్యయనం కోసం ఒక బృందాన్ని పంపిస్తున్నట్టు ప్రకటించింది.

టైటానిక్ యాత్రకు ఆరుగురు సభ్యులు

టైటానిక్ శిథిలాలను హైరిజల్యూషన్‌లో ఫొటోలు తీసి టైటానిక్ చరిత్రను కాపాడాలని, శాస్త్రీయ అధ్యయనాలకు అందించాలనేది తమ లక్ష్యమని ఆర్ఎంఎస్ టైటానిక్ సంస్థ ప్రతినిధులు తెలిపారు. టైటానిక్‌లో ఉన్న వస్తువులను పొరకాకుండా రక్షించాలని, పాతవన్నీ కళాఖండాలను వెలికితీసేందుకు ఉన్న అవకాశాలను గుర్తిస్తామని చెప్తున్నారు. టైటానిక్ వద్దకు వెళ్లనున్న బృందంలో ఆరుగురు సభ్యులు ఉండనున్నారు. వీరిలో సముద్రం లోపల ఫొటోలు తీయడంలో నిపుణులైన శాస్త్రవేత్తలు ఉన్నారు. టైటానిక్‌పై అధ్యయనం చేస్తున్న ఎవాన్ కోవాక్స్, జేమ్స్ పెంక కూడా ఉన్నారు. ఈ యాత్ర కోసం రెండు రిమోట్‌లీ ఆపరేటెడ్ వెహికిల్స్(ఆర్‌ఓవీ)ను వినియోగించనున్నారు.

గవర్నర్, ప్రభుత్వానికి కాగ్ నివేదిక

2022 నాటి ఆడిట్‌ను అసెంబ్లీలో ప్రవేశపెట్టాలని సూచన

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో 2022 మార్చితో ముగిసిన ఆర్థిక సంవత్సరానికి 'తెలంగాణ రాష్ట్ర ప్రజారోగ్యానికి సంబంధించిన మౌలిక సదుపాయాలు, ఆరోగ్య సేవల నిర్వహణ' అంశంపై తయారు చేసిన నివేదికను మంగళవారం భారత్ కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ రాష్ట్ర గవర్నర్, ప్రభుత్వానికి పంపింది. ఈ నివేదికను వచ్చే అసెంబ్లీ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని పంపినట్టు కాగ్ తెలిపింది.

ఘోష్ కమిషన్ ముందు వెదిరె హాజరు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): కాళేశ్వరంపై దర్యాప్తు జరుపుతున్న జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ ముందు కేంద్ర జలశక్తి శాఖ సలహాదారు వెదిరె శ్రీరామ్ మంగళవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా తన వాదనను పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. మేడిగడ్డ, తుమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత, ప్రాజెక్టును తుమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు మార్చడానికి గల కారణాలపై సమాచారాన్ని అందజేసినట్టు చెప్పారు. తుమ్మిడిహట్టి వద్ద 160 టీఎంసీల నీటి లభ్యత ఉందని సీడబ్ల్యూసీ ఆమోదించిందని గుర్తుచేశారు. ఎన్డీఎస్‌ఏ ఇప్పటికే ఇచ్చిన రెండు నివేదికలు, వాటిపై రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై సమాచారాన్ని ఇచ్చినట్టు వెల్లడించారు.

రాగల ఐదు రోజులు భారీ వర్షాలు

హైదరాబాద్ వాతావరణ కేంద్రం

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో రాగల ఐదురోజులు భారీ నుంచి అతిభారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. సోమవారం దక్షిణ ఒడిశా పరిసరాల్లో ఉన్న అల్పపీడనం ప్రస్తుతం దక్షిణ ఛత్తీస్‌గఢ్‌ను ఆనుకొని విదర్భకు దగ్గరగా ఉపరితల ఆవర్తనం సముద్రమట్టానికి సగటున 5.8 కిలోమీటర్ల ఎత్తులో నైరుతి దిశగా వంగి ఉందని పేర్కొన్నది. 19న పశ్చిమ మధ్య ప్రాంతాలను ఆనుకొని వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉందని తెలిపింది. ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, జనగాం, ఖమ్మం, నల్లగొండ, వరంగల్, హన్మకొండ, సిద్దిపేట జిల్లాల్లో భారీ వర్షపాతం నమోదు కానున్నట్టు తెలిపింది.

- నాడు జలకళ



కేసీఆర్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టుతో నిండు చెక్‌డ్యామ్‌లు నీటితో కళకళలాడాయి. వర్షాభావ పరిస్థితులున్నా కాళేశ్వర జలాలను ఎదురెక్కించి వాగులు, వంకలకు జలకళ తీసుకొచ్చింది. 21వ ప్యాకేజీ కింద నిజామాబాద్ జిల్లా భీమ్‌గల్ శివారులోని కప్పలవాగును గోదావరి తరలించింది. తరలివచ్చిన గంగమ్మను చూసి రైతాంగం పులకించింది.

- నేడు ఇసుక దిబ్బలతో వెలవెల



నేడు కాంగ్రెస్ సర్కార్ కాళేశ్వరంలో మోటర్లు నడిపించకపోవడంతో చెక్‌డ్యామ్‌లు నీళ్లు లేక ఇసుక దిబ్బలతో వెలవెలబోయాయి. రేవంత్ సర్కార్‌కు ముందుచూపు లేకపోవడంతో కప్పలవాగు కళ తప్పింది. రైతాంగం ఆకాశం తోపాటు ప్రభుత్వం వైపు ఆశగా చూస్తున్నది. కానీ వారిని పట్టించుకునే వారేరి? కాళేశ్వరం జలాలను తెప్పించే వారేరి? - భీమ్‌గల్

ప్రేమోన్మాది దాడి బాధితులకు బీఆర్‌ఎస్ అండ

- అనాథలైన బిడ్డలకు కేటీఆర్ భరోసా
- పార్టీ నుంచి రూ. 5 లక్షల సాయం



దీపిక, మదన్‌ను ఓదారుస్తున్న బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్. చిత్రంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం 16 చింతలతండాలో ప్రేమోన్మాది చేతిలో దారుణహత్యకు గురైన నిరుపేద కుటుంబాన్ని ఆదుకునేందుకు బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ముందుకొచ్చారు. నిందితుడు నాగరాజు చేసిన దాడిలో తల్లిదండ్రులైన సుగుణ, శ్రీనివాస్ చనిపోవడంతో ఆ కుటుంబంలోని ఇద్దరు పిల్లలు దీపిక, మదన్ అనాథలయ్యారు. దాడిలో తీవ్రంగా గాయపడి కోలుకున్న పిల్లలిద్దరినీ మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి మంగళవారం కేటీఆర్ వద్దకు తీసుకొచ్చారు. కేటీఆర్ వారి ఆరోగ్యం గురించి వాకబు చేసి ధైర్యంగా ఉండాలని చెప్పారు. దీపిక, మదన్‌ల చదువు బాధ్యత తానే తీసుకుంటానని హామీ ఇచ్చారు. గ్రామ పంచాయతీలో వార్డు మెంబర్ అయిన సుగుణ బీఆర్‌ఎస్ క్రియాశీల కార్యకర్త కావడంతో పార్టీ తరఫున కుటుంబానికి రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని అందిస్తామని చెప్పారు. ఈ కుటుంబానికి భరోసా ఇచ్చేలా రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల సాయం అందించాలని కోరారు.

శ్రీను కుటుంబానికి అండగా ఉంటాం: కేటీఆర్

పాలకుర్తిరూరల్, జూలై 16: జనగామ జిల్లా పాలకుర్తి మండలం వావిలాల గ్రామంలో కోలా శ్రీను (33) మృతితో అనాథలైన ముగ్గురు చిన్నారులకు అండగా ఉంటామని బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ట్విట్టర్ వేదికగా ప్రకటించారు. ఆ కుటుంబానికి వ్యక్తిగతంగా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. కోలా శ్రీనుకు 12 ఏండ్ల క్రితం లలితతో వివాహమైంది. ముగ్గురు ఆడ బిడ్డలు రక్షిత, రిషిత, రితిక జన్మించారు. కూలి పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు. ఇటీవల శ్రీను అనారోగ్యానికి గురై గురువారం మృతి చెందారు. ఆర్థిక స్థోమత అంతంత మాత్రంగానే ఉండటంతో దహన సంస్కారాలు కూడా జరిపించలేని పరిస్థితి. దీంతో గ్రామస్థులు విరాళాలు సేకరించి దహన సంస్కారాలు నిర్వహించారు. ఈ విషయాన్ని బీఆర్‌ఎస్ నియోజకవర్గ సోషల్ మీడియా ఇన్‌చార్జి పెద్దికొండ వినయ్ ట్విట్టర్ ద్వారా కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించారు. వారి కుటుంబాన్ని వ్యక్తిగతంగా ఆదుకుంటామని ట్విట్టర్ వేదికగా హామీ ఇచ్చారు.

3.11కోట్ల 'సాయిశ్రీ' ఆస్తులు జప్తు

ఎస్‌బీహెచ్‌ని మోసగించిన కేసులో ఈడీ చర్య

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఎస్‌బీహెచ్(ఇప్పటి ఎస్‌బీఐ)ని మోసం చేసిన కేసులో సాయిశ్రీ ఇంజినీర్స్ ప్రైవేట్ లిమిటెడ్ ఎండీ సాగరాజు సూర్యనారాయణకు చెందిన రూ.3.11కోట్ల స్థిరాస్తులను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్(ఈడీ) అటాచ్ చేసింది. ఈ మేరకు మంగళవారం ఓ ప్రకటన విడుదల చేసింది. నకిలీ పత్రాలు సృష్టించి కల్పిత ఆస్తులను కొలాటరల్ ఆస్తులుగా చూపించి రూ.16కోట్లను ఎస్‌బీహెచ్‌ను మోసం చేయడంతో బ్యాంకు ప్రతినిధుల ఫిర్యాదు మేరకు సీబీఐ విచారణ చేపట్టింది. మోసం చేసిన సొమ్ములో కొంత ఎండీ, డైరెక్టర్ల ఖాతాలకు తరలించినట్టు విచారణలో తేలింది. సీబీఐ చార్జిషీటు ఆధారంగా పీఎంఎల్‌ఏ కింద కేసు నమోదు చేసిన ఈడీ, పలు దఫాలుగా ఆస్తులను జప్తు చేసింది.



సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీడియాతో మాట్లాడుతున్న జోగినీ శ్యామల

జోగినీలు, శివసత్తులపై దాడులు దేశ చరిత్రలో లేదు

- దాడికి నిరసనగా మహంకాళికి బోనాలు తీసుకుపోం
- ఆ తర్వాత జరిగే అరిష్టాలకు కాంగ్రెస్ ప్రభుత్వానిదే బాధ్యత
- కేసీఆర్ ప్రభుత్వ హయాంలోనే బోనాలకు అంతర్జాతీయ ఖ్యాతి
- జోగినీ శ్యామల వెల్లడి

హైదరాబాద్, జూలై 16: జోగినీలు, శివసత్తులపై దాడులు చేసిన చరిత్ర ఈ దేశంలోనే లేదని, కానీ బల్కంపేట ఎల్లమ్మ ఆలయ ప్రాంగణంలో తమపై జరిగిందని జోగినీ శ్యామల ఆవేదన వ్యక్తంచేశారు. సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా జరుపుకొనే బోనాల ఉత్సవాల్లో ఏటా తాము ఆనవాయితీగా పాల్గొంటున్నామని చెప్పారు. బల్కంపేట ఎల్లమ్మ కల్యాణోత్సవంలో పోలీసుల లాఠీచార్జి కారణంగా అమ్మవారికి సరైన నైవేద్యం అందలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఏ ప్రభుత్వ హయాంలోనూ జోగినీ, శివసత్తులు, పోతురాజులపై లాఠీచార్జీలు జరగలేదని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం తమను అమ్మవారిని దూరం చేశారని మండిపడ్డారు. ఓ వైపు అమ్మవారి కల్యాణం జరుగుతుండగానే మంత్రి కొండా సురేఖ రాహుల్ గాంధీ, సోనియా గాంధీలకు కృతజ్ఞతలు తెలపాలని అడగడంపై ఈ వేడుకల్లో వారికి ఆవగాహన ఉందా? అని ప్రశ్నించారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బోనాల వేడుకలకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రాముఖ్యం లభించిందని గుర్తుచేశారు. దాడిపై ఫిర్యాదు చేసి వారం రోజులైనా ఇంతవరకు సమాధానం రాలేదని, ప్రభుత్వం ఈ ఘటనపై విచారణ జరిపించి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమపై జరిగిన లాఠీచార్జిని నిరసిస్తూ ఈ ఏడాది ఉజ్జయినీ మహంకాళి దేవాలయానికి బోనాలు తీసుకువెళ్లకూడదని ప్రకటించారు. ఆ తర్వాత జరిగే అరిష్టాలకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, సీఎం రేవంత్‌రెడ్డి స్పష్టమైన హామీ ఇచ్చేవరకు ఆందోళన ఆగదని హెచ్చరించారు.

ఆంధ్రప్రదేశ్‌లో ఆగస్టు 15 నుంచి 'ఫ్రీబస్'

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఏపీలో ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకాన్ని ప్రారంభిస్తున్నట్టు మంత్రి అనగాని సత్యప్రసాద్ ట్వీట్ చేశారు. తెలంగాణ విధానమే సరిపోతుందని ఆర్టీసీ అధికారులు భావిస్తున్నట్టు సమాచారం.

ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లుకు మంత్రివర్గం ఆమోదం

ఏపీ సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళవారం జరిగిన క్యాబినెట్ భేటీలో ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్ రద్దు బిల్లు, కొత్త ఇసుక పాలసీ, ఇతర ప్రతిపాదనలకు మంత్రివర్గ భేటీలో ఆమోదముద్ర వేశారు.

టీటీడీ జేఈవోగా వెంకయ్య చౌదరి



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) జేఈవోగా 2005 బ్యాచ్‌కు చెందిన ఐఆర్‌ఎస్ అధికారి వెంకయ్య చౌదరి నియమితులయ్యారు. వెంకయ్య చౌదరిని డిప్యూటేషన్‌పై ఏపీకి పంపేందుకు కేంద్రప్రభుత్వం మంగళవారం ఆమోదం తెలిపింది. ఆయన డిప్యూటేషన్‌పై మూడేండ్ల పాటు పనిచేయనున్నారు.

33 రకాల సన్నాలకు బోనస్

జాబితా విడుదల చేసిన వ్యవసాయ శాఖ

హైదరాబాద్, జూలై 16(నమస్తే తెలంగాణ): సన్నరకం ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ ఇస్తామని ప్రకటించిన ప్రభుత్వం.. ఏఏ సన్నాలకు బోనస్ వర్తిస్తుందనే అంశంపై స్పష్టత ఇచ్చింది. ఈ మేరకు 33 సన్న రకం ధాన్యాన్ని గుర్తించింది. ఇవే కాకుండా నిబంధనలకు అనుకూలంగా ఉన్నటువంటి మిగిలిన రకాలను కూడా సన్నాలుగానే పరిగణిస్తామని పేర్కొంది. కెర్నల్ ఎల్/బీ రేషియో ప్రకారం సన్నాలను గుర్తించనుంది. గింజ పొడవు 6 మి.మీ , వెడల్పు 2 మి. మీ కన్నా తక్కువగా, ఎల్/బీ రేషియో 2.5 కన్నా ఎక్కువగా ఉంటే సన్నాలుగా గుర్తిస్తామని స్పష్టం చేసింది.

సన్నాల జాబితా...

సిద్ది(WGL44), కంపాసాగర్ వరి-1(KPS2874), సాంబ మసూరి (BPT 5204), జగిత్యాల వరి-3 (JGL27356), జగిత్యాల వరి-2 (JGL28545), వరంగల్ సాంబ (WGL 14), వరంగల్ సన్నాలు (WGL 32100), జగిత్యాల్ మసూరి (JGL 11470), పొలాస ప్రభ (JGL 384), కృష్ణ (RNR 2458), మానేరు సోనా (JGL 3828), తెలంగాణ సోనా (RNR 15048), వరంగల్ వరి-1119, కూనారం వరి-2 (KNM 1638), వరంగల్ వరి-2 (WGL 962), రాజేంద్రనగర్ వరి-4 (RNR 21278), కూనారం వరి-1 (KNM 733), జగిత్యాల సన్నాలు (JGL 1798), జగిత్యాల సాంబ (JGL 3844), కరీంనగర్ సాంబ (JGL 3855), అంజన (JGL 11118), నెల్లూరు మసూరి (NLR 34449), ప్రద్యుమ్న (JGL 17004), సుగంధ సాంబ (RNR 2465), కోదండ (RNR 2354), సోమనాథ్ (WGL 347), ఆర్ఎన్ఆర్ 31479 (PRC), కేఎంఎస్ 6251 (PRC), జేజీఎల్ 33124 (PRC), హెచ్ఎంటీ సోనా, మారుటేరు సాంబ (MTU 1224), మారుటేరు మసూరి (MTU 1262), ఎంటీయూ 1271.

సంక్షిప్త వార్తలు

• స్విగ్గీ, జొమాటోలో మద్యం డోర్ డెలివరీ!

న్యూఢిల్లీ, జూలై 16: నచ్చిన ఫుడ్‌ను స్విగ్గీ, జొమాటోలలో తెప్పించుకున్నట్టే.. ఇకపై మద్యాన్ని (పరిమిత స్థాయిలో) కూడా డోర్ డెలివరీ ద్వారా తెప్పించుకునే రోజు త్వరలో రాబోతున్నది. మనకు నచ్చిన మద్యం బ్రాండ్‌ను ఆన్‌లైన్ యాప్‌లో ఆర్డర్ చేసి పొందవచ్చు! న్యూఢిల్లీ, కర్ణాటక, హర్యానా, పంజాబ్, తమిళనాడు, గోవా, కేరళలో పైలట్ ప్రాజెక్ట్ కింద అమలుచేసేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ-కామర్స్ సంస్థలతో మద్యం తయారీ కంపెనీలు చర్చలు జరుపుతున్నాయని పరిశ్రమ వర్గాలు మంగళవారం మీడియాకు వెల్లడించాయి.

• భారత మార్కెట్‌లోకి ఒబెసిటీ డ్రగ్ టర్‌జెపటైడ్!

న్యూఢిల్లీ, జూలై 16: బరువు తగ్గటంలో అద్భుత ఔషధంగా భావిస్తున్న 'టర్‌జెపటైడ్' ఔషధం.. త్వరలో భారత్‌లోనూ అందుబాటులోకి రాబోతున్నది. భారత్‌లో ఈ ఔషధం అమ్మకాలకు సంబంధించి ఫార్మా కంపెనీ 'ఎలి లిల్లీ'కి కేంద్రం త్వరలోనే గ్రీన్ సిగ్నల్ ఇవ్వనున్నది. ఈ ఔషధాన్ని ఇండియాలో టైప్-2 డయాబెటిస్ రోగుల చికిత్స కోసం ప్రధానంగా వాడాలని సూచిస్తున్నా, ఒబెసిటీతో బాధపడుతున్న వారికి దీనిని ఉపయోగించవచ్చునని నిపుణులు చెబుతున్నారు. అయితే ఈ ఔషధాన్ని పెద్ద మొత్తంలో తీసుకున్న రోగుల్లో సైడ్ ఎఫెక్ట్స్ కూడా ఉన్నాయని ప్రపంచవ్యాప్తంగా జరిగిన క్లినికల్ ట్రయల్స్ చెబుతున్నాయి. భారత్‌లోని డ్రగ్ రెగ్యులేటరీ నిపుణుల కమిటీ కొద్ది రోజుల క్రితం 'టర్‌జెపటైడ్' ఔషధం అమ్మకాలకు ప్రాథమికంగా ఆమోదం తెలిపినట్టు సమాచారం.

• అనారోగ్యకర ఆహారాన్ని నిషేధించండి: యూజీసీ

న్యూఢిల్లీ: ఉన్నత విద్యా సంస్థలలో అనారోగ్యకరమైన ఆహార పదార్థాల అమ్మకాన్ని నిషేధించాలని యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) అడ్వైజరీ జారీ చేసింది. ప్రస్తుతం దేశంలో అనారోగ్యకరమైన ఆహార అలవాట్ల కారణంగానే ప్రతి నలుగురిలో ఒకరు ఊబకాయం, మధుమేహం వంటి వ్యాధులతో బాధపడుతున్నారని ఐసీఎంఆర్ నివేదికలో పేర్కొన్న విషయాన్ని గుర్తు చేస్తూ.. వీటితో పాటు పలు అసంక్రమిత వ్యాధులకు కూడా ఇవి హేతువుగా మారుతున్నాయని తెలిపింది.

• 'డ్యూటీలో ముస్లింలు గడ్డంతో ఉండటం తప్పుకాదు'

చెన్నై: మతాచారాలకు అనుగుణంగా గడ్డం కలిగి ఉండటం తప్పేమీ కాదని, అలా ఉన్న పోలీసులపై ఎలాంటి క్రమశిక్షణా చర్యలు చేపట్టవద్దని మద్రాస్ హైకోర్టు తమిళనాడు పోలీస్ శాఖను ఆదేశించింది. ఈ సందర్భంగా న్యాయస్థానం 1957 మద్రాస్ పోలీస్ గెజిట్ 1967ను ప్రస్తావిస్తూ ముస్లింలు విధి నిర్వహణలో గడ్డంతో ఉండవచ్చునని, అయితే కత్తిరించిన, చక్కనైన గెడ్డంతో ఉండాలని ఆదేశించింది. మక్కా నుంచి వచ్చిన తర్వాత గెడ్డంతో డ్యూటీకి హాజరైన ఓ కానిస్టేబుల్‌పై అధికారులు చర్య తీసుకోవడాన్ని సవాల్ చేస్తూ దాఖలైన పిటిషన్‌ను విచారించిన హైకోర్టు గడ్డంతో విధులకు హాజరవ్వటంలో ఎలాంటి తప్పులేదని స్పష్టం చేశారు.

మళ్లీ చలో ఢిల్లీ

మరోసారి ఢిల్లీ ర్యాలీకి సిద్ధమైన రైతు సంఘాలు

శంభు వద్ద బారికేడ్లను తొలగించగానే ముందుకు

డిమాండ్లు సాధించే వరకు ఉద్యమం ఆపేది లేదు

బీకేయూ నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ స్పష్టీకరణ



చండీగఢ్/ధర్మపతి శంభుశంకర్‌నగర్, జూలై 16: దేశ రాజధాని ఢిల్లీ సరిహద్దుల్లో మరోసారి ఉద్రిక్త పరిస్థితులు తలెత్తే అవకాశాలు కనిపిస్తున్నాయి. రైతుల 'ఢిల్లీ చలో' సందర్భంగా ఈ ఏడాది ఫిబ్రవరిలో హర్యానాలో అంబాలా సమీపంలోని శంభు సరిహద్దు వద్ద జాతీయ రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లు, ఇతర దిగ్బంధనాలను తొలగించిన తర్వాత.. మరోసారి ఢిల్లీకి ర్యాలీ చేపట్టేందుకు రైతు సంఘాలు సిద్ధమయ్యాయి. శంభు సరిహద్దు వద్ద జాతీయ రహదారిని తెరిచిన వెంటనే రైతులు మళ్లీ చలో ఢిల్లీ చేపడుతారని భారతీయ కిసాన్ యూనియన్ ఏక్తా సిద్ధూపూర్, సంయుక్త కిసాన్ మోర్చా(నాన్ పొలిటికల్) నేత జగ్జీత్ సింగ్ దల్లేవాల్ మంగళవారం వెల్లడించారు. పంటలకు కనీస మద్దతు ధర, ఇతర డిమాండ్ల పరిష్కారం అయ్యేంత వరకు రైతాంగ ఉద్యమం ఆగేది లేదని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ప్రయాణికుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని శంభు సరిహద్దు వద్ద రహదారిపై ఏర్పాటు చేసిన బారికేడ్లను వారం రోజుల్లో తొలగించాలని పంజాబ్-హర్యానా హైకోర్టు ఇటీవల హర్యానా ప్రభుత్వాన్ని ఆదేశించిన నేపథ్యంలో దల్లేవాల్ ఈ మేరకు ప్రకటన చేశారు. ఫిబ్రవరిలో ఎస్కేఎం(నాన్ పొలిటికల్), కిసాన్ మజ్దూర్ మోర్చా(కేఎంఎం) ఆధ్వర్యంలో రైతులు చేపట్టిన 'ఢిల్లీ చలో'ను పోలీసులు పంజాబ్-హర్యానాలోని శంభు సరిహద్దు వద్ద అడ్డుకోవడంతో ఆ నెల 13 నుంచి రైతులు అక్కడే బైఠాయించి ఆందోళనలు కొనసాగిస్తున్న విషయం తెలిసిందే.

జంతర్‌మంతర్ లేదా రామ్‌లీలా మైదానంలో...

ర్యాలీగా ఢిల్లీ చేరిన తర్వాత జంతర్‌మంతర్ లేదా రామ్‌లీలా మైదానంలో శాంతియుత ఆందోళనలు కొనసాగిస్తామని జగ్జీత్ సింగ్ దల్లేవాల్ వెల్లడించారు. బారికేడ్ల తర్వాత తాము కొనసాగించే ర్యాలీని మళ్లీ అడ్డుకొన్నా, రోడ్లను దిగ్బంధించినా ప్రభుత్వానిదే బాధ్యత అని ఆయన ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ ఏడాది మార్చిలో ఆందోళనల సందర్భంగా పోలీసులు అరెస్టు చేసిన నవదీప్ సింగ్‌కు సంఘీభావంగా బుధ, గురువారాల్లో శాంతియుత ఆందోళనలు చేపడుతామని తెలిపారు. నవదీప్ సింగ్‌పై పోలీసులు అల్లర్లు, హత్యాయత్నం వంటి తీవ్రమైన ఆభియోగాలు మోపారు. హైకోర్టు ఆదేశాలను హర్యానా ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేయడంపై దల్లేవాల్ స్పందిస్తూ.. రోడ్లను బ్లాక్ చేసింది ప్రభుత్వమేనని, రైతులు కాదని అన్నారు. ఫిబ్రవరిలో రైతులు, పోలీసులకు మధ్య జరిగిన ఘర్షణల్లో మరణించిన రైతు శుభ్‌కరణ్ సింగ్ మృతిపై దర్యాప్తునకు ఏర్పాటు చేసిన కమిటీపై ఆయన ప్రశ్నలు లేవనెత్తారు.

ఎంఎస్పీ పెంచక ఇబ్బందుల్లో చక్కెర పరిశ్రమ

కేంద్ర ప్రభుత్వం గత ఐదేండ్లుగా మద్దతు ధరను పెంచకపోవడంతో దేశంలోని చక్కెర పరిశ్రమ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నదని షుగర్ యూనిట్స్ ఫెడరేషన్ ఆవేదన వ్యక్తం చేసింది. నేషనల్ ఫెడరేషన్ ఆఫ్ కోఆపరేటివ్ షుగర్ ఫ్యాక్టరీస్ లిమిటెడ్ డైరెక్టర్ ప్రకాశ్ దండేగాంకర్ మంగళవారం మీడియాతో మాట్లాడుతూ కేంద్రం త్వరితగతిన నిర్ణయాలు తీసుకోకపోవడంతో షుగర్ ఇండస్ట్రీలో వర్కింగ్ క్యాపిటల్‌లో స్వల్ప మార్జిన్లు, అప్పులు వంటి సమస్యలు మళ్లీ తలెత్తే అవకాశం ఉంటుందన్నారు. ప్రభుత్వం చెరకు ఎఫ్‌ఆర్‌పీని మూడుసార్లు పెంచిందని, అయితే చక్కెర ఎంఎస్పీని పెంచలేదని పేర్కొన్నారు. గత ఐదేండ్లుగా అన్ని రాష్ట్రాల ఫెడరేషన్లు డిమాండ్ చేస్తున్నా, ప్రభుత్వం నుంచి ఎలాంటి సానుకూల స్పందన లేదని విమర్శించారు. చెరకు, రవాణా, లేబర్ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో చక్కెర ఉత్పత్తి ఖర్చుగా కేజీకి కనీసం రూ.41 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు.

ఒమన్ తీరంలో ఓడ బోల్తా

- 16 మంది ఆచూకీ గల్లంతు
- వీరిలో 13 మంది భారతీయులు

మస్కట్, జూలై 16: ఒమన్ తీరంలో చమురు ట్యాంకర్లతో ప్రయాణిస్తున్న ప్రెస్టీజ్ ఫాల్కాన్ అనే ఓడ సోమవారం బోల్తా పడింది. ఈ ఓడలో ఉన్న 16 మంది సిబ్బంది గల్లంతయ్యారని ఒమన్ మారిటైమ్ సెక్యూరిటీ సెంటర్(ఎంఎస్‌సీ) తెలిపింది. ఇందులో 13 మంది భారతీయులు కాగా, మరో ముగ్గురు శ్రీలంకకు చెందిన వారుగా గుర్తించారు. వీరి ఆచూకీ కోసం సెర్చ్ ఆపరేషన్ కొనసాగుతున్నది. కొమొరోస్‌కు చెందిన ఈ ఓడ యెమన్‌లోని ఓడరేవు నగరమైన ఏడెన్‌కు వెళ్తున్నట్టు తెలిసింది. రాయ్ ముక్రమ్‌కు ఆగ్నేయం వైపు 25 నాటికల్ మైళ్ల దూరంలో ఈ ఘటన జరిగింది. ఓడ బోల్తా పడటానికి కారణం ఇంకా తెలియరాలేదు. ఓడ ఆచూకీ కోసం గాలింపు చర్యలు జరుగుతున్నాయి.

మస్కట్‌లో మసీదు వద్ద కాల్పులు.. భారతీయుడు మృతి

మసీదు లక్ష్యంగా ఒమన్ రాజధాని మస్కట్‌లో దుండగులు జరిపిన కాల్పుల్లో ఆరుగురు మరణించగా, 30 మందికి పైగా గాయపడ్డారు. మృతుల్లో ఒకరు భారతీయుడు, నలుగురు పాకిస్థానీయులు ఉన్నారు. కాల్పులకు పాల్పడ్డ వారిలో ముగ్గురు దుండగులను కాల్చి చంపినట్టు పోలీసులు తెలిపారు. వాడీ కబీర్ ప్రాంతంలోని ఇమామ్ అలీ మసీద్ బయట సోమవారం రాత్రి స్థానికులు మతపరమైన వేడుక జరుపుకుంటుండగా ఈ కాల్పులు జరిగాయి. మృతి చెందిన భారతీయుని కుటుంబానికి సహాయ సహకారాలను అందించనున్నట్టు భారత రాయబార కార్యాలయం పేర్కొంది.

కూలీలుగా వేషం మార్చి.. దొంగల ముఠా ఆట కట్టించి

- పుణె పోలీసుల రహస్య ఆపరేషన్
- చోరీకి గురైన 100 బైకులు స్వాధీనం



ముంబై, జూలై 16: వ్యవసాయ కూలీలుగా మారు వేషం ధరించిన పోలీసులు, పుణె ద్విచక్ర వాహనాల్ని దొంగిలిస్తున్న ముఠాను అత్యంత చాకచక్యంగా పట్టుకున్నారు. గత ఏడాది మార్చి-ఏప్రిల్‌లో పుణె పోలీస్ క్రైం బ్రాంచ్‌లోని ఏడుగురు సభ్యులు రహస్య ఆపరేషన్ చేపట్టి.. దొంగల ముఠాలో ప్రధాన వ్యక్తి అజయ్ రమేశ్ షిండేను పట్టుకున్నారు. దొంగతనం చేసిన 100 బైకులను స్వాధీనం చేసుకొని.. నెల రోజులపాటు ఆరా తీయగా, ఓ కామర్స్ గ్రాడ్యుయేట్ నేతృత్వంలో నలుగురు వ్యక్తులు గ్యాంగ్‌గా ఏర్పడి చేస్తున్న తతంగం బయటపడింది. దొంగిలించిన వాహనాల్ని దారాశివ్, లాతూర్, బీడ్ జిల్లాల్లో గ్రామస్థులకు అమ్ముతున్నట్టు పోలీసు విచారణలో తేలింది. రహస్య ఆపరేషన్‌లో భాగంగా కూలీలుగా మారిన పోలీసులు.. పొలాల్లో పంట వేసుకుంటూ, స్థానికులతో కలిసి కొన్ని సార్లు కూలి పనులకు కూడా వెళ్లారని తెలిపింది.

యూపీలో ముదురు జంట ప్రేమ

10 మంది పిల్లలున్న వ్యక్తితో ఆరుగురు సంతానం ఉన్న మహిళ జంప్

కాస్‌గంజ్: ప్రేమ గుడ్డిది అంటుంటారు. ఇది యువత విషయంలో నిజమైనా.. తాము కూడా తక్కువ కామని యూపీలో ఒక ముదురు ప్రేమజంట నిరూపించింది. సాక్షాత్తూ పెళ్లయ్యి 10 మంది పిల్లలున్న వ్యక్తి... పెళ్లయ్యి ఆరుగురు సంతానం ఉన్న మరో మహిళతో కలిసి ప్రేమాయణం సాగించి ఇద్దరూ జంప్ కావడం ఆశ్చర్యమైతే.. ఆ మహిళ తన కుమారుడి కాబోయే అత్త కావడం మరో ట్విస్టు. యూపీలోని కాస్‌గంజ్‌లో కూలిపని చేసుకునే వ్యక్తి, ఈ-రిక్షా డ్రైవర్‌గా చేసే షకీల్ 28 ఏండ్లుగా స్నేహితులు. తన కుమారుడికి అతని కుమార్తెనిచ్చి చేద్దామని షకీల్ అడగడంతో ఆయన కూడా అంగీకరించారు. జూన్ 17న వివాహం చేద్దామని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో షకీల్, స్నేహితుని భార్య తరచూ మాట్లాడుకునే వారు. ఈ లోగా ఇరు కుటుంబాలకు షాక్ ఇస్తూ జూన్ 8న షకీల్, పెళ్లికుమార్తె తల్లి(35) లేచిపోయారు. 10 మంది సంతానం ఉన్న షకీల్, ఆరుగురు పిల్లలున్న పెండ్లికుమార్తె తల్లి ఇలా చేయడం చూసి బంధువులు, చుట్టుపక్కల వారు ముక్కున వేలేసుకున్నారు. కాగా, పెండ్లికుమార్తె తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేయగా, వారిద్దరూ ఈ ముదురు ప్రేమ జంట కోసం గాలిస్తున్నారు.

సైబర్ నేరగాళ్ల నుంచి ఇలా రక్షణ!

ఐఫోన్ యూజర్లకు యాపిల్ సూచనలు



న్యూఢిల్లీ, జూలై 16: సైబర్ మోసాలు విపరీతంగా పెరుగుతున్న నేపథ్యంలో మోసగాళ్ల వలకు చిక్కకుండా ఉండేందుకు ఐఫోన్ వినియోగదారులకు యాపిల్ సంస్థ పలు సూచనలు చేసింది. ఈ మేరకు కంపెనీ సెక్యూరిటీ డాక్యుమెంట్‌ను అప్‌డేట్ చేసింది. యాపిల్ సూచించిన జాగ్రత్తలు ఇవి..

1. మోసపూరిత ఈమెయిల్స్‌ను గుర్తించేందుకు గానూ ఈమెయిల్‌కు స్పందించే ముందు అది ఏ మెయిల్ ఐడీ నుంచి వచ్చిందనేది ధ్రువీకరించుకోవాలి.
2. 'మీ ఫోన్‌లో సెక్యూరిటీ సమస్య ఉంది' అంటూ వచ్చే పాప్‌అప్ యాడ్లను క్లిక్ చేయవద్దు. ఇవి చాలా వరకు మోసపూరితమైనవని అయ్యే అవకాశం ఉంది.
3. 'యాపిల్ సపోర్ట్' పేరుతో మోసగాళ్లు ఫోన్లు, మెసేజీలు చేయవచ్చు. వీటి పట్ల అప్రమత్తంగా ఉండాలి.
4. ఉచితంగా లేదా ఏదైనా బహుమతి వచ్చిందని వచ్చే ప్రకటనలను నమ్మి మోసపోవద్దు.
5. గుర్తుతెలియని వ్యక్తుల నుంచి వచ్చే 'క్యాలెండర్ ఇన్వైట్'లను తిరస్కరించాలి.
6. పాస్‌వర్డ్‌లు, సెక్యూరిటీ కోడ్‌లను తెలియని వెబ్‌సైట్‌లలో ఎంటర్ చేయొద్దు.
7. యాపిల్ ఐడీకి టూ ఫ్యాక్టర్ అథెంటికేషన్ పెట్టుకోవాలి. కాంటాక్ట్ సమాచారాన్ని ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలి.
8. సాఫ్ట్‌వేర్‌ను కేవలం నమ్మకమైన మార్గాల్లో మాత్రమే డౌన్‌లోడ్ చేసుకోవాలి.

నీతి ఆయోగ్ పునర్వ్యవస్థీకరణ

న్యూఢిల్లీ, జూలై 16: కేంద్రంలో మూడో సారి అధికారం చేపట్టిన మోదీ ప్రభుత్వం మంత్రి మండలిలో మార్పుల తర్వాత మంగళవారం నీతి ఆయోగ్‌ను పునర్వ్యవస్థీకరించింది. ఇందులో చైర్ పర్సన్‌గా ప్రధాని నరేంద్ర మోదీ కొనసాగుతారు. వైస్‌చైర్మన్, పూర్తికాల సభ్యుల విషయంలో ఎలాంటి మార్పులు ఉండవు. వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్‌ను కొత్త ఎక్స్ అఫీషియో సభ్యునిగా చేర్చగా, ఆరోగ్య శాఖ మంత్రి జగత్ ప్రకాశ్ నడ్డా, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామిని నీతి ఆయోగ్‌లో భాగస్వాములను చేశారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ నోటిఫికేషన్ జారీ చేసింది. ఈ సవరించిన కూర్పు తర్వాత సుమన్ కే బెర్రీ వైస్‌చైర్మన్‌గా, వీకే సారస్వత్, రమేశ్ చంద్, వీకే పాల్, అరవింద్ విర్మానీలు పూర్తికాల సభ్యులుగా కొనసాగుతారు.

పూజా ఖేద్కర్ శిక్షణ నిలుపుదల



ముంబై, జూలై 16 (నమస్తే తెలంగాణ): ఇటీవల వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ట్రైనీ ఐఏఎస్ అధికారిణి పూజా ఖేద్కర్ వ్యవహారంలో కీలక పరిణామం చోటుచేసుకొన్నది. అక్రమాలతో ఆమె ఐఏఎస్ ఉద్యోగం సంపాదించారన్న ఆరోపణలపై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టారు. ట్రైనీ ఐఏఎస్‌గా మహారాష్ట్రలో ఆమెకు శిక్షణను నిలిపివేసి జూలై 23లోపు తిరిగి ముస్సోరిలోని లాల్ బహదూర్ శాస్త్రి నేషనల్ అకాడమీ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్‌కు వెనక్కి రావాలని ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ మేరకు జనరల్ అడ్మినిస్ట్రేషన్ విభాగం ఓ ప్రకటన విడుదల చేసింది. మరో వైపు పుణె కలెక్టర్ తనను వేధిస్తున్నారని ఖేద్కర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు.

ఎస్బీఐ ఎఫ్డీలపై 7.25 శాతం వడ్డీ

న్యూఢిల్లీ, జూలై 16: దేశీయ బ్యాంకింగ్ దిగ్గజం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా(ఎస్బీఐ) మరో కీలక నిర్ణయం తీసుకున్నది. డిపాజిట్లను ఆకట్టుకోవాలనే ఉద్దేశంతో ప్రత్యేక డిపాజిట్ స్కీం 'అమృత వృష్టి'ను అందుబాటులోకి తీసుకొచ్చింది.



వచ్చే ఏడాది మార్చి 31 వరకు అమలులో ఉండనున్న ఈ ప్రత్యేక స్కీంపై అధిక వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. 444 రోజుల కాలపరిమితితో డిపాజిట్లు చేసిన వారికి 7.25 శాతం వడ్డీని చెల్లించనున్నది. సీనియర్ సిటిజన్లకు మరో అర శాతం వడ్డీని ఆఫర్ చేస్తున్నది బ్యాంక్. స్వల్పకాలంలో అధిక రిటర్నులు పొందేది ఈ ప్రత్యేక స్కీంని బ్యాంకింగ్ వర్గాలు వెల్లడించాయి. ఎస్బీఐ శాఖలతోపాటు యోనో ఎస్బీఐ, యోనో లైట్(మొబైల్ బ్యాంకింగ్ యాప్స్), ఎస్బీఐ ఇంటర్నెట్ బ్యాంకింగ్ ద్వారా డిపాజిట్ చేసుకోవచ్చును. రిటైల్ ఇన్వెస్టర్లకు, అధిక రిటర్నులు ఆశిస్తున్న వారికి ఇది మేలైనదని ఎస్బీఐ చైర్మన్ దినేశ్ ఖారా తెలిపారు.

జియోకు 22 లక్షల మంది జత



న్యూఢిల్లీ, జూలై 16: టెలికం దిగ్గజాలైన రిలయన్స్ జియో, భారతీ ఎయిర్టెల్ మొబైల్ సబ్స్క్రైబర్లను ఆకట్టుకోవడంలో దూసుకుపోతున్నాయి. మే నెల చివరినాటికి ఈ రెండు సంస్థల నెట్వర్క్ను 34.4 లక్షల మంది ఎంచుకున్నారు. వొడాఫోన్ ఐడియా మాత్రం కస్టమర్లను కోల్పోతున్నది. ట్రాయ్ తాజాగా విడుదల చేసిన నివేదికలో ఈ విషయాన్ని వెల్లడించింది. జియో కొత్త 21.9 లక్షల మంది చేరగా దీంతో మొత్తం సబ్స్క్రైబర్ల సంఖ్య 47.46 కోట్లకు చేరుకున్నారు. భారతీ ఎయిర్టెల్కు 12.5 లక్షల మంది చేరారు. వొడాఫోన్ ఐడియా మాత్రం 9.24 లక్షల మంది వైర్లెస్ యూజర్లను కోల్పోయింది. ఐదే నెలలో మొబైల్ నంబర్ పోర్టబిలిటీ చేసుకునే వారి సంఖ్య 97.36 కోట్ల నుంచి 98.56 కోట్లకు చేరుకున్నారు. అలాగే బ్రాడ్బ్యాండ్ సబ్స్క్రైబర్లు 93.5 కోట్లకు చేరారు.

జోరుగా.. హుషారుగా..

రికార్డు స్థాయికి చేరుకున్న సూచీలు



ముంబై, జూలై 16: దేశీయ స్టాక్ మార్కెట్లు వరుసగా మూడోరోజు లాభాల్లో ముగిశాయి. ఎఫ్ఎంసీజీ, టెలికం, ఐటీ రంగ షేర్ల నుంచి లభించిన మద్దతుతో మరో నూతన శిఖరానికి చేరుకున్నాయి. ఇంట్రాడేలో 233 పాయింట్లు పెరిగిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 51.69 పాయింట్లు అందుకొని 80,716.55 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ సైతం 26.30 పాయింట్లు ఎగబాకి రికార్డు స్థాయి 24,613 వద్ద ముగిసింది. రికార్డు స్థాయికి చేరుకున్న సూచీలకు రిలయన్స్, కొటక్ బ్యాంక్ షేర్ల పతనమవడం భారీ లాభాలను నియంత్రించగలిగాయి. ఈ నెల చివర్లో ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను తగ్గించే అవకాశాలు ఉన్నట్లు వచ్చిన సంకేతాలతో విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు ఈక్విటీల్లోకి భారీగా నిధులు కుమ్మరించారు. అలాగే బ్లూచిప్ సంస్థల ఆశాజనక ఆర్థిక ఫలితాలు మార్కెట్లకు ఉత్సాహాన్నిచ్చాయి. మరోవైపు, మార్కెట్లో హెచ్యూఎల్ 2.7 శాతం పెరిగి టాప్ గెయినర్గా నిలిచింది. దీంతోపాటు భారతీ ఎయిర్టెల్, టెక్ మహీంద్రా, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, ఐసీఐసీఐ బ్యాంక్, ఐటీసీ, ఏషియన్ పెయింట్స్ లాభాల్లో ముగిశాయి. మరోవైపు, కొటక్ బ్యాంక్, రిలయన్స్ ఇండస్ట్రీస్, ఎన్టీపీసీ, అల్ట్రాటెక్ సిమెంట్, పవర్గ్రిడ్ షేర్లు నష్టాల్లోకి జారుకున్నాయి. రంగాలవారీగా యుటిలిటీ, ఎఫ్ఎంసీజీ, టెలికమ్యూనికేషన్, టెక్నాలజీ, ఐటీ రంగ షేర్లు రెండు శాతం వరకు లాభపడ్డాయి. ఆర్థిక సేవలు, యుటిలిటీ, బ్యాంకింగ్, క్యాపిటల్ రంగ షేర్లు నష్టాల్లో ముగిశాయి.

నేడు మార్కెట్లకు సెలవు

మొహర్రం సందర్భంగా బుధవారం స్టాక్ మార్కెట్లు సెలవుపాటించనున్నాయి.



పసిడి హై జంప్

ఒక్కరోజే తులం రూ.550 పెరుగుదల
రూ.75,700 పలికిన ధర

న్యూఢిల్లీ, జూలై 16: బంగారం ధరలు పరుగులు పెడుతూనే ఉన్నాయి. మంగళవారం ఒక్కరోజే 24 క్యారెట్ (99.9 స్వచ్ఛత) 10 గ్రాముల పుత్తడి రేటు రూ.550 ఎగసింది. దీంతో దేశ రాజధాని నగరం న్యూఢిల్లీలో తులం రూ.75,700 పలికింది. 22 క్యారెట్ (99.5 స్వచ్ఛత) బంగారం రూ.75,350గా ఉన్నది. అంతర్జాతీయ మార్కెట్లలో పెరిగిన డిమాండ్, దేశీయంగా నగల వర్తకుల నుంచి ఉన్నందున కొనుగోళ్లు.. పసిడి విలువను పైపైకి తీసుకెళ్తున్నాయి. ఈ క్రమంలోనే వరుసగా ఐదో రోజూ రేట్లు పెరిగాయి. గత 5 సెషన్లలో 1,300 పెరగడం గమనార్హం. కాగా, అఖిల భారత సరాఫా అసోసియేషన్ వివరాల ప్రకారం సోమవారం ఢిల్లీలో 99.9 స్వచ్ఛత కలిగిన గోల్డ్ ధర 10 గ్రాములు రూ.75,150 వద్ద ఉన్నది.

హైదరాబాద్లో..

ఢిల్లీతో పోల్చితే హైదరాబాద్లో బంగారం ధరలు తక్కువగా ఉన్నాయి. 10 గ్రాముల 24 క్యారెట్ పుత్తడి రేటు రూ.74,020గా ఉన్నది. సోమవారం ముగింపుతో చూస్తే రూ.380 పెరిగింది. అలాగే 22 క్యారెట్ ధర రూ.350 పెరిగి రూ.67,850గా నమోదైంది. నిజానికి ఇక్కడ 2-3 రోజుల నుంచి ధరలు తగ్గడమో లేదా యథాతథంగానో ఉన్నాయి. అయితే మార్కెట్ కదలికలు తిరిగి మదుపరులను ఆకర్షించడంతో రేట్లు పుంజుకుంటాయని ట్రేడింగ్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. మరోవైపు ఫ్యూచర్ మార్కెట్లోనూ గోల్డ్ ధర రూ.172 పెరిగి రూ.73,643కు చేరింది. ఆగస్టు డెలివరీకిగాను మల్టీ కమోడిటీ ఎక్స్ఛేంజీలోని గోల్డ్ కాంట్రాక్టుల్లో ఈ రేట్లు నమోదయ్యాయి.

వెండి ధరలు కూడా..

బంగారం ధరలతోపాటు వెండి రేట్లూ పుంజుకున్నాయి. ఢిల్లీలో కిలో విలువ రూ.400 అందుకుని రూ.94,400గా ఉన్నది. హైదరాబాద్లో రూ.95,000గా నమోదైంది. ఈ నెల 11న కిలో రూ.1,000 పెరిగింది. మళ్లీ ఆ తర్వాత ఇప్పుడే రేటు పెరగడం గమనార్హం. 4-5 రోజులుగా మార్కెట్లో నెలకొన్న స్తబ్దత వీడిందని, ఇన్వెస్టర్లతోపాటు సాధారణ కొనుగోలుదారులు, పరిశ్రమల నుంచి వస్తున్న డిమాండే ఇందుకు కారణమని వ్యాపారులు చెప్తున్నారు. అయితే అమెరికా ఫెడరల్ రిజర్వ్ బ్యాంక్.. వడ్డీరేట్లను వీలైతే కొంతమేర తగ్గించడానికి సుముఖంగానే ఉన్నట్లు సంకేతాలివ్వడం నేపథ్యంలో ధరలు పెరగడం ప్రాధాన్యాన్ని సంతరించుకున్నది. ఇక ట్రెజరీ ఈల్డ్స్లో క్షీణత, అమెరికా డాలర్ సూచీలో పతనం కూడా గోల్డ్ మార్కెట్లను ఇన్వెస్టర్లకు ఆకర్షణీయం చేసిందని, అందుకే రేట్లు పెరిగాయని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. కాగా, గ్లోబల్ మార్కెట్లో ఔన్సు బంగారం 2,461 డాలర్లు పలికింది. వెండి 31.29 డాలర్లుగా ఉన్నది.

జూన్లో తగ్గిన ఎగుమతులు

విదేశాలకు భారత్ నుంచి రత్నాలు, ఆభరణాల ఎగుమతులు తగ్గుముఖం పట్టాయి. నిరుడుతో పోల్చితే గత నెల జూన్లో 13.44 శాతం క్షీణత నమోదైంది. మొత్తంగా ఎగుమతుల విలువ రూ.15,939.77 కోట్లు (1,909.57 మిలియన్ డాలర్లు)గానే ఉన్నట్లు రత్నాలు, ఆభరణాల ఎగుమతుల ప్రోత్సాహక మండలి (జీజేఈపీసీ) తాజా గణాంకాలు చెప్తున్నాయి. గత ఏడాది జూన్లో ఇవి రూ.18,413.88 కోట్లు (2,240.77 మిలియన్ డాలర్లు)గా ఉన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో చాలాకాలం నుంచి కొనసాగుతున్న భౌగోళిక, రాజకీయ ఉద్రిక్తతలు మార్కెట్ను దెబ్బతీస్తున్నట్లు జీజేఈపీసీ చైర్మన్ కామా జ్యువెల్లర్ ఎండీ కొలిన్ షా తెలిపారు. కాగా, సానబెట్టిన వజ్రాల ఎగుమతులు గత నెల 25.17 శాతం పడిపోయి రూ.8,496.87 కోట్లుగా ఉన్నాయి. మునుపు రూ.11,354.67 కోట్లు. చైనా నుంచి ఆశించిన స్థాయిలో డిమాండ్ లేకపోవడమే కారణమని ఎగుమతిదారులు పేర్కొంటున్నారు. దేశీయ ఎగుమతుల్లో దాదాపు మూడింటా ఒక వంతు వైనాకే జరుగుతున్నాయి. అయితే కేవలం బంగారు నగల ఎగుమతుల విషయానికే వస్తే.. వృద్ధి కనిపిస్తున్నది. నిరుడు జూన్ కంటే 7.97 శాతం పెరిగి రూ.5,074.27 కోట్లుగా ఉన్నాయి.

ఆర్థిక శాఖలో హల్వా వేడుక

తుది దశకు బడ్జెట్ తయారీ ● ఈ నెల 23న లోక్సభలో కేంద్ర పద్దు

న్యూఢిల్లీ, జూలై 16: కేంద్ర బడ్జెట్ తయారీ తుది దశకు చేరిందనడానికి సంకేతంగా నిర్వహించే హల్వా వేడుకను మంగళవారం ఇక్కడి నార్త్ బ్లాక్ బేస్మెంట్లో ఆర్థిక శాఖ నిర్వహించింది. కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్తోపాటు సహాయ మంత్రి పంకజ్ చౌదరి, ఆర్థిక మంత్రిత్వ శాఖలోని ఉన్నతాధికారులు, బడ్జెట్ రూపకల్పనలో పాలుపంచుకున్న సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. నిర్మలా సీతారామన్ స్వయంగా అందరికీ వడ్డించారు. ఏటా పార్లమెంట్లో కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టడానికి ముందు ఈ హల్వా వేడుకను జరపడం సంప్రదాయంగా వస్తున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే ఈసారి చేసినట్టు. ఈ నెల 23న ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2024-25కుగాను పూర్తిస్థాయి బడ్జెట్ను లోక్సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టబోతున్నారు. నిజానికి ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రకటిస్తారు. అయితే ఈ ఏడాది లోక్సభ ఎన్నికల కారణంగా నాడు తాత్కాలిక బడ్జెట్నే తెచ్చారు. దీంతో అసలు బడ్జెట్ వచ్చేవారం రాబోతున్నది.

డిజిటల్ బడ్జెట్

గత మూడు బడ్జెట్లు, ఒక మధ్యంతర బడ్జెట్ తరహాలోనే ఈసారి పేపర్లెస్ (డిజిటల్) బడ్జెట్నే వేస్తున్నారు. కేంద్ర బడ్జెట్కు చెందిన అన్ని డాక్యుమెంట్లు, వార్షిక ఆర్థిక నివేదిక, డిమాండ్ ఫర్ గ్రాంట్లు, ఆర్థిక బిల్లు మొదలైనవన్నీ 'యూనియన్ బడ్జెట్ మొబైల్ యాప్'లో అందుబాటులో ఉంటాయి. కాగా, హల్వా వేడుకకు ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్, ఆర్థిక వ్యవహారాల కార్యదర్శి అజయ్ సేథ్, ఆర్థిక సేవల కార్యదర్శి వివేక్ జోషి హాజరయ్యారు. నార్త్ బ్లాక్ బేస్మెంట్లో ఉన్న ప్రింటింగ్ ప్రెస్లోనే బడ్జెట్ ప్రతులు ముద్రించుతాయి. 1980 నుంచి 2020 వరకు 40 ఏండ్లపాటు ఇక్కడే ప్రింటింగ్ అయ్యాయి. అయితే ఆ తర్వాతి నుంచి పేపర్లెస్ బడ్జెట్ను మోదీ సర్కారు తీసుకొచ్చిన సంగతి విదితమే.



హల్వాను వడ్డిస్తున్న కేంద్ర మంత్రి సీతారామన్

- మొదట్లో బడ్జెట్ ప్రతులను రాష్ట్రపతి భవన్లో ముద్రించేవారు. కానీ లీక్ అవడంతో 1950లో ఢిల్లీలోని మింటోరోడ్ ప్రెస్కు ముద్రణను మార్చారు.
- 1980 నుంచి ఆర్థిక మంత్రిత్వ శాఖ ఉండే నార్త్ బ్లాక్లోనే ముద్రిస్తున్నారు. ఎలాంటి లీకులకూ తావు లేకుండా ఈ బడ్జెట్ తయారీలో పాల్గొనే సిబ్బంది పది రోజులపాటు ఇక్కడే ఉంటారు. మొబైల్ ఫోన్లనూ వాడరాదు.
- 2014లో నరేంద్ర మోదీ ప్రధాన మంత్రి అయ్యాక రైల్వే బడ్జెట్నూ కేంద్ర బడ్జెట్లోనే కలిపేశారు.
- ఫిబ్రవరి 28కి బదులుగా ఫిబ్రవరి 1న బడ్జెట్ను ప్రకటిస్తున్నారు.
- కరోనాతో కాగితాల ప్రమేయం లేకుండా డిజిటలైజ్ చేశారు. అయితే అనాదిగా వస్తున్న హల్వా వేడుక మాత్రం కొనసాగుతుండటం విశేషం.



ఫెడ్ వడ్డీరేట్లు తగ్గించే అవకాశం!

న్యూఢిల్లీ, జూలై 16: ఈ నెల చివర్లో జరగనున్న సమీక్షలో అమెరికా ఫెడరల్ రిజర్వు వడ్డీరేట్లను పావు శాతం తగ్గించే అవకాశాలు మెండుగాపున్నాయని అంతర్జాతీయ రేటింగ్ ఏజెన్సీ మూడీస్ అభిప్రాయపడింది. అమెరికా ద్రవ్యోల్బణం భారీగా పెరగడం, మరోవైపు నిరుద్యోగ గణాంకాలు పెరుగుతుండటంతో వచ్చే సమీక్షలోనే ఫెడ్ వడ్డీ కోతలకు అవకాశం ఎక్కువని పేర్కొంది. ప్రస్తుతం ఫెడ్ వడ్డీ రేటు 5.25 శాతం నుంచి 5.50 శాతం స్థాయిలో ఉన్నాయి. ద్రవ్యోల్బణ గణాంకాలు ఇలాగే ఉంటే సెప్టెంబర్ సమీక్షలోనూ మరో అర శాతం కోత పెట్టేందుకు ఆస్కారం ఉన్నదని పేర్కొంది.

బజాజ్ ఆటో ఆకర్షణీయ లాభాలు



న్యూఢిల్లీ, జూలై 16: ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికానికిగాను రూ.1,942 కోట్ల కన్సాలిడేటెడ్ నికర లాభాన్ని గడించింది బజాజ్ ఆటో. క్రితం ఏడాది ఇదే సమయంలో ఆర్జించిన రూ.1,644 కోట్ల లాభంతో పోలిస్తే 18 శాతం వృద్ధిని కనబరిచింది. సమీక్షా కాలంలో కంపెనీ ఆదాయం రూ.10,312 కోట్ల నుంచి రూ.11,932 కోట్లకు చేరుకున్నట్లు బీఎస్ఈకి సమాచారం అందించింది.

ఐసీఏఐ ఆధ్వర్యంలో ఏఐ సమ్మిట్

హైదరాబాద్, జూలై 16: ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసీఏఐ) ఆధ్వర్యంలో ఏఐ ఇన్నోవేషన్ సమ్మిట్-2024 హైదరాబాద్లో ప్రారంభమైంది. రెండు రోజులపాటు జరుగనున్న ఈ సదస్సును ఐసీఏఐ ప్రెసిడెంట్ రంజిత్ కుమార్ అగర్వాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నూతన ఆవిష్కరణల వినియోగంలోకి తేవడంలోను, ఏఐ ద్వారా అకౌంటింగ్ ప్రొఫెషన్ పురోగతికి తోడ్పడటంలో ఐసీఏఐ గల నిబద్ధతకు ఈ సమ్మిట్ ప్రతిబింబిస్తున్నదన్నారు. అకౌంటింగ్, ఆడిటింగ్లో డిజిటల్ పారిశ్రామిక సమర్థవంతంగా నిర్వహించేందుకు ఏఐ ఉపయోగపడుతుందన్నారు.

ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యమివ్వండి

డీజీపీ జితేందర్

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : పోలీసులకు సంబంధించి ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు కమిషనర్లు, ఎస్పీలు, పోలీసు ఉన్నతాధికారులు ప్రాధాన్యమివ్వాలని డీజీపీ జితేందర్ ఆదేశించారు. ముఖ్యమంత్రి అధ్యక్షతన జరిగిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సులో పాల్గొనేందుకు హైదరాబాద్‌కు వచ్చిన వారితో డీజీపీ ఆఫీసులో జితేందర్ ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. పోలీస్ స్టేషన్లలో వచ్చే ఫిర్యాదుల ఆధారంగా వెంటనే కేసులు నమోదు చేయాలని, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. పోలీసు కమిషనర్లు, ఎస్పీలు తప్పనిసరిగా పోలీస్ స్టేషన్లలో ఆకస్మిక తనిఖీలు చేయాలని ఆదేశించారు. తాను కూడా త్వరలోనే జిల్లాల వారీగా తనిఖీలు చేపడుతానని వెల్లడించారు. హిస్టరీ షీటర్లు పర్యవేక్షించాలని, ఆయుధాల లైసెన్స్ జారీపై జాగ్రత్త వహించాలని, శాంతి భద్రతల నిర్వహణ, ఎస్సీ, ఎస్టీ, మహిళలకు సంబంధించిన కేసులను త్వరితగతిన పరిష్కరించాలని తెలిపారు. 'నేను సైతం' కార్యక్రమం ద్వారా ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరును పర్యవేక్షించడంతోపాటు రోడ్డు భద్రత ప్రాముఖ్యత, రాష్ట్రంలో డ్రగ్స్ అక్రమ రవాణాను అరికట్టాల్సిన అవసరాన్ని వివరించారు. స్టేషన్ హౌస్‌ఆఫీసర్ల పనితీరును అంచనా వేసేందుకు నేర సమీక్ష సమావేశాలు నిర్వహించాలని సూచించారు.

తిరుమలలో ఏఐ నిఘా

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : తిరుమలలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత నిఘా ఏర్పాటు చేయాలని తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) నిర్ణయించింది. శ్రీవారి దర్శనం కోసం వచ్చే భక్తుల సంచారం, భక్తుల సంఖ్య, సర్వదర్శనం, గదుల అద్దె తదితర విషయాల్లో అక్రమాలను కట్టడిచేయడంలో ఈ సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించాలని భావిస్తోంది. ఈ మేరకు ఈ టెక్నాలజీని సరఫరా చేసే పేరొందిన సంస్థల నుంచి టీటీడీ టెండర్లు ఆహ్వానిస్తోంది. ఈనెల 31లోగా బిడ్లు దాఖలు చేయాలని ప్రకటించింది. ఈ టెండర్లలో పాల్గొనాలని టీటీడీ పేర్కొంది. తిరుమలలో శ్రీవారి దర్శనానికి వచ్చే మార్గం నుంచి క్యూలైన్లు, కంపార్ట్‌మెంట్లు, భక్తుల ముఖ గుర్తింపు, టోకెన్ల జారీ వంటి అన్ని రికార్డు చేసే విధంగా ఈ టెక్నాలజీని వినియోగించనున్నారు.

గురుకుల విద్యార్థిని అనుమానాస్పద మృతి

- సూర్యాపేట జిల్లాలో ఘటన

పెన్‌పహాడ్/సూర్యాపేట టౌన్/ బొడ్రాయిబజార్, జూలై 16: సూర్యాపేట జిల్లా మోతెపహాడ్ మండలం మాధినపల్లికి చెందిన కొంపల్లి సోమయ్య, స్వరూప దంపతుల చిన్న కూతురు సరస్వతి(10) పెన్‌పహాడ్ మండలం దోసపహాడ్ పూలే గురుకుల పాఠశాలలో ఐదో తరగతి చదువుతున్నది. సరస్వతి సోమవారం నుంచి జ్వరంతో బాధపడుతున్నది. మంగళవారం జ్వరం ఎక్కువ కావడంతో ఏఎన్‌ఎం, ఉపాధ్యాయురాలు ఆర్‌ఎంపీ వద్దకు తీసుకెళ్లారు. ప్రాథమిక చికిత్స అందించినా జ్వరం తగ్గకపోవడంతో 108 ద్వారా సూర్యాపేట జనరల్ దవాఖానకు తరలించారు. చికిత్స అందించేలోపే సరస్వతి మృతిచెందినట్టు అక్కడి వైద్యులు తెలిపారు. సమాచారం అందుకున్న సరస్వతి తల్లిదండ్రులు దవాఖానకు చేరుకొని విగతజీవిగా పడి ఉన్న తమ కూతురును చూసి బోరున విలపించారు. తమ బిడ్డ మరణానికి పాఠశాల ప్రిన్సిపాల్, సిబ్బంది నిర్లక్ష్యమే కారణమని సోమయ్య పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసినట్టు ఎస్సై రవీందర్ తెలిపారు.

2 లక్షల సాయం: కోమటిరెడ్డి

విద్యార్థిని సరస్వతి మరణంపై రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్పందించారు. మృతికి గల కారణాలపై విచారణ జరపాలని గురుకుల విద్యాసంస్థల సెక్రటరీ సైదులును ఆదేశించారు. సరస్వతి కుటుంబానికి రూ.2 లక్షల తక్షణ ఆర్థిక సాయాన్ని ప్రకటించారు.

విద్యార్థిని బలవన్మరణం

గుండాల, జూలై 16 : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా గుండాల మండలం సాయనపల్లిలో లోలెం నిహారిక (13) కస్తూర్బాలో 8వ తరగతి చదువుతున్నది. రెండు రోజుల క్రితం హోమ్ సిక్‌నెస్‌తో ఇంటికి వచ్చింది. పాఠశాలకు వెళ్లాలని కుటుంబ సభ్యులు మంగళవారం మందలించడంతో పురుగుల మందు తాగింది. కుటుంబ సభ్యులు కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో మృతిచెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై రాజమౌళి తెలిపారు.



వైద్యుల కోసం రోగుల పడిగాపులు

సకాలంలో వైద్య సేవలు అందక వరంగల్ కాకతీయ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌లో రోగులు అవస్థలుపడ్డారు. మంగళవారం ఉదయం 10 దాటినా ఓపీ సేవలు ప్రారంభం కాకపోవడంతో సుదూర ప్రాంతాల నుంచి వచ్చిన రోగులు ఓపీ చీటీలు చేతిలో పట్టుకొని డాక్టర్ల గదుల వద్ద పడిగాపులు పడ్డారు. క్యూలో నిలబడే ఓపిక లేక ఇలా కింద కూర్చుండిపోయారు. - వరంగల్ ఫొటోగ్రాఫర్

రేషన్‌కార్డు లేకున్నా ఆరోగ్యశ్రీ

- కలెక్టర్లు రూపొందించి అమలు చేయాలి
- ప్రభుత్వానికి సారథులు.. వారధులు కలెక్టర్లే
- కలెక్టర్లు, ఎస్పీలు, సీపీల సదస్సులో సీఎం రేవంత్ రెడ్డి



కలెక్టర్లు, ఎస్పీలు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో మాట్లాడుతున్న సీఎం రేవంత్‌రెడ్డి, చిత్రంలో డిప్యూటీ సీఎం భట్టి, మంత్రులు ఉత్తమ్, పొంగులేటి, సీఎస్ శాంతికుమారి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వ ప్రాధాన్యాలతోపాటు ప్రజా ప్రయోజనాలను అర్థం చేసుకొని పని చేయాలని కలెక్టర్లకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. తమ ప్రభుత్వం పారదర్శకంగా ప్రజాహిత పాలనను అందించడంతోపాటు సంక్షేమం, అభివృద్ధిని సమతుల్యం చేసుకుంటూ ముందుకు సాగుతున్నదని తెలిపారు. మంగళవారం సచివాలయంలో అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, పోలీస్ కమిషనర్లు, వివిధ శాఖల ఉన్నతాధికారులతో సీఎం రేవంత్ సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వానికి కండ్లు, చెవులు, జిల్లా స్థాయిలో వారధులు, సారథులు కలెక్టర్లేనని చెప్పారు. కలెక్టర్లు ఏ జిల్లాలో పనిచేసినా ప్రజల మదిలో చెరగని ముద్ర వేయాలని సూచించారు. తెలంగాణలో పనిచేస్తున్న ఇతర రాష్ట్రాల అధికారులు భాష నేర్చుకుంటే సరిపోదని, తెలంగాణ సంస్కృతిలో భాగం కావాలని కోరారు. తెలంగాణను సొంత రాష్ట్రంగా భావించి పని చేయాలని అన్నారు. ప్రభుత్వ పథకాలను లబ్ధిదారులకు చేర్చే బాధ్యత కలెక్టర్లదేనని వెల్లడించారు.

క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందే

అందరూ క్షేత్రస్థాయిలో పర్యటించాల్సిందేనని అధికారులను సీఎం ఆదేశించారు. ప్రజలతో మాట్లాడాలని, అక్కడికక్కడ పరిష్కారమయ్యే చిన్న చిన్న పనులను వెంటనే చేయాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలు, దవాఖానలను పర్యవేక్షించాలని ఆదేశించారు.

- ప్రభుత్వ పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం నెలకు రూ.85 వేలు ఖర్చు చేస్తున్నదని చెప్పారు. మధ్యాహ్న భోజనం మరింత మెరుగ్గా అందించేందుకు హరేకృష్ణ మూవ్‌మెంట్ వంటి సంస్థల సహకారం తీసుకోవాలని ఆదేశించారు.
- ప్రజావాణి దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సీఎం ఆదేశించారు. ఆరు గ్యారంటీలను పారదర్శకంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లపైనే ఉన్నదని అన్నారు.
- పెండింగ్ ధరణి సమస్యలను త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు అన్యాక్రాంతం కాకుండా కాపాడాలన్నారు.
- రాష్ట్రంలోని మహిళా స్వయం సహాయక సంఘాల్లో 64 లక్షల మంది సభ్యులున్నారని, కోటి మంది సభ్యులుగా చేరేలా స్పెషల్ డ్రైవ్ నిర్వహించాలని తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేలా ఐదేండ్లలో రూ.లక్ష కోట్ల బ్యాంక్ లింకేజీ రుణాలు అందించే లక్ష్యంతో పని చేయాలని అన్నారు.
- గిరిజనులకు ఆదాయం లేక పోడు వ్యవసాయంపై ఆధారపడుతున్నారని, వారికి పట్టాలు ఇచ్చిన భూముల్లో పండ్ల మొక్కలు నాటిస్తే వారికి ఆదాయం వస్తుందన్నారు. డ్రోన్ల ద్వారా ఏరియల్ సర్వే చేయించి, ఖాళీ భూములను గుర్తించి ఆ నేలల్లో పెరిగే పండ్ల మొక్కలు నాటించాలని ఆదేశించారు. వన మహోత్సవంలో నాటే మొక్కలు 50 ఏండ్లు ఫలసాయం అందించేలా ఉండాలని స్పష్టం చేశారు.
- ప్రాజెక్టు కట్టలు, కాల్వ కట్టలు, రహదారుల వెంట తాటి, ఈత చెట్లు నాటాలని, మూడు, నాలుగేండ్లలో గీత వృత్తిదారులకు ఆదాయం వచ్చేలా హైబ్రిడ్ మొక్కలు నాటాలని తెలిపారు.
- ప్రతి నియోజకవర్గంలో 20-25 ఎకరాల్లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తామని, నియోజకవర్గంలో రహదారులకు అనుసంధానంగా ఉండే గ్రామాలు, పట్టణాల్లో స్థలాలను ఎంపిక చేయాలని సూచించారు. రాష్ట్రంలోని ఐటీఐలను అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు.
- కల్తీ పురుగు మందులు, ఎరువులు, విత్తనాల విషయంలో కఠినంగా వ్యవహరించాలని స్పష్టం చేశారు. రాష్ట్రానికి అవసరమైన ఎరువులు, యూరియా సిద్ధంగా ఉన్నాయని చెప్పారు.

శాంతిభద్రతల పరిరక్షణలో రాజీ వద్దు

శాంతిభద్రతల పరిరక్షణ విషయంలో రాజీ పడొద్దని పోలీసు అధికారులకు సీఎం సూచించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ బాధితులతోనే తప్ప నేరస్థులతో కాదని గుర్తుంచుకోవాలని స్పష్టం చేశారు. డ్రగ్స్, సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపాలని తేల్చి చెప్పారు. పోలీసు, ఎక్సైజ్, టీజీ న్యాబ్ సమన్వయం చేసుకొని ముందుకు సాగాలని సూచించారు.

ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్

రాష్ట్రంలో ప్రతి ఒక్కరికి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ రూపొందించాలని నిర్ణయం తీసుకున్నామని సీఎం చెప్పారు. రాష్ట్రంలో అందరికీ ఆరోగ్యశ్రీ కార్డులను అందించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గ్రామాల్లో వైద్య సేవలందించే ఆర్‌ఎంపీ, పీఎంపీలకు ట్రైనింగ్ ఇచ్చి సర్టిఫికెట్ ఇవ్వాలన్న డిమాండ్ ఉన్నదని, అధ్యయనం చేసి అందుకు సంబంధించిన ఉత్తర్వులు ఇచ్చే అంశాన్ని పరిశీలించాలని సూచించారు. సదస్సులో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహా, పొన్నం ప్రభాకర్, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వరరావు, సీతక్క, కొండా సురేఖ, ప్రణాళిక బోర్డు ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, డీజీపీ జితేందర్ పాల్గొన్నారు.

మీరంతా ఏం చేస్తున్నట్టు?

కొన్ని రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా వరుసగా నిరసనలు, ధర్నాలు జరుగుతుండటంపై సీఎం రేవంత్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేసినట్టు తెలిసింది. తాజాగా సచివాలయంలో పలువురు మంత్రులను కలిసిందుకొని సమావేశమైనట్టు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. వివిధ వర్గాలు ధర్నాలు చేస్తున్నా, కొన్ని సంఘాలు సచివాలయం ముట్టడిస్తున్నా ఎందుకు ఖండించడం లేదని అడిగినట్టు తెలిసింది. డీఎస్సీ, గ్రూప్స్ పోస్టులు, రుణమాఫీపై ఇంత రచ్చ జరుగుతున్నా సంబంధిత మంత్రులు ఎందుకు స్పందించడం లేదని అడిగినట్టు సమాచారం. ప్రెస్‌మీట్ ద్వారానో, ప్రెస్‌నోట్ రూపంలోనో, చర్చల ద్వారానో వారి అనుమానాలను ఎందుకు నివృత్తి చేయలేకపోతున్నారని ఆరా తీసినట్టు తెలిసింది. ఈ నేపథ్యంలోనే డీఎస్సీ, గ్రూప్స్ పోస్టులపై ఓ మంత్రి ప్రెస్‌మీట్ పెట్టగా, రుణమాఫీపై మరో మంత్రి వరుసగా ప్రెస్‌నోట్‌లు, వీడియోలు విడుదల చేస్తున్నట్టు ప్రచారం జరుగుతున్నది.

సీఎం తొలి ఏకాదశి శుభాకాంక్షలు

రాష్ట్ర ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తొలి ఏకాదశి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏకాదశి పండుగను ప్రతి ఇంటా ఆనందంగా జరుపుకోవాలని ఆకాంక్షించారు.

హైదరాబాద్‌లో ఈ హత్యలేంది?

- తరచూ కాల్పులెందుకు జరుగుతున్నయ్?
- 'డయల్ 100' స్పందన ఎందుకు పడిపోయింది?
- రెండు నెలల్లో పోలీసింగ్ వ్యవస్థ గాడిన పడాలి
- నగర సీపీ కొత్తకోటకు సీఎం రేవంత్‌రెడ్డి తలంటు
- డ్రగ్స్ కట్టడిపై సందీప్ శాండిల్యకు ప్రశంసలు

హైదరాబాద్ సిటీబ్యూరో, జూలై 16 (నమస్తే తెలంగాణ): హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల తీరుపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర అసంతృప్తి వ్యక్తంచేసినట్టు తెలిసింది. నగరంలో హత్యలు, దోపిడీలు, దొంగతనాలు, స్నాచింగ్‌లు, కాల్పులు పెరగడం, పోలీస్ యంత్రాంగం వైఫల్యంపై నిత్యం పత్రికల్లో కథనాలు రావడంపై అసహనం వ్యక్తంచేసినట్టు సమాచారం. రాష్ట్రంలోని కలెక్టర్లు, ఎస్పీలతో సీఎం రేవంత్‌రెడ్డి మంగళవారం సదస్సు నిర్వహించారు. ఇందులో హైదరాబాద్ నగర శాంతిభద్రతల అంశం వచ్చినప్పుడు హాట్‌హాట్‌గా చర్చ జరిగినట్టు విశ్వసనీయంగా తెలిసింది. ముఖ్యంగా నగర సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డిని సీఎం వేసిన పలు ప్రశ్నలకు ఆయన నుంచి సరైన సమాధానాలు రాలేదని తెలిసింది. 'హైదరాబాద్‌లో వరుసగా హత్యలు జరగడమేంటి? తరచూ కాల్పులు ఎందుకు జరుగుతున్నయ్? డయల్ 100 స్పందన సమయం ఎందుకు పడిపోయింది?' అని సీఎం ప్రశ్నించగా సీపీ శ్రీనివాస్‌రెడ్డి పొంతనలేని సమాధానాలు చెప్పారని తెలిసింది. కమిషనరేట్‌లో ఐటీ సెల్ ఎందుకు సరిగా పని చేయడంలేదని సీఎం ఆరాతీశారని, ప్రజా సంబంధాల్లో ఎందుకు విఫలమవుతున్నారో చూసుకోవాలని సీపీకి సీఎం సూచించారని సమాచారం. గతంలో రంజాన్ సందర్భంగా మీడియాకు గన్‌లు ఇచ్చే వారని, ఈసారి కూడా తనను అడిగితే ఇవ్వనందున వ్యతిరేక వార్తలు వస్తున్నాయని సీపీ కొత్తకోట శ్రీనివాస్‌రెడ్డి చెప్పగా సీఎం సంతృప్తి చెందలేదని తెలిసింది. నగరంలో పోలీసింగ్ ఆదేశించే ప్రభుత్వ పనితీరుకు అద్దం పడుతుందని, రెండు నెలల్లో నగర పోలీసింగ్ వ్యవస్థ గాడిన పడాలని సీఎం ఆదేశించినట్టు సమాచారం. సైబరాబాద్ పరిధిలో కొంతకాలం కిందట కుమారి ఆంటీ మెస్‌ను పోలీసులు తొలగిస్తే అది తానే చేసినట్టుగా ప్రజల్లోకి వెళ్లిందని, అలాంటి చర్యలు తీసుకునేముందు ఆలోచించాలి కదా! అని సీఎం సున్నితంగా మందలించినట్టు విశ్వసనీయంగా తెలిసింది.



శ్రీనివాస్‌రెడ్డి

భట్టి పేరిట ఫేక్ మెసేజ్‌ను చూపిన సీఎం

సైబర్ క్రైం విభాగం ఎందుకు సరిగా పనిచేయడం లేదని సైబర్ సెక్యూరిటీ బ్యూరో డైరెక్టర్, అదనపు డీజీ అయిన సీపీ శిఖా గోయల్‌ను సీఎం ప్రశ్నించినట్టు తెలిసింది. పక్కనే ఉన్న ఓ మంత్రి మొబైల్ తీసుకొని అందులో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పేరుతో ఉన్న ఫేక్ మెసేజ్‌ను చూపినట్టు సమాచారం. ప్రస్తుతం ఖర్గే అనారోగ్యంతో దవాఖానలో చికిత్స పొందుతున్నారని, ఆయన దగ్గర ఫోన్ కూడా లేదని, అయినా ఇలా మెసేజ్‌లు వస్తున్నాయని సీఎం అనడంతో అలాంటివి సహజమేనని శిఖా గోయల్ సమాధాన మిచ్చినట్టు తెలిసింది. దీంతో ఇలా జరిగితే మీరేం చేస్తున్నారని ముఖ్యమంత్రి ప్రశ్నించగా ఆమె మిన్నకుండిపోయినట్టు సమాచారం. నైజీరియన్లు సైబర్ క్రైమ్‌కు ఎక్కువగా పాల్పడుతున్నారని శిఖా గోయల్ చెప్పగా వీసా గడువు ముగిసినా నగరంలో వాళ్లు ఎందుకు ఉంటున్నారు? గుర్తించి చర్యలు తీసుకోవాలి కదా! అని సీఎం ప్రశ్నించడంతో అధికారులు తెల్లమొహం వేసినట్టు తెలిసింది. సమర్థులైన అధికారులు అని ఏరికోరి తెచ్చుకున్నామని, కానీ ఆశించిన స్థాయిలో పనితీరు కనిపించడంలేదని సీఎం అసంతృప్తి వ్యక్తంచేశారని, పనితీరు మెరుగుపడకుంటే కఠిన నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుందని కూడా సీఎం హెచ్చరించారని సమాచారం. రాష్ట్రంలో డ్రగ్స్ కట్టడి కోసం తీసుకుంటున్న చర్యలపై టీజీ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య ప్రత్యేకంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వగా సీఎం ప్రశంసించినట్టు తెలిసింది.



శిఖా గోయల్



సందీప్ శాండిల్య

సమగ్ర సమాచారంతో రాని అధికారులు..

సీఎం రేవంత్ రెండో పర్యాయంగా నిర్వహించిన కలెక్టర్లు, ఎస్పీల సదస్సు నాన్ సీరియస్‌గా జరిగిందని పలువురు అధికారులు అభిప్రాయపడ్డారు. కేసీఆర్ సీఎంగా ఉన్నప్పుడు జరిగిన సదస్సులను పోలుస్తూ వారు ఈ అభిప్రాయాన్ని వ్యక్తంచేశారు. కేసీఆర్ అధికారులకు వేసే ప్రశ్నలు సూటిగా ఉండేవని, ముఖ్యంగా అంశాలపై లోతుగా చర్చించేవారని తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకొని కలెక్టర్లు, ఎస్పీలు కూడా సమగ్ర వివరాలతో సదస్సుకు హాజరయ్యేవారని, కానీ ఇప్పుడు అలా వచ్చినట్టు కనిపించడంలేదని, సీఎం అడిగిన ప్రశ్నలకు సాదాసీదాగా సమాధానాలివ్వడంతో సదస్సు ఆద్యంతం తేలిపోయినట్టుగా సాగిందని చెప్పారు.

ప్రభుత్వ భూములను కాపాడండి: శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : వందల ఎకరాల ప్రభుత్వ భూముల ఆక్రమణకు గురైనా అధికారులు స్పందించకపోవడంపై ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆగ్రహం వ్యక్తంచేశారు. హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు చుట్టుపక్కల ప్రాంతాల్లో కోట్ల విలువైన భూములను కబ్జాదారులు ఆక్రమించిన విషయాన్ని ప్రస్తావిస్తూ మంగళవారం ఆయన ఉన్నతాధికారులకు లేఖ రాశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి ఫిర్యాదును ప్రస్తావిస్తూ ప్రభుత్వ భూముల పరిరక్షణలో ఉదాసీనత ప్రదర్శించిన అధికారులపై కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. ఖానామెట్ గ్రామ రెవెన్యూ పరిధి సర్వే నంబర్ 41/14లోని 252.24 ఎకరాల భూమి ఉండగా, 2008లో అప్పటి ప్రభుత్వం 180.13 ఎకరాలను హుడా(ప్రస్తుత హెచ్ఎండీఏ)కు కేటాయించింది. అందులో నుంచి 75 ఎకరాలను పారిశ్రామిక మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ(ప్రస్తుత టీజీఐఐసీ)కు హుడా బదిలీ చేసింది. హుడా ఆధీనంలోని 105.13 ఎకరాలు, టీజీఐఐసీ యాజమాన్యంలోని 75 ఎకరాల్లో అత్యధిక భాగం కబ్జాదారుల అధీనంలోకి వెళ్లిందని శ్రీధర్‌బాబు ఆవేదన వ్యక్తంచేశారు. శేరిలింగంపల్లి మండలం మియాపూర్‌లోని 100, 101 సర్వే నంబర్లలోని 100 ఎకరాల భూమి కబ్జాకు యత్నాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

తెలంగాణకు 5.4 టీఎంసీలు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : నాగార్జునసాగర్ నుంచి తెలంగాణకు 5.414 టీఎంసీల నీటిని విడుదల చేయాలని కేఆర్ఎంబీ ఆదేశించింది. బుధవారం నుంచి నీటిని వదలాలని ఉత్తర్వులు జారీ చేసింది.

'బదిలీలకు ముందు పదోన్నతులు ఇవ్వండి'

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : ట్రాన్స్‌కోలోని ఖాళీలను పదోన్నతుల ద్వారా భర్తీ చేయడంతోపాటు ప్రస్తుత సిబ్బందిపై భారాన్ని తగ్గించాలని ఆ శాఖ సీఎండీని తెలంగాణ ఎలక్ట్రిసిటీ ఇంజినీర్స్ అసోసియేషన్(టీఈఈఏ)కోరింది. మంగళవారం సీఎండీకి వినతిపత్రం అందజేశారు. బదిలీల కంటే ముందు పదోన్నతులు కల్పించాలని వేడుకున్నారు.

317 జీవో అమలు చేయకుండా బదిలీలెలా?

టీవీవీపీ ఉద్యోగుల విచిత్ర పరిస్థితి

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): బదిలీల్లో తమకు అవకాశం లేకుండా పోతున్నదని తెలంగాణ వైద్య విధాన పరిషత్(టీవీవీపీ)లోని జిల్లా క్యాడర్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. టీవీవీపీ పరిధిలో 317 జీవో అమలుకు ప్రభుత్వం గత జూలైలో ఉత్తర్వులిచ్చింది. ఈ మేరకు మల్టీజోన్, జోనల్ పోస్టులైన వైద్యులు, స్టాఫ్ నర్సులు ఇతర సిబ్బందికి ఆ జీవో అమలైంది, కానీ, జిల్లా స్థాయిలోని ల్యాబ్ అసిస్టెంట్, ఆఫీస్ సబార్డినేట్లు, డ్రైవర్లు, జూనియర్ అసిస్టెంట్ తదితర పోస్టులకు అమలు కాలేదు. దీంతో ప్రస్తుత బదిలీల్లో తమకు అవకాశం రాలేదని టీవీవీపీ కార్యదర్శి శ్రీనివాస్ తెలిపారు. ఇప్పటివరకు మూడు నాలుగు జిల్లాల్లోనే ప్రక్రియ పూర్తయిందన్నారు. దీనిపై కలెక్టర్లను అడిగితే.. 317 జీవో అమలైనవారికే బదిలీలుంటాయని చెప్తున్నారని, సంబంధిత మంత్రి రాజనర్సింహ తమకు న్యాయం చేయాలని ఆయన కోరారు.

31 మంది పీపీలకు శాఖల కేటాయింపు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): ప్రభుత్వం తరఫున కోర్టుల్లో వాదనలు వినిపించేందుకు 31 మంది పబ్లిక్ ప్రాసిక్యూటర్లను నియమించి, వారికి శాఖలను కేటాయించారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది.

రూ.20 వేల కోట్లకుపైగా మిగుల్చుతాం

- రుణమాఫీ, రైతుభరోసాకు రూ.40 వేల కోట్లు చాలు
- కోత్రలు పెడితే అంత మొత్తం కూడా అక్కర్లేదు
- ప్రభుత్వానికి ఆర్థిక, వ్యవసాయ అధికారుల సలహాలు
- అన్నట్టుగానే రుణమాఫీకి రేవంత్ సర్కారు కోత్రలు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): వ్యవసాయ రుణాల మాఫీ, రైతుభరోసా పథకాల అమలులో ఆర్థిక భారాన్ని ఏ విధంగా తగ్గించుకోవాలా అని రాష్ట్ర ప్రభుత్వం ఆలోచిస్తున్నది. దీంతో అందుకు అనుసరించాల్సిన మార్గాలను అధికారులు సూచించినట్టు సమాచారం. ఈ రెండు పథకాలకు అయ్యే మొత్తం ఖర్చులో రూ.20 వేల కోట్లకుపైగా భారాన్ని తగ్గిస్తామంటూ ఆర్థిక, వ్యవసాయ శాఖలకు చెందిన కొందరు అధికారులు ప్రభుత్వానికి భరోసా ఇచ్చినట్టు సచివాలయంలో వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. దీనిలో భాగంగానే రుణమాఫీలో భారీగా కోతలు పెట్టినట్టు తెలుస్తున్నది. వాస్తవంగా రుణమాఫీకి రూ.39 వేల కోట్లు, రైతుభరోసాకు రూ.23 వేల కోట్లు కలిపి ఈ రెండు పథకాల అమలుకు మొత్తం రూ.62 వేల కోట్లు అవసరమవుతాయని అధికారులు తొలుత అంచనా వేశారు. ప్రస్తుతం రుణమాఫీకి రూ.31 వేల కోట్లే అవసరమవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి స్వయంగా తెలిపారు. కానీ, రేషన్ కార్డు, పీఎం కిసాన్ నిబంధనలను పక్కాగా అమలు చేస్తే రుణమాఫీకి రూ.20-25 వేల కోట్లు సరిపోతాయని, తద్వారా రూ.6-11 వేల కోట్ల వరకు భారం తగ్గుతుందని అధికారులు ప్రభుత్వానికి స్పష్టం చేసినట్టు సమాచారం. ఇదేవిధంగా రైతుభరోసా పథకానికి పీఎం కిసాన్ నిబంధనలను అమలు చేయడంతోపాటు భూమిపై సీలింగ్ పెడితే రూ.10-15 వేల కోట్లు సరిపోతాయని, తద్వారా రూ.8-13 వేల కోట్ల భారాన్ని తగ్గించుకోవచ్చని చెప్పినట్టు తెలుస్తున్నది. ఈ లెక్కన ఈ రెండు పథకాలను గరిష్ఠంగా రూ.40 వేల కోట్లతో అమలు చేసి ప్రభుత్వం రూ.20 కోట్లకుపైగా భారాన్ని తగ్గించుకునే అవకాశమున్నదన్న చర్చ జరుగుతున్నది. కానీ, దీనివల్ల రైతులకు అంతే మొత్తంలో నష్టం జరుగుతుందన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇంత భారీ మొత్తంలో రైతులకు నష్టం చేసే ఆలోచనలు చేయొద్దని, ఎలాంటి కోతలు లేకుండా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ, రైతుభరోసా పథకాలను అమలు చేయాలన్న డిమాండ్లు గట్టిగా వినిపిస్తున్నాయి.

రాష్ట్రానికి మరో రూ.2000 కోట్ల అప్పు

నెలాఖరుకు రూ.31 వేల కోట్లకు చేరనున్న రుణం

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్రానికి మరో రూ.2000 కోట్ల అప్పు తీసుకున్నది. ఈ మేరకు మంగళవారం ఆర్బీఐ ప్రకటన విడుదల చేసింది. దీంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మొత్తం 31 వేల కోట్లకు చేరింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి ఈ నెలాఖరు వరకు మొత్తం రూ.16 వేల కోట్ల అప్పు పొందనుంది. గత మార్చి వరకు రూ.15 వేల కోట్ల రుణం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వం ఈ నెలాఖరు నాటికి మొత్తం రూ.31 వేల కోట్లకు రాష్ట్ర అప్పు చేరనుంది. ఆరు గ్యారంటీల అమలు, పంట రుణమాఫీ నేపథ్యంలో ఆర్బీఐ నుంచి ప్రభుత్వం రుణాలు పొందుతున్నట్టు తెలిసింది.



అబ్బాయి ఫొటోకు బదులు అమ్మాయి ఫొటో, సంతకంతో వచ్చిన డీఎస్సీ హాల్‌టికెట్

అబ్బాయికి బదులు అమ్మాయి ఫొటో

డీఎస్సీ హాల్‌టికెట్‌లో విద్యాశాఖ నిర్వాకం

జమ్మికుంట, జూలై 16 : డీఎస్సీ హాల్‌టికెట్‌లో అబ్బాయి ఫొటోకు బదులు అమ్మాయి ఫొటో, సంతకం వచ్చింది. దీంతో నివ్వెరపోయిన అభ్యర్థి విద్యాశాఖ నిర్లక్ష్యంపై మండిపడ్డారు. దమ్మాయిగూడ బాలాజీనగర్ కాలనీకి చెందిన రాంచంద్రయ్య వల్లెపు డీఎస్సీ రాస్తున్నాడు. హాల్‌టికెట్ డౌన్‌లోడ్ చేసుకోగా వివరాలు సక్రమంగానే ఉన్నా.. ఫొటో, సంతకం మాత్రం అమ్మాయిది రావడంతో కంగుతిన్నాడు. అధికారులు చేసిన పొరపాటుతో 31న నిర్వహించే పరీక్షను రాసేది ఎలా..? అని వాపోతున్నాడు. అధికారులు హాల్‌టికెట్‌లో తప్పులను సవరించి కొత్తది మంజూరు చేయాలని కోరుతున్నాడు.

రూ.300 కోట్లతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు

మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ) : రాష్ట్ర వ్యాప్తంగా రూ.300 కోట్ల వ్యయంతో స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాలు ఏర్పాటుచేసేందుకు ప్రఖ్యాత యూనివర్సిటీలు ముందుకొస్తున్నట్టు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు వెల్లడించారు. హైదరాబాద్ కేంద్రంగా 25 దేశాల్లో కార్యకలాపాలు నిర్వహించే 'ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్'(ఐఎస్ఎఫ్), టెక్సాస్ కేంద్రంగా ఉన్న 'స్టార్టప్ రన్‌వే' సంస్థల ప్రతినిధులతో మంగళవారం సెక్రటేరియట్‌లోని తన కార్యాలయంలో మంత్రి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంతర్జాతీయంగా స్టార్టప్‌లను ప్రోత్సహించే ఈ రెండు సంస్థలకు అమెరికాలోని యూనివర్సిటీ ఆఫ్ టెక్సాస్, యూకేలోని లండన్ బిజినెస్ స్కూల్ లాంటి పలు ప్రఖ్యాత యూనివర్సిటీలతో శిక్షణకు సంబంధించిన ఒప్పందాలున్నట్టు తెలిపారు. సెప్టెంబర్ 26 నుంచి 28 వరకు నగరంలో జరిగే ఇంటర్నేషనల్ స్టార్టప్ ఫౌండేషన్ సదస్సులో ఈ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొంటారని చెప్పారు. ఐఎస్ఎఫ్ వైస్ ప్రెసిడెంట్ జేఏ చౌదరి, డైరెక్టర్ శేషాద్రి వంగల ఆధ్వర్యంలో రిచర్డ్‌సన్, ఫ్రిస్కో నగరాల ప్రతినిధులు మంత్రిని కలిసి తెలంగాణలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న 'ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సిటీ'లో సంయుక్తంగా కార్యకలాపాలు చేపట్టేందుకు ఆసక్తి చూపినట్టు తెలిపారు. సమావేశంలో ఫ్రిస్కో మాజీ మేయర్ మహేర్ మేసో, క్రిస్ షెఫైర్, గ్రెగ్‌పోవెల్, స్టార్టప్ రన్‌వే వ్యవస్థాపకుడు మహేశ్ నందాలా, సీఈవో రవీంద్రరెడ్డి, దివ్యమేడారం, జ్యోత్స్న కొండపల్లి, అర్చన దండం, వేణుమాదవ్ గొట్టిపుల్ల ఉన్నారు.

జీ-శాట్ 16 సిగ్నల్ కట్

పట్టించుకోని రాష్ట్ర ఐటీ శాఖ

హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోని కారణంగా జీ-శాట్ 16 ప్రసారాలు శాశ్వతంగా నిలిచిపోనున్నాయనే అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. కేయూ బ్యాండ్ జీ-శాట్ 16 శాటిలైట్ సేవల కోసం ఎంవోయూ పునరుద్ధరణ సకాలంలో పూర్తి కాకపోవడంతో సిగ్నల్స్‌ను నిలిపివేస్తున్నట్టు మంగళవారం కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ ఈనెల 5న టీ-శాట్‌కు శాటిలైట్ సేవల పునరుద్ధరణ విషయంలో ఒప్పందం చేసుకోవాలని లేఖ రాసింది. 10 రోజులు గడిచినా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకించి ఐటీ శాఖ దీనిపై పట్టించుకోకపోవడమే కారణంగా తెలుస్తున్నది. టీ-శాట్ నెట్‌వర్క్ చానెళ్లకు సీఈవో నియామకం విషయంలో సంబంధిత శాఖ మంత్రి శ్రీధర్‌బాబు కినుక వహించారని, ఈ క్రమంలోనే ఆయన ఎంవోయూ పునరుద్ధరణకు ఆసక్తి చూపడంలేదనే ప్రచారం సాగుతున్నది. రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత టీ-శాట్‌ను పునరుద్ధరించింది. నాటి ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక చొరవ తీసుకొని, సీఈవోగా సీనియర్ జర్నలిస్టు శైలేష్‌రెడ్డి సారథ్యంలో దాదాపు పదేండ్లపాటు ఉద్యోగార్థులు, విద్యార్థులకు 'నిపుణ', 'విద్య' అని రెండు చానెళ్లను కొనసాగాయి.

ప్రసారాలకు ఇబ్బంది లేదు : సీఈవో వేణుగోపాల్‌రెడ్డి

టీ-శాట్ నెట్‌వర్క్ చానల్స్ ప్రసారాలకు ఎటువంటి ఇబ్బంది లేదని సీఈవో బోదనపల్లి వేణుగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. జీశాట్ 8 సిగ్నల్‌లో విద్య, నిపుణ చానల్స్ ప్రసారాలు యథావిధిగా కొనసాగుతున్నాయని తెలిపారు. జీ-శాట్ టెస్ట్ సిగ్నల్ మాత్రమేనని, కేంద్ర ప్రభుత్వ నిబంధనల మేరకు త్వరలో కొత్త జీ-శాట్ 16 ఒప్పందం చేసుకుంటామని మంగళవారం విడుదల చేసిన ప్రకటనలో స్పష్టం చేశారు.

ప్రభుత్వ నిర్లక్ష్యంతో మూగబోయిన టీ-శాట్: కేటీఆర్



హైదరాబాద్, జూలై 16 (నమస్తే తెలంగాణ): పేద విద్యార్థులకు, నిరుద్యోగులకు ఉచితంగా కోచింగ్ ఇస్తున్న తెలంగాణ ప్రభుత్వ టీ-శాట్ టీవీ చానెళ్లు రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యంతో నేడు మూగబోయాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారక రామారావు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ అస్తవ్యస్త విధానాలతో తెలంగాణలో విద్యార్థులు, నిరుద్యోగులు నష్టపోతున్నారని మంగళవారం ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల న్యూ స్పేస్ ఇండియా లిమిటెడ్‌తో చేసుకోవలసిన ఒప్పందంపై జీశాట్ 16 శాటిలైట్ సేవలను కేంద్ర ప్రభుత్వరంగ సంస్థ ఎన్ఎస్ఐఎల్ నిలిపివేయడమేంటని వాపోయారు. టీ-శాట్ నెట్‌వర్క్ సేవలను తక్షణమే పునరుద్ధరించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు.